PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 198 | విజయవాడ, శుక్రవారం 23 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 23 February 2024 | Rs



ఐపిఎల్ షెడ్యూల్ వచ్చేసింది

- మార్చి 22నుంచి ఏప్రిల్ 7వరకు తొలి అంచె పోటీలు
- 17రోజుల్లో 21మ్యాచ్‌లు: బిసిసిఐ

లోపలి పేజీలో..

కులం, మతం చెప్పక్కర్లేదు

- అన్ని కోర్టులకూ హైకోర్టు సర్క్యులర్

ప్రజాశక్తి-అమరావతి

కక్షిదారులు తమ కుల, మతాలను చెప్పాల్సిన అవసరం లేదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని కోర్టులకూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై లక్ష్మణరావు పేరిట సర్క్యులర్ జారీ అయ్యింది. కక్షిదారులు తమ పిటిషన్లలో కులం, మతం గురించి వివరించాల్సిన అవసరం లేదని తెలిపింది. ఈ మేరకు అన్ని కోర్టులు తగిన చర్యలు తీసుకోవాలంది. ఇతర ప్రొసీడింగ్స్ ఎక్కడా కూడా తమ కులాన్ని, మతాన్ని పొందుపరచాల్సిన అవసరం లేదని తెలిపింది. ఈ విషయాన్ని అన్ని న్యాయవాద సంఘాలు పరిగణనలోకి తీసుకుని విధిగా అమలు చేయాలంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అన్ని కోర్టులూ కచ్చితంగా పాటించాలంది. షామా శర్మ వర్సెస్ కిషన్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని స్పష్టం చేసింది.



అబ్బురపరిచిన 'మిలాన్' విన్యాసాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

మిలాన్ 2024లో భాగంగా విశాఖ తీరంలో నిర్వహించిన విన్యాసాలు అబ్బురపరిచాయి. వాయు విన్యాసాల్లో హాక్ విమానాలు, చేతక్ హెలికాప్టర్లు అబ్బురపరిచాయి. 8000 వేల అడుగుల ఎత్తు నుంచి దిగుతూ పారాచూట్ సాయంతో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఐఎన్ఎస్ కర్ణ బృందం ఔరా అనిపించింది. మిగ్ 29కెలతో పాటు మొట్ట మొదటిసారిగా తేజస్ విమానాలతో చేపట్టిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. 205 మంది నేవీ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కలర్స్ అఫ్ లైఫ్ నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య విద్యుత్ దీపాలంకరణలతో మెరిసిపోయాయి.

తూర్పు నావికాదళానిదే కీలకపాత్ర

- ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్

2



షర్మిలను అరెస్టు చేస్తున్న పోలీసులు

మహిళల హక్కులపై దాడి చేస్తున్న మోడీ సర్కారును సాగనంపండి

- మద్దతిస్తున్న వారికి బుద్ధి చెప్పండి
- ఐద్వా బహిరంగ సభలో వక్తల పిలుపు
- అధికధరలతో అతలాకుతలమౌతున్నా పట్టించుకోరా అని ప్రశ్న
- ఐద్వా జాతీయ కార్యవర్గసమావేశాల సందర్భంగా విశాఖలో మహిళల భారీ ప్రదర్శన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

మహిళల హక్కులపై దాడిచేస్తున్న మోడీ సర్కారును సాగనంపాలని ఐద్వా ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగించిన వక్తలు పిలుపునిచ్చారు. ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశం గురువారం ప్రారంభమైంది. ఆదివారం వరకు జరగనున్న ఈ సమావేశాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో గురువారం భారీ ప్రదర్శన, బహిరంగసభను నిర్వహించారు. నగరంలోని సరస్వతీ పార్కు నుంచి జరిగిన ప్రదర్శనలో వేలాది మంది మహిళలు పాల్గొన్నారు. డాబాగార్డెన్స్ మీదుగా సెంట్రల్ పార్క్ వరకూ ఈ ప్రదర్శన సాగింది. అగ్రభాగాన మరియం ధావలేతో పాటు సంఘం జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి, తదితరులు ఉన్నారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, పలు రంగాల్లో పనిచేస్తున్న మహిళలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.



బహిరంగ సభకు హాజరైన మహిళలు



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం ధావలే

అనంతరం సెంట్రల్ పార్కు వద్ద జరిగిన బహిరంగ సభలో మరియం ధావలే మాట్లాడుతూ మహిళల హక్కులను హరిస్తోన్న పాలకులకు బుద్ధి చెప్పాలని ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం ధావలే కోరారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి దేశ వ్యాప్తంగా మహిళలపైనా, వారి హక్కులపైనా జరిగిన దాడులను ఆమె ప్రస్తావించారు. బిల్కిస్ బానో కేసులో కేంద్రం, రాష్ట్రాల్లోని బిజెపి ప్రభుత్వాలు వ్యవహరించిన తీరును

మిగతా 2లో

మెగా డిఎస్‌సి కోసం చలో సెక్రటేరియట్ ఉద్రిక్తం

- పిసిసి అధ్యక్షులు షర్మిల అరెస్టు
- సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శుల సంఘీభావం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన విధంగా మెగా డిఎస్‌సి ప్రకటించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ పిసిసి చేపట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమం తీవ్ర ఉద్రికత్తకు దారితీసింది. తొలుత ఆంధ్రరత్న భవన్లో దీక్ష చేపట్టిన షర్మిల అక్కడ నుండి ప్రదర్శనగా బయలుదేరారు. స్వర్ణప్యాలెస్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. అక్కడ వాహనాలు ఆపే క్రమంలో పోలీసులతో వాగ్వివాదం జరిగింది. దీంతో షర్మిల నేరుగా అన్ని వైపులా తిరుగుతూ వాహనాలను అడ్డుకున్నారు. అప్పటికే పోలీసులు వాటిని దారి మళ్లించి పంపించేశారు. అక్కడ కొద్దిసేపు బైఠాయించిన అనంతరం ప్రదర్శనగా కంట్రోల్ రూము వద్దకు చేరుకున్నారు. అక్కడ కూడా బైఠాయించడంతోపాటు వాహనాను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అక్కడ నుండి వాహనాల ద్వారా సెక్రటేరియట్‌కు బయలుదేరారు. మధ్యలోనే కొన్ని వాహనాలను ఆపేసిన పోలీసులు ప్రకాశం బ్యారేజీ సమీపంలో కొండవీటివాగు లిఫ్టు వద్ద షర్మిల కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. అప్పటికే రుద్రరాజు, పద్మశ్రీ, తులసీరెడ్డి, మస్తాన్‌వలీ తదితరులను అరెస్టుల చేశారు. అరెస్టు సమయంలో షర్మిల ప్రతిఘటించడంతో బలవంతంగా ఎత్తుకెళ్లి వ్యాను ఎక్కించారు. అక్కడ నుండి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు నాగమధు తదితరులున్నారు. సుమారు రెండుగంటలపాటు షర్మిల రోడ్డుపైనే నిరసన వ్యక్తం చేశారు. షర్మిలతోపాటు కాంగ్రెస్ నాయకుల అరెస్టులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. విజయవాడ రాకుండా కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేయడం ప్రభుత్వ

మిగతా 2లో

28న ఉమ్మడి బహిరంగ సభ

- తాడేపల్లిగూడెంలో నిర్వహణకు టిడిపి-జనసేన నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో 28వ తేదిన ఉమ్మడిగా భారీ బహిరంగ సభను నిర్ణయించాలని టిడిపి-జనసేన నిర్ణయించాయి. విజయవాడలోని ఒక ప్రైవేటు హోటల్‌లో రెండు పార్టీల సమన్వయ కమిటీ సమావేశం గురువారం జరిగింది. తాడేపల్లిగూడెం వద్ద పత్తిపాడులో ఈ సభను పెద్దఎత్తున నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. సమావేశం అనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ

ఇరు పార్టీల నుంచి 12 మంది బహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లు చేస్తారని చెప్పారు. వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ కావాలనే లక్ష్యంతో పూర్తిసమన్వయంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇదే ఉత్సాహాన్ని ప్రజల్లో నింపేలా తాడేపల్లిగూడెం సభ ఉండబోతుందన్నారు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి మానిఫెస్టో, సీట్ల కేటాయింపుపై ఇరుపార్టీల అధినేతలు త్వరలో పూర్తివివరాలను వెల్లడిస్తారని తెలిపారు. పార్టీ అధినేతల నుంచి ప్రకటన వెలువడే వరకు ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కలిసిపనిచేయాలని కోరారు. తమ కూటమి ఏర్పాటును జీర్ణించుకోలేక విడదీయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దుష్ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. ఈ వాస్తవాలను పార్టీశ్రేణులు గ్రహించి జాగ్రత్తగా వ్యవహరించాలని, ఈ దుష్ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని కోరారు. రెండు పార్టీల పొత్తును స్వాగతిస్తూ ఒక తీర్మానాన్ని, మీడియాపై జగన్ ప్రభుత్వం చేస్తున్న దాడుల్ని నిరసిస్తూ మరో తీర్మానాన్ని ఈ సమావేశంలో చేసినట్లు తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు, నాదెండ్ల

నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సీట్లు, ఓట్లు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకొని ఇరు పార్టీలకు ఎక్కడా నష్టం వాటిల్లకుండా ఎన్నికలకు వెళ్తామని చెప్పారు. పొత్తు ధర్మంలో భాగంగా త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి నుంచి యనమల రామకృష్ణుడు, నిమ్మల రామానాయుడు, పితాని సత్యనారాయణ, తంగిరాల సౌమ్య, జనసేన నుంచి బి మహేందర్ రెడ్డి, కందుల దుర్గేష్, బొమ్మిడి నాయకర్, కొటేకలపూడి గోవిందరావు, పాలవలస యశస్వి పాల్గొన్నారు.

ఎన్డీఎలోకి టిడిపికి ఆహ్వానం అందింది

ఎన్డీఎ కూటమిలోకి చేరాలని తమ పార్టీని ఆహ్వానించారని టిడిపి రాష్ట్రఅధ్యక్షులు కె అచ్చెన్నాయుడు వెల్లడించారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ 'జనసేన ఇప్పటికే ఎన్‌డిఎలో ఉంది. తెలుగుదేశంకు కూడా ఎన్‌డిఎ నుండి ఆహ్వానం అందింది. అది మాట్లాడటానికే మా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లారు' అని చెప్పారు. చర్చలు జరుగుతున్నాయని త్వరలోనే ఒక కొలిక్కి వస్తాయని అన్నారు.

సమ్మె ఒప్పందాలు అమలు చేయండి


- మంత్రి బొత్సకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అంగన్‌వాడీ వర్కర్‌లు, హెల్పర్‌లు సమ్మె ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ వినతిపత్రం అందజేశారు. ఆయన ఐసిడిఎస్, ఫైనాన్స్ అధికారులతో ఫోన్‌ద్వారా మాట్లాడారు. తక్షణం సమ్మెకాలపు సమయానికి వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని యూనియన్ నాయకులకు మంత్రి హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీలకు సమ్మె సందర్భంగా అంగీకరించిన డిమాండ్లు అయిన జిఓ నెంబరు 47 సవరణ, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా రూ.50 వేల నుంచి రూ.1.2 లక్షలు, హెల్పర్‌ల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను రూ.20 వేల నుంచి రూ.60 వేల వరకు పెంచడం, 42 రోజుల సమ్మెకాలానికి సంబంధించిన వేతనాలు చెల్లించడం, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చడం, అంగన్‌వాడీలు మృతి చెందితే మట్టి ఖర్చుల కింద రూ.20 వేలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతోపాటు ప్రధాన మంత్రి బీమా పథకం అమలు చేయాలని, సాధికారత సర్వేలో ఉద్యోగులు అనే పదాన్ని తొలగించి అంగన్‌వాడీలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలని కోరారు. సమ్మె కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అలాగే అధికారులు, యూనియన్ నాయకులతో కమిటీ వేసి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీల పెంపు, నాలుగు యాప్‌లను ఒకే యాప్ కింద మార్చాలనే అంశాలను పరిశీలించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న 164 సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయడం, సెలవులు ఇవ్వాలని, అర్హత కలిగిన అంగన్‌వాడీలకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. సమ్మె కాలంలో ప్రభుత్వం అంగీకరించిన ఈ అంశాలన్నింటి పరిష్కారం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు.

బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్‌పై ఇడి లుకౌట్ నోటీసులు



న్యూఢిల్లీ : ప్రముఖ విద్యా సాంకేతిక సంస్థ 'బైజూస్' వ్యవస్థాపకుడు, ఆ సంస్థ సిఇఒ బైజూ రవీంద్రన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) గురువారం నాడు లుకౌట్ నోటీసులు జారీ చేసింది. ఆయన దేశం విడిచి వెళ్లకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. విదేశీ మారక ద్రవ్య నియంత్రణ చట్టం (ఫెమా) నిబంధనలను ఉల్లంఘించారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో ఇడి దర్యాప్తు చేస్తోంది. గతేడాది బెంగళూరులో బైజూస్‌కు చెందిన రెండు కార్యాలయాలతో పాటు రవీంద్రన్ నివాసంలోనూ ఇడి సోదాలు నిర్వహించింది. ఇప్పటికే ఆయనపై 'ఆన్ ఇంటిమేషన్ లుకౌట్ సర్క్యులర్' అమల్లో ఉంది. ఇలాంటి సర్క్యులర్ ఇడి జారీ చేసిన వ్యక్తులు విదేశాలకు వెళ్తే ఆ సమాచారాన్ని ఇమ్మిగ్రేషన్ అధికారులు ఇడికి ముందుగానే సమాచారం అందజేయాల్సివుంటుంది. ఇప్పుడు పూర్తిస్థాయి లుకౌట్ సర్క్యులర్ జారీ అయినందున రవీంద్రన్ దేశం విడిచి వెళ్లడానికి అస్కారం ఉండదు.

ఢిల్లీ సీట్ల పంపకం కొలిక్కి..!

- ఆప్ నాలుగు.. కాంగ్రెస్ మూడు లోక్‌సభ స్థానాల్లో పోటీ
- మరో నాలుగు రాష్ట్రాల్లో కూడా..
- త్వరలో ప్రకటించే అవకాశం

న్యూఢిల్లీ : ఇండియా వేదికలో భాగస్వాములైన కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీల మధ్య యుపి, మధ్య ప్రదేశ్‌లలో సీట్ల పంపకంపై ఒప్పందం కుదిరిన మరుసటి రోజే ఢిల్లీ, మరో నాలుగు రాష్ట్రాల్లో ఇటువంటి ఒప్పందమే కుదిరింది. ఇండియా ఫోరమ్ మిత్రుల మధ్య విభేదాలు తొలగి ఏక తాటిపైకి వస్తున్నాయడానికి ఇదొక మంచి సంకేతం. గత కొన్ని రోజులుగా చర్చోప చర్చల తరువాత ఢిల్లీలో నాలుగు స్థానాల్లో ఆప్, మిగతా మూడు స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయాలని నిర్ణయించాయి. అలాగే హర్యానా, గుజరాత్, గోవా, అస్సాంలలో కూడా ఈ రెండు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఒక కొలిక్కి వచ్చింది. ఇందుకు సంబంధించి త్వరలోనే అధికారికంగా ప్రకటన వెలువడనుండి. గురువారం నాడిక్కడ ఆప్, కాంగ్రెస్ నేతలు సమావేశమై ఏయే స్థానాల్లో ఎవరెవరికి అనే దానిపై నిర్దిష్టంగా ఒక అంగీకారానికి వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందంలో భాగంగా ఆప్ దక్షిణ ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీ, న్యూఢిల్లీ స్థానాల నుంచి అభ్యర్థులను నిలబెడుతుందని, కాంగ్రెస్ చాందినీ చౌక్, తూర్పు ఢిల్లీ, ఈశాన్య ఢిల్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తుందని ఆప్ వర్గాలు తెలిపాయి.

పంజాబ్‌లో పొత్తు పెట్టుకోవటాన్ని తమ రాష్ట్ర నాయకులు వ్యతిరేకిస్తున్నందున తాము ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్, కాంగ్రెస్‌లు ఇప్పటికే ప్రకటించాయి. పంజాబ్‌లో ఆప్ అధికారంలో ఉన్న విషయం విదితమే. "పంజాబ్‌లో కాంగ్రెస్, ఆప్ ఎన్నికలలో విడివిడిగా పోటీ చేసేందుకు పరస్పరం అంగీకరించాయి. గుజరాత్‌లో రెండు ఎంపీ స్థానాలు, అస్సాంలో ఒకటి, గోవాలో ఒక స్థానం ఆప్‌కు ఇచ్చేందుకు కాంగ్రెస్ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిసింది. హర్యానాలో కూడా ఆప్‌కు కొన్ని సీట్లు కేటాయించేందుకు కాంగ్రెస్ అంగీకరించింది.

2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి ఢిల్లీలోని మొత్తం ఏడు లోక్‌సభ స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే. 2019 లోక్‌సభ ఎన్నికలలో ఆప్ ఓట్ల వాటా 18.1 శాతంగా ఉన్నది. ఆప్ మూడో స్థానాన్ని కైవసం చేసుకోగా, కాంగ్రెస్ 22.5 శాతం ఓట్లను సాధించి, ఏడు లోక్‌సభ స్థానాల్లో ఐదింటిలో రెండవ స్థానంలో నిలిచింది. బీజేపీకి 56.5 శాతం ఓట్లు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్-మేలో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నది.

రైతుల ప్రాణాలు తీస్తున్న బిజెపిని గద్దెదించండి

- 'సిపిఎం జన శంఖారావం' ప్రారంభోత్సవంలో శ్రీనివాసరావు
- విజయవాడ సెంట్రల్‌లో బాబూరావు పాదయాత్ర

లోపలి పేజీలో..

మార్చి 14న ఢిల్లీలో కిసాన్, మజ్దూర్ మహా పంచాయత్

- నేటి నుండి మూడు రోజుల పాటు నిరసనలు
- యువరైతు మృతిపై సిటింగ్ జడ్జి న్యాయ విచారణ : ఎస్‌కెఎం

టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏదీ?

- ప్రతిపక్ష హోదాలో జగన్ హామీ
- మూడేళ్ల తరువాత భూమిపూజ
- ప్రారంభం కాని పనులు
- సీమ రైతుల ఎదురుచూపులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లా పత్తికొండలో ఏర్పాటు చేస్తామన్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ భూమిపూజకే పరిమితమైంది. ఈ ప్రాంతంలో టమోటా జ్యూస్, సాస్ తయారు చేసేలా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తర్వాత గతేడాది స్థలాన్ని కేటాయించి, భూమిపూజ చేశారు. యూనిట్ ఎప్పుడు ప్రారంభమవుతోంది..ఎప్పుడు తమకు గిట్టుబాటు ధర లభిస్తుందో అని టమోటా రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

కర్నూలు జిల్లాలోని పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, క్రిష్ణగిరి వెల్దుర్తి మండలాల్లో ఖరీఫ్‌లో పత్తి, టమోటా, వేరుశనగ, ఉల్లి సాగు చేస్తారు. చిత్తూరు జిల్లా మదనపల్లి టమోటా మార్కెట్ తర్వాత కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్‌లో అత్యధికంగా క్రయవిక్రయాలు సాగుతాయి. పత్తికొండ నుంచి తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రలోని పలు ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. టమోట ఎక్కువగా



పత్తికొండ మార్కెట్‌కు వచ్చిన టమోటా

సాగవ్వుతుండడంతో ఆ ప్రాంతంలో టమోటా జ్యూస్, సాస్ తయారు చేసేలా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని గతేడాది సెప్టెంబర్‌లో పత్తికొండ శివార్లలో ప్రాసెసింగ్ యూనిట్ కోసం మూడెకరాల స్థలాన్ని కేటాయించారు. యూనిట్ నెలకొల్పేందుకు రూ.12.5 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. భూమిపూజ అయితే చేశారు గాని పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభమైతే తమకు కాస్తో కూస్తో మంచి ధర లభిస్తుందని ఆశిస్తున్న రైతులకు నిరాశే ఎదురవుతోంది.

50 కిలోలు రూ.150

ప్రస్తుతం పత్తికొండ మార్కెట్‌లో జత గంప (50 కిలోలు) టమోటా రూ.150 నుంచి రూ.300 మధ్య పలుకుతోంది. కిలోకు రూ. మూడు నుంచి రూ.ఆరు మధ్య రైతుకు ధర లభిస్తోంది. ఒక ఎకరాలో టమోటా పంట సాగు చేసేందుకు దాదాపు రూ.50వేలు వరకూ పెట్టుబడి అవుతోంది. నారుకు రూ.13 వేలు, పురుగు మందులకు రూ.6 వేలు, పిచికారీ చేయడానికి రూ.ఐదు వేలు, ఎద్దులతో గుంటలు కొట్టడానికి రూ.పది వేలు, కలుపు తీయడానికి రూ.ఐదు వేలు, టమోటాకాయలు తీయడానికి కూలీలకు రూ.నాలుగు వేలు, రవాణాకు రూ. రెండు వేల నుంచి రూ. నాలుగు వేల వరకూ ఖర్చు వస్తుంది. ఒక ఎకరాకు ఏడు కోతల వరకూ పంట వస్తుంది. కోతకు వెయ్యి కిలోల వరకూ టమోటా వస్తుంది. ఏడు కోతలకు కలిపి ఏడు వేల కిలోల వరకూ దిగుబడి వస్తుంది. కిలో రూ.3 చొప్పున వేసుకుంటే రైతుకు రూ.21 వేలు మాత్రమే వస్తోంది. దీంతో అన్నదాతలు నష్టాలను మూటగట్టుకుంటున్నారు.

నష్టాలే మిగిలాయి

ఒక ఎకరాలో టమోటా సాగుకు రూ.50వేలు పెట్టుబడి అయ్యింది. మొత్తం నాలుగు కోతల్లో 80 గంపలు వచ్చాయి. జత గంప టమోటా రూ.230 పలికింది. మొత్తం రూ.9,200 వచ్చింది. ప్రభుత్వం టమోటా జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే ధర కొంచెం గిట్టుబాటు అయ్యే అవకాశం ఉంది.

- శివ, పెరవళి, మద్దికెర మండలం.

పనులు ప్రారంభం కావాల్సి ఉంది

టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం రూ.12.5 కోట్లను మంజూరు చేసింది. భూమి పూజ కూడా జరిగింది. ఇటీవలె టెండర్లు కూడా పూర్తయ్యాయి. పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

- ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి, కర్నూలు.

ఆర్‌టిసి ఉద్యోగులకు 2017 పే ఎరియర్స్ మంజూరు

- ఇది పోరాట విజయం : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న 2017 పే ఎరియర్స్‌ను ఎపిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు 2017 పే ఎరియర్స్ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ఎపిపిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, ప్రధాన కార్యదర్శి కె అయ్యపురెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వంలో ఆర్‌టిసి విలీనమైనందున 2017 ఎరియర్స్‌ను మర్చిపోండని ఆర్‌టిసి యజమాన్యం చెప్పినా ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో అనేక రూపాల్లో పోరాటాల ద్వారా ఆర్‌టిసి యజమాన్యంపై ఒత్తిడిని పెంచామని తెలిపారు. ఈ నెల 2న రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యాన అన్ని డిపోల ముందు ఎరియర్స్ కోసం పెద్దయెత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ పోరాటాల ఫలితంగా ఎట్టకేలకు 2017 పే ఎరియర్స్ ఇచ్చేందుకు అంగీకరించారని తెలిపారు. 2030 డిసెంబరులోపు రిటైర్డు అయ్యేవారికి ఇచ్చేలా ఉత్తర్వులిచ్చారని, వారితోపాటు మిగిలిన ఉద్యోగులకూ ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. పోరాటమే కార్మిక వర్గానికి సరైన మార్గమని ఈ ఉత్తర్వులు నిరూపించాయని తెలిపారు. అలాగే ఆర్‌టిసి ఉద్యోగులకు వున్న అన్ని రకాల బకాయిల చెల్లింపుల కోసం చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

12వ పిఆర్‌సి ఛైర్మన్‌కు సిబ్బంది కేటాయింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 12వ వేతన సవరణ కమిటీ (పిఆర్‌సి) ఛైర్మన్‌కు రాష్ట్ర ప్రభుత్వం సిబ్బందిని కేటాయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ గురువారం విడుదల చేశారు. ప్రభుత్వం ఆరు నెలల క్రితం రిటైర్డు ఐఎఎస్ మన్మోహన్ సింగ్‌ను 12వ పిఆర్‌సి కమిషన్ ఛైర్మన్‌గా నియమించింది. అయితే ఆయనకు ఇప్పటి వరకు కార్యాలయాన్ని, సిబ్బందిని కేటాయించలేదు. ఇప్పుడు 10 మంది సిబ్బందిని డిప్యూటేషన్‌పై కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మెయితీలపై ఉత్తర్వులను సవరించిన మణిపూర్ హైకోర్టు

న్యూఢిల్లీ : మెయితీలను షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్‌టి) జాబితాలో చేర్చాలంటూ 2023లో ఇచ్చిన ఉత్తర్వులు ఆ రాష్ట్రంలో మణిపూర్ హైకోర్టు సవరించింది. గురువారం ఇచ్చిన వివరణాత్మక ఉత్తర్వుల్లో.. మెయితీలను ఎస్‌టి జాబితాలో చేర్చడాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన భాగాన్ని కోర్టు ఉపసంహరించుకుంది. గిరిజనులను జాబితాలో చేర్చడం, మినహాయించడం అనే ప్రక్రియను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చేపడుతుందని కోర్టు తెలిపింది. ఈ ఉత్తర్వులపై గతేడాది కుకీ కమ్యూనిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఎస్‌టి జాబితాను కోర్టులు సవరించడం, మార్పులు చేయడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు గతంలోనే పేర్కొంది. ఈ బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి చెందినదని తెలిపింది.

బిజెపితో సమైక్యతకు ప్రమాదం

- అధ్యక్ష పాలన కోసమే ఒకే దేశం ఒకే ఎన్నికలు
- సిపిఎం తెలంగాణ రాష్ట్ర విస్తృత సమావేశంలో బివి రాఘవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిజెపి అధికారంలో ఉంటే దేశ సమైక్యతకే ప్రమాదకరమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ఫెడరలిజం లేకుండా దేశం ఐక్యంగా ఉండబోదన్నారు. దేశాన్ని సమైక్యంగా ఉంచాలంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని గద్దెదించాలని పిలుపునిచ్చారు. దేశానికి కమ్యూనిస్టులు ఎంతో అవసరమని చెప్పారు. రెండురోజులపాటు జరగనున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే ప్రధాన కర్తవ్యమని చెప్పారు. జమ్మూకాశ్మీర్‌ను విచ్ఛిన్నం చేసి 370 అధికరణాన్ని కేంద్రం రద్దు చేసిందన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో 370 సీట్లు లక్ష్యంగా నిర్దేశించుకుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని ఖూనీ చేసి, ఫెడరల్ వ్యవస్థను నాశనం చేసి, సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి విదేశీ వ్యవహారాలను తాకట్టు పెట్టడమే విజయ చిహ్నాలా? అని కేంద్రాన్ని ప్రశ్నించారు. మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని, న్యూస్‌క్లిక్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. వార్డు నుంచి పార్లమెంటు వరకు ఒకేసారి ఎన్నికలు జరిగితే మోడీని చూసి ఓటేయాల్సి ఉంటుందన్నారు. ఇది నిరంకుశ, నియంతృత్వ, అధ్యక్ష తరహా పాలనకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులు ప్రజాస్వామ్యాన్ని నిర్ణయించే పరిస్థితి వచ్చిందని, ఎన్నికల బాండ్ల ద్వారా రూ.16,518 కోట్లు రాజకీయ పార్టీలు తీసుకున్నాయని వివరించారు. ఇందులో బిజెపి రూ.6,565 కోట్లు తీసుకుందని వివరించారు. ఎన్నికల బాండ్లు తీసుకోని ఏకైక జాతీయ పార్టీ సిపిఎం అని అన్నారు. రాష్ట్రంలో రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. అయితే పొత్తు ఉంటుందా? లేదా? అన్నది కాంగ్రెస్ తేల్చాలని చెప్పారు.



మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

గద్దెనెక్కిన సమ్మక్క, సారలమ్మ

- నేడు గవర్నర్, సిఎం రాక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేడారం మహాజాతరలో గద్దెలపైన సమ్మక్క, సారలమ్మ కొలువుదీరడంతో జనసంద్రంగా మారింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు చిలుకలగుట్ట నుంచి వడ్డె కొక్కెర క్రిష్టయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఇతర వడ్డెలతో కలిసి భారీ భద్రత నడుమ సమ్మక్కను తీసుకొని బయలు దేరారు. సమ్మక్కకు ఆహ్వానం పలుకుతూ ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ గాలిలోకి కాల్పులు జరిపారు. చిలుకలగుట్ట కింద ఆదివాసీ యువతీయువకులు గిరిజన వాయిద్యాలైన డోలు వాయిస్తూ, కొమ్ము వూదుతూ వాటికనుగుణంగా నృత్య ప్రదర్శన చేశారు. కాగా, మేడారం గద్దెలపైకి రాత్రి 11.00 గంటలకు సమ్మక్కను ప్రధాన వడ్డె కొక్కెర క్రిష్ణయ్య, సిద్దబోయిన మునేందర్, చందా బాబురావు, సిద్దబోయిన మహేష్, సిద్దబోయిన లక్ష్మణ్ తదితర వడ్డెలు గద్దెలపై ప్రతిష్ఠించారు.

రేపు వన ప్రవేశం

మేడారం మహాజాతరలో చివరి ఘట్టం వనప్రవేశం శనివారం జరుగనుంది. శనివారం సాయంత్రం 5.00 గంటల ప్రాంతంలో వడ్డెలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజును తీసుకుని వెళ్లడమే మహాజాతరలో చివరి అంకం. వనప్రవేశంతో జాతర ముగిసిపోతుంది.

నేడు గవర్నర్, సీఎం రేవంత్‌రెడ్డి రాక

మేడారం సమ్మక్క, సారలమ్మలను దర్శించడానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్‌రెడ్డి గురువారం రానున్నారు. గవర్నర్ ఉదయం 10.00 గంటలకు, సీఎం మధ్యాహ్నం 12.00 గంటలకు మేడారానికి చేరుకోనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితర మంత్రులు రానున్నారు. కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా మేడారానికి రానున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.



సమ్మక్క, సారలమ్మను దర్శించుకుంటున్న యాత్రికులు



సెమినార్‌లో మాట్లాడుతున్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్

తూర్పు నావికాదళానిదే కీలకపాత్ర

- ఇంటర్నేషనల్ మారిటైం సెమినార్‌లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

భారతదేశ సముద్ర చరిత్రలో తూర్పు నావికాదళానిది కీలకపాత్ర అని భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అన్నారు. మిలాన్ 2024లో భాగంగా తూర్పు నావికా దళం గురువారం పలు కార్యక్రమాలను నిర్వహించింది. వీటిలో భాగంగా చేపట్టిన ఇంటర్నేషనల్ మారిటైమ్ సెమినార్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వాణిజ్యం కోసం సముద్రాలపై ఎన్నో దేశాలు ఆధారపడుతున్నాయన్నారు. ఒకే వేదికపై పలు దేశాల ప్రతినిధులు తమ సాంకేతికతను, ఆలోచనలను ప్రదర్శించేందుకు ఇది చక్కని వేదికని పేర్కొన్నారు. ఏ దేశానికైనా భాగస్వామ్యం, శాంతి, శ్రేయస్సు చాలా కీలకమని, మిలాన్ 2024 థీమ్ కూడా అదేనని అన్నారు. సెమినార్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, చీఫ్ ఆఫ్ నావెల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్, కమాండింగ్ ఆఫీసర్ రాజేష్ పెంధార్కర్‌లతోపాటు 12 దేశాలకు చెందిన నావికాదళ ప్రతినిధులు పాల్గొన్నారు. విశాఖ ఆర్‌కె.బీచ్‌లో సాయంకాలం నిర్వహించిన ఇంటర్నేషనల్ సిటీ పెరేడ్‌కు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ, పర్యాటక శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ హాజరయ్యారు.

'పట్టు'కు ప్రోత్సాహకం కరువు

నాలుగేళ్లుగా ఎదురుచూపు • రాష్ట్రవ్యాప్తంగా రూ.54 కోట్ల బకాయిలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పట్టు ఉత్పత్తి చేసే రైతులకు, దాన్ని ముడిపట్టుగా మార్చే రీలర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రోత్సహకాలు నాలుగేళ్లుగా అందడం లేదు. ప్రోత్సహక మొత్తాన్ని ఇవ్వాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఫలితం శూన్యంగా మారింది. మల్బరీ సాగు, పట్టు ఉత్పత్తుల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ రెండోస్థానంలో ఉంది. రాష్ట్రంలో 1.26 లక్షల ఎకరాల మల్బరీ సాగవుతోంది. ఇందులో 80 శాతం ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాలో సాగు చేస్తారు. ఒక్క సత్యసాయి జిల్లాలోనే 50 వేల ఎకరాల్లో పంట సాగవుతోంది. ఏడాదికి సగటున 8832 మెట్రిక్ టన్నుల వరకు ముడి పట్టు ఉత్పత్తి జరుగుతుంది. పట్టుగూళ్లు ఉత్పత్తి చేసే రైతులకు రాష్ట్ర అభివృద్ధి నిధి (ఎస్‌డిఎస్) పథకం కింద బైవోల్టిన్ పట్టుగూళ్లు కిలోకి రూ.50, సిబి రకానికి రూ.10ల ప్రోత్సహకాన్ని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే బైవోల్టిన్‌కి తెలంగాణలో కిలోకి రూ.75 ఇస్తున్నారు. ఇక రీలర్లకు అయితే కిలో ముడి పట్టు తయారీకి రూ.130 ప్రోత్సహకం కింద అందజేయాలని నిర్ణయించారు. ఈ రకంగా ఇవ్వాల్సిన ప్రోత్సహకాలు 2020 నుంచి ఇప్పటి వరకు అందలేదు. ఇవి అందజేయాలని పట్టు రైతులు, రీలర్లు పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మొత్తంగా కలిపి రాష్ట్ర వ్యాప్తంగా ఏడు పట్టుగూళ్ల మార్కెట్ల పరిధిలో కలిపి పట్టు రైతులు, రీలర్లకు రావాల్సిన బకాయిలు రూ.54 కోట్ల వరకు ఉన్నాయి.



మార్కెట్‌లో ఉన్న పట్టుగూళ్లు

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం... నిరసనలూ చేపట్టినా స్పందనలేదు

పట్టు రైతులు, రీలర్ల సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం కూడా అందజేశాం. అయినా స్పందన లేకపోవడంతో గత నెలలో నాలుగు రోజులపాటు హిందూపురంలో సమ్మె చేపట్టాం. అయినా బకాయివున్న ప్రోత్సహక నిధులను విడుదల చేయలేదు.

వెంకటరామిరెడ్డి పట్టు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు

హిందూపురం మార్కెట్ పరిధిలోనే రూ.3.76 కోట్లు బకాయిలు

హిందూపురంలోనే 250 యూనిట్లు నడుస్తున్నాయి. వీటి పరిధిలోనే ఇప్పటి వరకు రావాల్సిన బకాయిలు రూ.3.75 కోట్లు ఉన్నాయి. పెరిగిన ధరల నేపథ్యంలో గిట్టు బాటు కాక చాలా వరకు హిందూపురంలో రీలింగ్ యూనిట్లు మూతపడ్డాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రోత్సహకాలను అందజేసి ఆదుకోవాలని కోరుతున్నాం. ప్రభుత్వం ఆదుకోకపోతే మరిన్ని యూనిట్లు మూతపడే అవకాశాలున్నాయి.

ముస్తఫా, రీలర్ల సంఘం నాయకులు



విశాఖ నగరంలో జరిగిన భారీ ర్యాలీలో పాల్గొన్న ఐద్వా నాయకులు, మహిళలు

మోడీ సర్కారును సాగనంపండి

(మొదటిపేజీ తరువాయి)

ఆమె వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టను చాటిచెప్పిన కుస్తీ క్రీడాకారిణీలకు జరిగిన అవమానాన్ని వివరించారు. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలను దాటాయని, దీంతో కుటుంబాలు అతలాకుతలమౌతున్నాయని చెప్పారు. అనేక కుటుంబాల్లో మహిళలు కన్నబిడ్డలకు కడుపునిండా తిండి కూడా పెట్టుకోలేని స్థితిలో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు .. పేదల కడుపులు కొట్టి అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారని అన్నారు. ప్రజలకు కేవలం ఐదు కేజీల బియ్యాన్ని పంపిణీ చేస్తూ పెద్ద ఎత్తున పౌష్టికాహారం అందిస్తున్నట్లు మోడీ ప్రభుత్వం ప్రచారార్భాటానికి దిగడం సిగ్గుచేటన్నారు. దేశమంతటా మహిళలపై దాడులు, హింస జరుగుతున్నాయని, కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని చెప్పారు. అంగన్‌వాడీలు, ఆశాలతో సహ ఏఒక్కరి సమస్యలను మోడీ ప్రభుత్వం పరిష్కరించడం లేదని, మద్దతు ధర కావాలని రైతులు ఆందోళన చేస్తుంటే ఉక్కుపాదంతో అణచివేస్తున్నారన్నారు. ఆంధ్రాతో సహ దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఆడపిల్లలు అదృశ్యమవుతున్నారంటే బాలికల సంక్షేమానికి ప్రభుత్వాలు ఎంత ప్రాధాన్యమిస్తున్నాయో తెలుస్తోందన్నారుఇంత జరుగుతున్నా రాష్ట్రంలోని వైఎస్ జగన్ ప్రభుత్వం గానీ, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీగాని పెదవి విప్పడం లేదని చెప్పారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని సాగనంపడంతో పాటు, ఆయనకు మద్దతిస్తున్న వారికీ గట్టిగా బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మహిళలపై ఉందని చెప్పారు.

స్టీల్‌ప్లాంట్ మోడీ ఆస్తి కాదు

'మూడేళ్లుగా మీరు చేస్తున్న ఉక్కు రక్షణ పోరాటం ఆదర్శం. మహిళలు పెద్ద ఎత్తున ఆ పోరాటంలో పాల్గొనడం అభినందనీయం. అద్భుతం' అని మరియం ధావలే కొనియాడారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించడానికి అది మోడీ ఆస్తి కాదని ఎద్దేవా చేశారు..

ప్రయివేటీకరణ విధానాన్ని తిప్పికొట్టిన చరిత్ర ఉంది: పుణ్యవతి

విశాఖలో ప్రభుత్వ రంగ సంస్థలైన షిప్‌యార్డు, స్టీల్‌ప్లాంట్, బిహెచ్‌పివిలకు గతంలో నష్టం చేయాలని చూసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాడిన చరిత్ర ఐద్వాకు, మహిళలకు ఉందని సంఘం జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి అన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుని తీరుతామని స్పష్టం చేశారు. అమ్మడానికి, కొనడానికి విశాఖలో ఎవరైనా అడుగుపెడితే తడాఖా చూపుతామని హెచ్చరించారు. మోడీ అమ్ముతామంటే వైసిపి, టిడిపి, జనసేన చోద్యం చూస్తున్నాయంటూ మండిపడ్డారు. విశాఖపట్నం, గ్రామీణ ప్రాంతాల్లో ఐద్వా ఉద్యమ ప్రస్థానాన్ని, సాధించిన విజయాలను వివరించారు.



దీక్షలో కూర్చున్న ఎన్.రామారావు, డి.ఆదినారాయణ, ఉక్కు కార్మికులు

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు దేశవ్యాప్త పోరాటం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ



ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు దేశ వ్యాప్తంగా పోరాటం చేయాల్సిన అవసరముందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1106వ రోజుకు చేరాయి. దీక్షల్లో డబ్ల్యుఎండి, యుటిలిటీస్, టౌన్ అడ్మిన్, టిటిఐ విభాగాల ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ, సీనియర్ నాయకులు ఎన్.రామారావు మాట్లాడారు. ప్రభుత్వ రంగం నిర్వీర్యమైతే దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల వల్ల దేశవ్యాప్తంగా అభివృద్ధి నిలిచిపోయిందని తెలిపారు. దేశం అన్ని రంగాల్లోనూ వెనుకబడిపోయిందన్నారు. సొంత గనుల కోసం, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం మూడేళ్లుగా కార్మికులు చేస్తున్న పోరాటం తప్పక విజయం సాధిస్తుందని తెలిపారు. త్వరలోనే విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించే అవకాశముందని, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను నిలిపివేస్తు న్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న కాలంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

శుభ్ కరణ్‌సింగ్ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

- ప్రధాని మోడీ వైఖరి మారకపోతే గుణపాఠం తప్పదు
- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఢిల్లీ, హర్యానా సరిహద్దుల్లో సమస్యలపై ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు పాశవికంగా జరిపిన దాడిలో రైతు శుభ్ కరణ్‌సింగ్ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు డిమాండ్ చేశారు. రైతు ఉద్యమం పట్ల ప్రధాని మోడీ వైఖరి మారకపోతే గుణపాఠం తప్పదని, తక్షణమే రైతులను చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. గురువారం విజయవాడలోని బకింగ్‌ఖాన్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని పోస్టాఫీస్ ఎదుట ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘం నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఈ సందర్భంగా వై కేశవరావు మాట్లాడుతూ.. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, రైతులందరికీ రుణమాఫీ చేయాలనే ప్రధాన డిమాండ్లతో శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు దుర్మార్గపు పద్ధతిలో దాడికి పాల్పడ్డారని అన్నారు. ఈ దాడిలో 24 ఏళ్ల యువరైతు శుభ్ కరణ్‌సింగ్ తీవ్ర గాయాలై మరణించారని పేర్కొన్నారు. రైతాంగ ఉద్యమంపై పోలీసులు చేస్తున్న దమనకాండను తట్టుకోలేక ఇప్పటికే ఇద్దరు రైతులు గుండె ఆగి మృతిచెందారని తెలిపారు. రైతు అనుకూల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరిన రైతుల ఉసురు తీస్తోందని విమర్శించారు. అలాగే మృతి చెందిన రైతు శుభ్ కరణ్‌సింగ్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి, ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడారు. ఢిల్లీ రైతు ఉద్యమాన్ని గ్రామాల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు గౌరీశెట్టి నాగేశ్వరరావు, టివి లక్ష్మణస్వామి, పివి ఆంజనేయులు, శివశంకర్, త్రిమూర్తులు, తిరుపతిరావు, ఏసుదాసు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సునేహ్రీ బాగ్ మసీదు కూల్చివేత పిల్

- తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : న్యూఢిల్లీలోని సునేహ్రీ బాగ్ మసీదు కూల్చివేతను సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)ను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్, జస్టిస్ మన్మీత్ పిఎస్ అరోరాలతో కూడిన డివిజన్ బెంచ్, ఇదే విధమైన పిటిషన్ కోర్టు సింగిల్ బెంచ్ ముందు పెండింగ్‌లో ఉన్నదని తెలిపింది. "వక్ఫ్ ఆస్తులను పరిరక్షించటానికి ఢిల్లీ వక్ఫ్ బోర్డు తన చట్టపరమైన, కార్యనిర్వాహక విధులను నిర్వర్తించటంలో ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నందున, ప్రస్తుత రిట్ పిటిషన్‌లో ఎటువంటి ఆర్డర్ అవసరం లేదని ఈ కోర్టు అభిప్రాయపడింది" అని ధర్మాసనం వివరించింది. డిసెంబర్ 24న, న్యూఢిల్లీ మునిసిపల్ కౌన్సిల్ జనవరి 1, 2024లోగా మసీదు తొలగింపుకు సంబంధించి అభ్యంతరాలు, సూచనలను సమర్పించాలని సాధారణ ప్రజలను కోరుతూ నోటీసు జారీ చేసింది.

మసీదును తొలగించాలన్న మునిసిపల్ కౌన్సిల్ యోచనకు వ్యతిరేకంగా ఢిల్లీ వక్ఫ్ బోర్డు దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్‌ను డిసెంబర్ 18న హైకోర్టు ముగించటంతో నోటీసు వచ్చింది. అన్ని పార్టీలు చట్ట ప్రకారం నడుచుకోవాలని కోర్టు ఆ సమయంలో ఆదేశించింది.

మెగా డిఎస్‌సి కోసం 'చలో సెక్రటేరియట్' ఉద్రిక్తం

(మొదటిపేజీ తరువాయి)

నిరంకుశత్వానికి నిదర్శమని, ఇప్పటికైనా మెగా డిఎస్‌సి ప్రకటించి నిరుద్యోగులకు ఊరట కల్పించాలని డిమాండు చేశారు.

సిపిఎం, సిపిఐ సంఘీభావం

ఆంధ్రరత్న భవన్లో షర్మిల దీక్షా శిబిరం వద్దకు సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ వెళ్లారు. ఆమెతోపాటు అక్కడే బైఠాయించి సంఘీభావం ప్రకటించారు. మెగా డిఎస్‌సి వేస్తామని ప్రకటించి నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మెగా డిఎస్‌సి ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న సిఎం మాటతప్పడమే కాకుండా అడిగిన వారిపై పోలీసులను ప్రయోగించి అరెస్టులు చేయించడం సరికాదని అన్నారు. నిరసనలపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తోందని, పార్టీ కార్యాలయాలనూ దిగ్బంధిస్తోందని, ఇంతకంటే నిరంకుశత్వం ఇంకొకటి లేదని అన్నారు. నిజంగా మాటమీద నిలబడే వ్యక్తయితే జగన్ వెంటనే మెగా డిఎస్‌సి ప్రకటించాలని కోరారు. సిఎం ఎక్కడకు వెళితే అక్కడ పోలీసులు సిపిఎం నాయకులను అరెస్టు చేస్తున్నారని, ఇదేమి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలను ప్రజలు సహించబోరని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మూర్ఖపు పాలన చేస్తున్నారని అన్నారు.

రాష్ట్రంలో తాలిబన్ రాజ్యం : షర్మిల

రాష్ట్రంలో తాలిబన్ రాజ్యం నడుస్తోందని, ఉద్యోగాలు ఇవ్వాలని అడిగితే జగన్మోహన్‌రెడ్డి పోలీసులతో నిర్బంధిస్తున్నారని, ఇదేమైనా ఆఫ్ఘనిస్తానా అని పిసిసి అధ్యక్షులు షర్మిల ప్రశ్నించారు. 23 వేల పోస్టులు ఖాళీగా ఉంటే ఆరువేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం మోసం కాదా అని ప్రశ్నించారు. అవుట్‌సోర్సింగ్ పేరుతో అనుచరులను ప్రభుత్వశాఖల్లో నింపేశారని, వాటినే ఉపాధి కింద చూపిస్తున్నారని అన్నారు.. జగన్మోహన్‌రెడ్డి, ప్రతిపక్షనేత చంద్రబాబు ఇద్దరూ బిజెపికి లొంగిపోయారని విమర్శించారు. ప్రత్యేక హోదాను తెస్తానని ఐదేళ్లలో ఒక్కసారి కూడా దాని గురించి కేంద్రంలో మాట్లాడలేదని అన్నారు. ఐదేళ్లలో 21వేలమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వీరిలో పిజి చదివిన వారే 500 మంది ఉన్నారన్నారు. . సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు కూడా మాట్లాడారు.

టిడిపి ఖండన

షర్మిల అరెస్టును టిడిపి సీనియర్ నాయకులు ధూళిపాళ్ల నరేంద్ర ఖండించారు. ఉద్యోగాలు ఇవ్వాలని కోరితే సొంత చెల్లిని సైతం అరెస్టు చేయించిన జగన్ మూర్ఖత్వానికి ప్రజలు తగిన బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు.

రైతుల ప్రాణాలు తీస్తున్న బిజెపిని గద్దెదించండి

- 'సిపిఎం జన శంఖారావం' ప్రారంభోత్సవంలో శ్రీనివాసరావు
- విజయవాడ సెంట్రల్‌లో బాబూరావు పాదయాత్ర

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ)

కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులపైనా విరుచుకుపడి ప్రాణాలు తీస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. వారం రోజులపాటు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సాగే 'సిపిఎం జన శంఖారావం' పాదయాత్రను గురువారం ఆయన ప్రారంభించారు. ముందుగా హర్యానాలో పోలీసుల రబ్బరు తూటాలకు మరణించిన యువరైతు శుభకరణ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాల్లోకి బెలూన్లను ఎగురవేసి జన శంఖారావాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దళితులు, మైనార్టీలను కేంద్ర ప్రభుత్వం వివక్షకు గురిచేస్తూ వారిపై దాడులకు పూనుకుంటోందన్నారు. పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తున్న రైతులపై పోలీసు బలగాలను ప్రయోగించి ప్రాణాలు తీస్తోందన్నారు. దేశానికి, రైతులకు, దళితులకు, మైనార్టీలకు అన్యాయం చేస్తోన్న బిజెపికి అధికారంలో ఉండే హక్కు లేదన్నారు. అభివృద్ధి పేరుతో 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ఇప్పుడు అభివృద్ధి ఊసే ఎత్తడం లేదని, మతతత్వం, అయోధ్య రామాలయం చుట్టూ ప్రజలను తిప్పుతున్నారని విమర్శించారు. చివరికి దైవాన్ని కూడా రాజకీయాలకు ఉపయోగించుకుని పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. మరోపక్క ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి గురించి రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నోరు మెదపడం లేదన్నారు. దేశాన్ని ముంచిన, రాష్ట్రాన్ని వంచించిన బిజెపి, వైసిపిలను గద్దెదించాలని, నిరంకుశ బిజెపితో జతకట్టుతున్న టిడిపి, జనసేన కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం, వామపక్షాలను, లౌకిక శక్తులను బలపరచాలని కోరారు. పాదయాత్రకు నేతృత్వం వహిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ.. అధికారం వెలగబెట్టిన ప్రజాప్రతినిధులు నగరాన్ని అభివృద్ధి చేయకపోగా, సొంత ఆస్తులను అభివృద్ధి చేసుకున్నారని ఎద్దేవా చేశారు. టిడిపి, బిజెపి, వైసిపి పాలనలో నగరం నిర్లక్ష్యానికి గురైందన్నారు. కమ్యూనిస్టుల హయాంలోనే నగరాభివృద్ధి జరిగిందని చెప్పారు. అందుకే రాబోయే ఎన్నికల్లో వామపక్ష పార్టీలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ.. బిజెపి చేతిలో వైసిపి, టిడిపి, జనసేనలు కీలుబొమ్మలని విమర్శించారు. నిత్యం ప్రజలకు అండగా ఉండి ప్రజా సమస్యల మీద పోరాడే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


గాల్లోకి బెలూన్లు ఎగురవేసి సిపిఎం జన శంఖారావాన్ని ప్రారంభిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, చిత్రంలో సిహెచ్.బాబూరావు, డివి. కృష్ణ, డి.కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు తదితరులు


గ్రామస్తులతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ప్రతి కుటుంబానికీ రూ. ఐదువేలు కరువు భత్యం

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్ (కర్నూలు)

కరువు బారి నుంచి ప్రజలను కాపాడేందుకు ప్రతి కుటుంబానికీ రూ.ఐదు వేలు భత్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా ఆదోని మండలం జాలమంచి గ్రామ ఎస్‌సి కాలనీలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి కార్మికులు మాట్లాడుతూ.. పనికి వెళ్లినా వారాల తరబడి బిల్లులు రావడం లేదని, చేసిన పనికి గిట్టుబాటు కూలి కూడా ఇవ్వడం లేదని వాపోయారు. సాగునీరు లేకపోవడం వల్ల వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జాలమంచి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో 120 కుటుంబాలు ఉండగా 80 కుటుంబాలు వలస వెళ్లడం.. కరువు ప్రభావానికి దర్పణం పడుతోందని తెలిపారు. కరువు మండలాల్లో 50 రోజుల పని దినాలను పెంచినా... గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కార్మికులకు మాత్రం ఈ అవకాశం లేదన్నారు. పంటలు పండక రైతులు, వ్యవసాయ కార్మికులు వలస వెళ్తున్నారన్నారు. వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించడంతోపాటు రూ.350 గిట్టుబాటు కూలి లభించేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ విద్యార్థులు విద్యకు దూరం కాకుండా గ్రామాల్లోనే సీజనల్ హాస్టల్స్ ప్రారంభించాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశు, సిపిఎం మండల, పట్టణ అధ్యక్షులు కె లింగన్న, లక్ష్మన్న పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

సముద్రంలో చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడు ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందారు. ఈ సంఘటన ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊళ్లపాలెం పంచాయతీ పరిధిలోని దేవళంపల్లెపాలెంకు చెందిన మత్స్యకారుడు కన్నా వెంకటేశ్వర్లు(57), శింగోతు శ్రీను, తంబు శ్రీను, నాగరాజు కలిసి తెల్లవారుజామున సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. చేపల కోసం వల విసురుతున్న సమయంలో ప్రమాదవశాత్తు వెంకటేశ్వర్లు నీటిలో పడిపోయారు. పక్కనే ఉన్న తోటి మత్స్యకారులు వెంకటేశ్వర్లును కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. వెంకటేశ్వర్లు నీట మునిగి మృతి చెందాడు. మృతదేహాన్ని బోటులో ఒడ్డుకు చేర్చారు. సమాచారం తెలుసుకున్న వెంటనే మంత్రి సురేష్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మంత్రి ధర్మానపై చర్యలు తీసుకోండి

- కేంద్ర ఎన్నికల సంఘానికి టిడిపి లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల విధుల్లో వలంటీర్లు పాల్గొనాలని చెప్పిన రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుపై చర్యలు తీసుకోవాలని టిడిపి కోరింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు గురువారం లేఖ రాశారు. వలంటీర్లు ఎన్నికల విధుల్లో ఉండొద్దని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అధికార పార్టీ నాయకులు ఈ ఆదేశాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ప్రచారం చేయాలని మంత్రులే బహిరంగంగా చెబుతున్నారని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల్లో వలంటీర్ల ప్రమేయం లేకుండా సిఇఒ, డిఇఒ ఆర్‌ఒలకు ఎన్నికల కమిషన్ వెంటనే ఆదేశాలివ్వాలని కోరారు. మంత్రి ధర్మానపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా నగరిలో ఓటరు జాబితాలో అవకతవకలు ఉన్నాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్ రాష్ట్ర ఎన్నికల కమిషనరుకు ఫిర్యాదు చేశారు. బిఎల్ఒ తేజస్వి అక్రమాలకు పాల్పడుతున్నారని, చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇసుక దోపిడీకి కలెక్టర్ల సాయం : మాజీ మంత్రి నక్కా

ఇసుక దోపిడీకి సహకరిస్తున్న కలెక్టర్లందరూ కచ్చితంగా జైలుకెళ్లడం ఖాయమని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు అన్నారు. రాష్ట్రంలో ఇసుక దోపిడీ జరగడం లేదని కేంద్ర ప్రభుత్వ విభాగాలకు 25 మంది కలెక్టర్లు తప్పుడు నివేదికలు ఇచ్చారని చెప్పారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విభాగాల కమిటీ రాష్ట్రంలో పర్యటించి ఇసుక దోపిడీ గురించి ఎన్‌జిటి ముందు నివేదిక ఉంచిందన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి మీడియాపై కక్షకట్టారని టిడిపి నేత కొలికపూడి శ్రీనివాసరావు విమర్శించారు.

ఈ-చలానాల రద్దు కోరుతూ దీక్షలు

ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు


పూలమాల వేసి దీక్షలను ప్రారంభిస్తున్న శివాజీ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఆటో, క్యాబ్ వాహనాలపై విధించిన ఈ-చలనాలను రద్దు చేయాలని, ఏలూరు పాత బస్టాండ్ వద్ద స్టాప్‌లైన్ సిసి కెమెరాలను క్రమబద్ధీకరించాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ శివాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన ఏలూరులోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద జీపు స్టాండ్‌లో ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న ఈ-చలానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏలూరు నగర పరిధిలో ఉన్న డ్రైవర్లందరినీ సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రవాణారంగ కార్మికులందరికీ సంక్షేమ చట్టం చేయాలని, కేరళ, తమిళనాడు తరహాలో వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మొదటిరోజు రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ దీక్షల శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు, ఆటో డ్రైవర్లు సంఘీభావం తెలిపారు.

ఎస్‌పిని కలిసిన వైఎస్ సునీత

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత గురువారం ఎస్‌పి సిద్ధార్థకౌశల్‌ను కలిశారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆమె ఎస్‌పి కార్యాలయానికి చేరుకున్నారు. సుమారు రెండు గంటలపాటు ఎస్‌పి కార్యాలయంలోనే ఉన్నారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎస్‌పిని సునీత ఎందుకు కలిశారు అనే అంశాన్ని గోప్యంగా ఉంచడం ఊహాగానాలకు తెరతీసింది. సార్వత్రిక ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో మాజీ మంత్రి వివేకా హత్య కేసు గురించి కలిశారా? లేక తన సెక్యూరిటీ కారణాల రీత్యా కలిశారా అనే విషయం తెలియాల్సి ఉంది.

తాళ్లపూడిలో పులి సంచారం

ప్రజాశక్తి-తాళ్లపూడి (తూర్పుగోదావరి)

తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలంలో పులి సంచారంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది. మండలంలోని మలకపల్లి గ్రామం నుంచి తిరుగుడుమెట్ట వెళ్లే దారిలో పామాయిల్ తోట వద్ద గురువారం పులి పాదముద్రలను రైతులు గుర్తించారు. ఈ విషయాన్ని రెవెన్యూ శాఖ అధికారులకు తెలిపారు. అటవీశాఖ అధికారులు, పోలీసులతో సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించారు. రెండ్రోజుల క్రితం దేవరపల్లి మండలం, గోపాలపురం మండలంలోని వెంకటాయపాలెంలో పులి సంచారాన్ని గుర్తించగా ఈ గ్రామానికి దగ్గరగా గల తాళ్లపూడి మండలం మలకపల్లి తిరుపతి గ్రామాల మధ్య గురువారం పులి పాదముద్రలను గుర్తించామని రాజమహేంద్రవరం డిఎఫ్‌ఒ నాగరాజు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

వైవీయూలో ఫుడ్ పాయిజన్

- 29 మంది విద్యార్థినులు అస్వస్థత

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప యోగి వేమన విశ్వవిద్యాలయ విద్యార్థినులు బుధవారం రాత్రి అస్వస్థతకు గురయ్యారు. వసతి గృహంలో భోజనం చేసిన తర్వాత 10 మంది విద్యార్థినులు వాంతులు, విరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితికి చేరుకున్నారు. గురువారం ఉదయం మరో 19 మంది అస్వస్థతకు గురయ్యారు. ప్రతిరోజు రాత్రి 7.30 నుంచి 9.30 వరకు వసతి గృహంలో భోజనం వడ్డిస్తారు. అన్నం, వంకాయ కూర, రసం, పెరుగును విద్యార్థినులకు వడ్డించారు. భోజనం చేసిన అనంతరం 10.30 గంటలకు 10 మంది విద్యార్థునులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. విద్యార్థినులు కోలుకోవడంతో గురువారం డిశ్చార్జి చేశారు. మరో 19 మంది అస్వస్థతకు గురవ్వడంతో వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్యం కుదుటపడిన అనంతరం వారిని డిశ్చార్జి చేశారు. కలుషిత ఆహారం తినడం వల్లే విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని వైద్యులు తెలిపారు.


సదస్సులో మాట్లాడుతున్న ఆలిండియా ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య

సత్వరమే రవాణా కార్మికుల సంక్షేమ చట్టం

- ఆలిండియా ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య డిమాండ్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రవాణా రంగ కార్మికుల కోసం సామాజిక సంక్షేమ చట్టం చేయాలని ఆలిండియా ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి అర్.లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఆటో, రవాణా రంగ సదస్సును విజయనగరంలోని ఎల్‌బిజి భవనంలో గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా పది కోట్ల మంది రవాణా రంగంలో పని చేస్తున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారమూ అందడంలేదన్నారు. పైగా చలానాలు, పెనాల్టీలు పెంచుతూ వేధింపులకు గురిచేస్తోందని తెలిపారు. రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు లేదని, ఫలితంగా ప్రమాదాల్లో గాయపడినా, అంగవైకల్యం చెందినా, అనారోగ్యం పాలైనా కుటుంబ పోషణ భారమవుతోందన్నారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాద బీమా సౌకర్యంతోపాటు ఇన్సూరెన్స్, రుణ సహాయం, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించవచ్చని చెప్పారు. ఇది ప్రభుత్వ భిక్ష కాదని, ఆటో, రవాణా రంగ కార్మికుల హక్కు అని అన్నారు. దీన్ని సాధించుకునేందుకు పోరాటం తప్ప మరో మార్గం లేదని తెలిపారు. 2019 మోటార్ వాహన చట్టంలో అగ్రి గ్రేటర్స్‌ను రవాణా రంగంలోకి ఆహ్వానించాలని ప్రతిపాదించారని, అందులో భాగంగానే పోర్టల్, ర్యాపిడో, ఓబర్, ఓలా, బ్లూ వంటి బహుళ జాతి సంస్థలు రవాణా రంగంలోకి వచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మోటారు వాహన చట్టం కార్మికులకు తీవ్ర నష్టం చేసేదిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ప్రమాదం జరిగినా ఐదేళ్ల నుంచి పదేళ్ల వరకు జైలుశిక్ష విధించే కొత్త చట్టాన్ని కేంద్రం తీసుకొచ్చిందని విమర్శించారు. దీనివల్ల డ్రైవర్లందరూ రోడ్లమీద కాకుండా, జైల్లో ఉండాల్సిందేనని, ఈ పాపంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు భాగస్వాములేనని తెలిపారు. తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేయనున్నామని తెలిపారు. ఆటో యూనియన్ నాయకుల లక్ష్మణ దొర అధ్యక్షతన జరిగిన సదస్సులో సిఐటియు నాయకులు ఎ.జగన్మోహన్, రెడ్డి శంకర్రావుచ, బి. రమణ, ఆటో యూనియన్ నాయకులు రామునాయుడు, శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

భారీగా తగ్గిన కేంద్ర నిధులు

- జనవరి లెక్కలు తేల్చిన పిఏజి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి



ఈ ఆర్థిక సంవత్సరంలో 10 నెలలు గడిచిపోయాయి. అయితే ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో సమకూరడం లేదు. దీంతో భారీగా అప్పులు చేయాల్సి వస్తోంది. ఆదాయానికి, వ్యయానికి మధ్య రూ. 78 వేల కోట్లకుపైగా అంతరం ఉండడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా జనవరి నెలవరకు ప్రధాన అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం విడుదల చేసిన గణాంకాలు ఖజానాకు ఇబ్బందికరంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా గణనీయంగా తగ్గిపోవడం ఖజానాకు భారంగా మారుతోంది.

ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 2,79,279 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని బడ్జెట్‌లో పొందుపరిచారు. అయితే జనవరి వరకు రూ. 2,10,242 కోట్లు మాత్రమే వచ్చింది. అందులో వాస్తవ ఆదాయంరూ. 1,32,018 కోట్లు మాత్రమే వచ్చినట్లు తేలింది. మిగిలిన రూ.78 వేల కోట్ల వరకు రుణాలుగా సేకరించి దానిని కూడా ఆదాయంగా చూపించడం వల్లనే మొత్తం ఆదాయం 2.10 లక్షల కోట్లకు చేరుకున్నట్టయింది. వాస్తవ ఆదాయంలో పన్నుల ద్వారా 1.01 లక్షల కోట్లు రాగా, పన్నేతర ఆదాయంగా 4,879 కోట్లు వచ్చింది.

గ్రాంట్లకు కత్తెరలు

కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు రాష్ట్రానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. అయితే ఈ ఏడాది మాత్రం కేంద్ర గ్రాంట్లకు భారీగా కోతలు పడినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఏడాది మొత్తానికి కేంద్రం నుంచి 46,835 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనా వేయగా, ఇప్పటివరకు కేవలం 26 వేల కోట్ల వరకు మాత్రమే వచ్చినట్లు తేలింది. అంటే దాదాపు 20 వేల కోట్ల వరకు కత్తెర పడినట్లు స్పష్టమవుతోంది.

రుణాలతోనే ఆర్థిక అవసరాలు

ఆదాయం తగ్గిపోవడం, కేంద్రం నుంచి నిధులు తగ్గిపోవడం, ఖర్చులు మాత్రం గణనీయంగా పెరిగిపోవడంతో రుణాలపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఇప్పటివరకు రూ. 78,223 కోట్ల రుణాలను తీసుకున్నట్లు పిఏజి అధికారులు వెల్లడించారు. ఇందులో బహిరంగ మార్కెట్ రుణాలే 90 శాతం ఉన్నట్లు తేలింది.

ఇలా రుణాలుగా తీసుకున్న మొత్తాన్నే ద్రవ్యలోటుగా ఖరారు చేసి లెక్కల్లో చూపించారు. వాస్తవానికి బడ్జెట్‌లో 54,857 కోట్లు లోటుగా ఉంటుందని ప్రతిపాదించగా, అది ఇప్పటికే 78 వేల కోట్లు దాటిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇక ఆదాయ లోటు కూడా 56,692 కోట్లకు చేరిపోయింది.

జనవరి వరకు ముఖ్యమైన ఆదాయ, వ్యయాల వివరాలు (రూ. కోట్లలో)

విభాగం	బడ్జెట్‌లో	జనవరి వరకు
మొత్తం ఆదాయం	2,79,279	2,10,241
పన్నుల ఆదాయం	1,02,651	1,01,189
పన్నేతర	15,400	4,878
కేంద్ర గ్రాంట్లు	46,835	25,951
రుణాల ద్వారా	73,005	78,223
మొత్తం ఖర్చు	2,79,279	2,10,242
రెవెన్యూ వ్యయం	2,28,541	1,88,710
పెట్టుబడి వ్యయం	31,061	20,942


నాలుగు కంపెనీల్లో 67వేల ఉద్యోగులపై వేటు



న్యూఢిల్లీ : భారత్‌లోని నాలుగు అతిపెద్ద టెక్ కంపెనీలు గడిచిన ఒక్క ఏడాదిలోనే 67,000 పైగా ఉద్యోగులను రోడ్డున పడేశాయని ఓ రిపోర్టులో వెల్లడయ్యింది. ఆర్థిక మందగమనం పేరుతో భారీ వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టడమే ఇందుకు కారణం. గడిచిన ఏడాదిలో ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో, టెక్ మహీంద్ర కంపెనీలు 67వేల పైగా ఉద్యోగులపై వేటు వేశాయని నౌక్రీ.కామ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. కాగా.. ఇన్ఫోసిస్‌లో 24,182 మంది, విప్రోలో 21,875 మంది, టిసిఎస్‌లో 10,818 మంది, టెక్ మహీంద్రలో 10,669 మంది చొప్పున ఉద్యోగాలు కోల్పోయారు. మరోవైపు కొత్త నియామకాల్లోనూ స్తబ్దత చోటు చేసుకుందని నౌక్రీ.కామ్ పేర్కొంది.

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

- విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకూడదు
- విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ
- టెన్త్, ఇంటర్, టెట్, డిఎస్‌సిలపై సమీక్ష



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

త్వరలో జరగనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్, టెట్, డిఎస్‌సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ అధికారులను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. విజయవాడలోని సమగ్రశిక్షా కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరీక్షల ఏర్పాట్లపై కలెక్టర్లు, పోలీస్, వైద్య, రెవెన్యూ, విద్యుత్, రవాణశాఖల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మార్చి అంతా పరీక్షలు జరగనున్నాయని, దాదాపు 20 లక్షల మంది వివిధ పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. మార్చి 1 ఒకటి నుంచి ఇంటర్మీడియట్, 18 నుంచి 26 వరకు పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. అధికారులు ఏర్పాట్లను ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు. సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కమిషనరు ఎస్ సురేష్‌కుమార్, ఇంటర్మీడియట్ కమిషనరు సౌరభ్ గౌర్ తదితరులు పాల్గొన్నారు.

ఛేంజ్ ఇంక్‌తో పాఠశాల విద్య ఒప్పందం

నిర్దిష్ట అభ్యసన వైకల్యం (స్పెసిఫిక్ లెర్నింగ్ డిజిబిలిటీ) కోసం ఛేంజ్ ఇంక్ సంస్థతో మంత్రి బొత్స సమక్షంలో పాఠశాల విద్యాశాఖ ఒప్పందం చేసుకుంది. మధ్యాహ్న భోజన పథకం డైరెక్టరు శోభిక ఎస్ఎస్, ఛేంజ్ ఇంక్ సంస్థ ప్రతినిధి పూర్ణిత నంబియార్ ఒప్పందాలపై సంతకాలు చేశారు. సిబిఎస్ఇ పదో తరగతి పాఠ్యప్రణాళిక కరదీపికలను మంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో వెయ్యి ప్రభుత్వ పాఠశాలల్లో సిబిఎస్ఇ సిలబస్ అమలవుతుందని చెప్పారు. సిబిఎస్ఇ నిబంధనల ప్రకారం రూపొందించిన పాఠ్యప్రణాళికలు ఉంటే బోధనలో నూతనత్వం సంతరించుకుంటుందని తెలిపారు. జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ పాఠశాల విద్య (ఎన్‌సిఎఫ్ఎస్ఇ)లో వివరించిన పాఠ్య లక్ష్యాలు, సామర్థ్యాలు, అభ్యాసన ఫలితాలను ప్రతిబింబించేలా ఉందన్నారు.

బిర్లా ఓపస్ రూ.10వేల కోట్ల ఆదాయ లక్ష్యం



హైదరాబాద్ : ఆదిత్య బిర్లా గ్రూప్ తమ కొత్త డెకరేటివ్ పెయింట్స్ బ్రాండ్ "బిర్లా ఓపస్" సేవలను ప్రారంభించి నట్లు ఆ సంస్థ ఛైర్మన్ కుమార్ మంగళం బిర్లా తెలిపారు. దీంతో వచ్చే మూడేళ్లలో రూ.10,000 కోట్ల ఆదాయాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బిర్లా ఓపస్ వ్యాపారాన్ని గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చూస్తుందని తెలిపారు. వచ్చే మార్చి మధ్య నుండి పంజాబ్, హర్యానా, తమిళనాడులో బిర్లా ఓపస్ ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని.. జులై నాటికి భారతదేశంలోని ప్రతి లక్ష జనాభా కలిగిన పట్టణాలకు విస్తరించనున్నామన్నారు.

భారత్ 10 ట్రిలియన్ డాలర్లకు చేరొచ్చు : డబ్ల్యుఇఎఫ్

న్యూఢిల్లీ : వచ్చే కొన్నేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ ఏకంగా 10 ట్రిలియన్ డాలర్లకు చేరవచ్చని ప్రపంచ ఆర్థిక ఫోరం (డబ్ల్యుఇఎఫ్) అధ్యక్షుడు బోర్గె బ్రెండే అంచనా వేశారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారొచ్చని పేర్కొన్నారు. భారత్‌కు విస్తృత అవకాశాలు, ఆశావాహ పరిస్థితులు ఉన్నాయన్నారు.

వచ్చే కొన్నేళ్ల పాటు 7 శాతం వృద్ధిని నమోదు చేయనుందని అంచనా వేశారు. దావోస్‌లో జరిగే డబ్ల్యుఇఎఫ్ సమావేశాలకు ప్రధాని మోడీకి ఎప్పటికీ అహ్వానం ఉంటుందన్నారు. డిజిటల్ రంగంలో భారత్ రాణిస్తోందన్నారు. చాలా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తల ప్రభావం నుంచి భారత్ దూరంగా ఉండగలిగిందన్నారు. ఇండియా ప్రస్తుతం మూడు ట్రిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో ఉంది.

నథింగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా రన్వీర్ సింగ్



న్యూఢిల్లీ : లండన్ అధారిత టెక్ బ్రాండ్ నథింగ్ భారత్‌లో తమ బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ నటుడు రన్వీర్ సింగ్‌ను నియమించుకున్నట్లు తెలిపింది. రన్వీర్ నథింగ్ స్మార్ట్ ఫోన్స్‌లో కీలకమైన పాత్ర పోషిస్తారని పేర్కొంది. నథింగ్ ఫోన్స్ కోసం డిజిటల్, ప్రింట్, టివిసి క్యాంపెయిన్లలో కనిపించనున్నారని తెలిపింది. భారత్‌లో తాము రోజురోజుకు విస్తరిస్తున్నామని నథింగ్ కో-ఫౌండర్ అకిస్ ఎవాంజిలిడిస్ తెలిపారు.

సంపాదకీయం

ఆలస్యంతో అన్యాయం!


దాదాపు ఇరవై ఎనిమిదేళ్ల నాడు తూర్పు గోదావరి జిల్లాలో పెత్తందారీతనం పేట్రేగిపోయి, శిరోముండనం అనే దారుణ అమానుష ఘట్టానికి దారి తీసింది. ఈ అకృత్యంలో బాధితులెవరో, బాధించినవారెవరో లోకానికి స్పష్టంగా తెలుసు. కానీ, ఇన్నేళ్లు గడిచినా నిందితులకు శిక్ష పడలేదు. బాధితులకు న్యాయం జరగలేదు. 1996 డిసెంబరు 29వ తేదీ రాత్రి ... రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలో నలుగురు దళిత యువకులను బంధించి, చిత్రహింసలకు గురి చేసి, అందులో ఇద్దరికి శిరోముండనం చేశారు. కనుబొమ్మలను గీయించారు. నానా దుర్భాషలాడి, తీవ్రంగా అవమానించారు. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగించిన ఈ కేసులో ప్రధాన సాక్షి కోటి రాజు బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. బాధితుల్లో ఒకరు, సాక్షుల్లో ఇంకొందరు గతంలోనే చనిపోయారు. నాడు యువకులుగా ఉన్నవాళ్లు ఇప్పుడు వృద్ధాప్య దశకు దగ్గరయ్యారు. కానీ, న్యాయం మాత్రం అందనంత దూరంలో ఉండిపోయింది!

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా నిందిత గణానికి నిరాటంకంగా అండదండలు అందటం ఈ కేసులో తీవ్ర జాప్యానికి ప్రధాన కారణం. అధికార యంత్రాంగాన్ని చేతిలో పెట్టుకొని, కేసును ఎన్ని విధాల నీరు గార్చగలరో అన్ని విధాలా నిర్వీర్యం చేశారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసును పక్కదోవ పట్టించటానికి– బాధితులు దళితులు కారని, క్రైస్తవులని నిందితుల తరఫు నుంచి దాఖలైన వ్యాజ్యంతో కేసు విచారణ ఏళ్ల తరబడి ఆగిపోయింది! బాధితులు అధికారులను కదిలించటానికి, తమ కులాన్ని నిరూపించుకోవటానికి దళిత, ప్రజాసంఘాలతో కలిసి పెద్ద పోరాటమే చేయాల్సి వచ్చింది. ఈలోగా ఈ కేసులో ప్రధాన ముద్దాయి నాలుగు పార్టీలు మారారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.


శిరోముండన అఘాయిత్యానికి ఏ శిక్షా పడకపోవడంతో అదే జిల్లాలో ఇంకొన్ని అకృత్యాలు అదే పద్ధతిలో కొనసాగాయి. ఒక రోడ్డు ప్రమాదంలో బాధితుడి పక్షాన నిలిచి మాట్లాడినందుకు సీతానగరం మండలం వెదుళ్లపల్లికి చెందిన వరప్రసాద్ అనే దళిత యువకుడికి సాక్షాత్తూ పోలీసు స్టేషన్లోనే శిరోముండనం చేశారు. మామిడిపళ్లు దొంగిలించాడనే నెపంతో రంగంపేటలో శ్రీను అనే యువకుడిని పెత్తందారులు తీవ్రంగా హింసించారు. పంచాయతీ కార్యాలయంలో ఫ్యానుకు ఉరితో అతడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. మూడేళ్ల క్రితం అధికార పార్టీ ఎమ్మెల్సీ కారు డ్రైవరు సుబ్రహ్మణ్యం మృతదేహంగా ఇంటికి డెలివరీ కావడం సంచలనం కలిగించింది. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాలుగా దళితులపై సాగిన అనేక దాడుల్లో, దారుణాల్లో బాధితులకు న్యాయం దొరక్కుండానే కాలం గడిచిపోతోంది. విచారణ ఆలస్యం చేసీ చేసి, సాక్ష్యాలన్నిటినీ చెదరగొట్టాక నిందితులను నిర్దోషులుగా ప్రకటించిన సందర్భాలూ ఉన్నాయి.

'న్యాయం ఆలస్యమైతే అన్యాయం జరిగినట్టే' అని ప్రపంచం అంతటా ఆధునిక సమాజం ఘంటాపథంగా ఉద్ఘోషిస్తుంది. ఎందుకంటే– న్యాయం జరగటంలో జాప్యం ఎదురైతే బాధితులు మరింత బాధితులవుతారు. బాధితులం అన్న భావన సమూహ జీవనంలోంచి వారిని మానసికంగా వేరు చేస్తుంది. తమకు తోటి సమాజం నుంచి సంపూర్ణ సంఘీభావం పొందిన సహానుభూతి సత్వర న్యాయం లభించటంతోనే సాధ్యమవుతుంది. కానీ, చాలా సందర్భాల్లో మన న్యాయస్థానాల్లో జరుగుతున్న అసాధారణ జాప్యం తీవ్రమైన ఆవేదననే మిగుల్చుతోంది. అన్యాయానికి గురైన వారు అదే క్షోభను, అదే బాధను ఏళ్ల తరబడి నిస్సహాయంగా మోయాల్సి వస్తోంది. దేశంలో ఏటా షెడ్యూల్డు కులాలపై దాడులూ, దారుణాలకు సంబంధించి సుమారు 2 లక్షల కేసులూ, షెడ్యూల్డు ట్రైబ్‌కి సంబంధించి 25 వేల కేసులూ విచారణకు వస్తే, అందులో 10 శాతానికి మించి తీర్పులు వెలువడడం లేదు. మిగతా అన్నీ పెండింగు అరల్లో పేరుకుపోతున్నాయి. ఏళ్లకు ఏళ్లు ఇదే ధోరణి కొనసాగి, లక్షలాది మంది బాధితులూ న్యాయస్థానాల ముంగిట బాధితులుగానే మిగిలిపోతున్నారు. ఈ అసాధారణ జాప్యాన్ని, కేసుల్లో అధికార పెత్తందారీ పార్టీల ప్రభావాన్ని నివారించి, బాధితులకు సత్వర న్యాయం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మహనీయుల మాట



విజయం కోసం ప్రయత్నించడమే జీవితం కాకూడదు.
విలువల కోసం జీవించడమే లక్ష్యం కావాలి.
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్,
ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త.



విమర్శ

వైఫల్యాల మోడీ పదేళ్ల పాలన



వి. రాంభూపాల్

నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి దాదాపు పదేళ్ళు పూర్తవుతున్నాయి. మరోసారి తనకే అధికారమని, ప్రపంచమంతా మనవైపే చూస్తుందని ఆయన ప్రకటించుకుంటున్నారు. ఏ ప్రయోజనాల కోసం ఎవరు ఏం మాట్లాడినా ఈ పదేళ్ళల్లో జరిగింది, జరుగుతున్నది ఏమిటో విజ్ఞత వున్న ప్రతి ఒక్కరికీ అర్థమయింది. అత్యధికమంది ప్రజలు ఎదుర్కొంటున్న ఆకలి, నిరుద్యోగం, దారిద్ర్యం, పన్నుల భారం, సామాజిక స్థితి గురించి వివిధ నివేదికలు వెలుగులోకి తెస్తూనే ఉన్నాయి. తాజాగా 'ఫ్యాన్' ఇండియా (ఫైనాన్షియల్ అకౌంటబులిటీ నెట్‌వర్క్ ఇండియా) బ్లాక్ పేపర్ పేరుతో నరేంద్ర మోడీ పాలనా వైఫల్యాలను విడుదల చేసింది.

అదుపులేని నిరుద్యోగం

మోడీ అధికారంలోకి వచ్చే ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ లెక్కన ఈ పదేళ్ళలో దేశ యువతకు 20 కోట్ల ఉద్యోగాలు వచ్చి వుండాలి. అలాగే తయారీ రంగంలో పది కోట్ల మందికి ఉపాధి కలిపించి దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఈ రంగం వాటాను 17 శాతం నుండి 25 శాతానికి పెంచుతామన్నారు. ఉపాధి రంగంలో మహిళా కార్మికుల భాగస్వామ్యాన్ని పెంచి వారిని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధిలోకి తెస్తామన్నారు. కాని జరిగింది ఏమిటి? సిఎంఐఇ (సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామి) రిపోర్టు ప్రకారం గత ఐదు సంవత్సరాలుగా దేశ శ్రామికుల సంఖ్య 40 కోట్ల దగ్గరే నిలిచిపోయింది. 2012లో నిరుద్యోగుల సంఖ్య కోటి. 2018 నాటికి మూడు రెట్లు పెరిగి మూడు కోట్లకు, 2023 అక్టోబర్ నాటికి 4.20 కోట్లకు చేరింది. ఇండియా స్కిల్స్ రిపోర్టు ప్రకారం దేశంలోని నూతన గ్రాడ్యుయేట్లలో (25 సంవత్సరాలలోపు ఉన్నవారిలో) దాదాపు సగం మంది నిరుద్యోగులుగా వున్నారు.

తయారీ రంగంలో 2012లో 12.8 శాతం మంది ఉపాధి పొందుతుండగా 2018 నాటికి 11.5 శాతానికి పడిపోయి, మోడీ లెక్కల మ్యాజిక్ చేసినా ఇప్పటికీ 12.8 శాతాన్ని దాటలేకపోయింది. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు 25 శాతానికి పెంచుతామన్న మోడీ హామీ ఒట్టిమాటేనని రుజువైంది. వ్యవసాయంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో 1983లో 61 శాతం మంది పురుషులు ఉపాధి పొందుతుండగా 2021 నాటికి అది 37 శాతానికి, మహిళలు 75.5 శాతం నుండి 59 శాతానికి పడిపోయింది. మరో విషాదం కోవిడ్ కాలం. 2020 ఏప్రిల్ నుండి 2023 జూన్ మధ్య ఆరు కోట్ల మంది వలస కార్మికులు తిరిగి గ్రామీణ ప్రాంతాలకు చేరారు. మొత్తంగా 46 శాతం మంది ఆధారపడిన వ్యవసాయరంగం దేశ స్థూల ఉత్పత్తికి అందిస్తున్న వాటా కేవలం 15 శాతం మాత్రమే, ఇది వ్యవసాయ సంక్షోభ తీవ్రతకు నిదర్శనం. మోడీ పాలనా కాలంలో నిర్మాణ రంగం, వ్యవసాయ రంగాల్లో 10.5 నుండి 12 శాతం వేతనాలు పెరగగా, నిత్యావసర సరుకుల ధరలు మాత్రం 2021 ఏప్రిల్ 2023 మార్చి మధ్య 22 శాతం పెరిగాయి. అంటే ఈ కాలంలో గతంలో పొందుతున్న వేతనాల్లో పది శాతం నిజవేతనాలు తగ్గాయి.

తీవ్ర సంక్షోభంలో వ్యవసాయం

2016 ఫిబ్రవరి 28న ప్రధాని నరేంద్ర మోడీ బడ్జెట్‌పై పార్లమెంట్‌లో మాట్లాడుతూ 2022 నాటికి (అప్పటికి దేశ స్వాతంత్ర్యానికి 75 సంవత్సరాలు పూర్తవుతుంది) 'రైతుల ఆదాయాన్ని రెండింతలు' (డబ్లింగ్ ఫార్మర్స్ ఇన్‌కమ్) చేస్తానన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారస్సుల కంటే మరింత మెరుగ్గా రైతులను ఆదుకుంటామన్నారు. అశోక్ ధాల్వాయ్ కమిటీ వేశారు. 2016 నాటికి రైతులకు నెలకు అందుతున్న ఆదాయం రూ.8,058 నుండి 2022 నాటికి రూ. 22,610కు పెరిగేటట్లు ప్రతి సంవత్సరం రైతుల ఆదాయాన్ని 10.4 శాతం పెంచుతామని హామీ ఇచ్చారు. వివిధ కారణాలతో పంటలు నష్టపోతున్న రైతులను లాభదాయకమైన ఇన్సూరెన్స్ విధానం తెస్తామన్నారు. ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేసి పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు.

వ్యవసాయ కుటుంబాల సర్వే వివరాలను 2021 తర్వాత మోడీ ప్రభుత్వం ప్రకటించడం మానేసింది. 2021 సర్వే నివేదిక ఆధారంగా రైతు కుటుంబాలకు నెలకు అందుతున్న ఆదాయం రూ.10,218 మాత్రమే. 2022 నాటికి రూ.22,610 ఆదాయం పెంచుతామన్న మాటేమిటి? మోడీ పాలించిన 2014-2022 మధ్య నేషనల్ క్రైమ్ రిపోర్టు ప్రకారం 1,00,474 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అంటే గత తొమ్మిది సంవత్సరాల్లో ప్రతి రోజు 30 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. బిజెపి పాలనా కాలంలో పంటల పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం, గిట్టుబాటు ధరలు అందకపోవడం, బ్యాంకుల రుణపరపతి పెద్ద ఎత్తున తగ్గిపోవడం ప్రధాన కారణాలు. రైతు వ్యవసాయాన్ని కార్పొరేట్ వ్యవసాయంగా మార్చాలన్నది బిజెపి లక్ష్యం. వ్యవసాయాన్ని కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా రైతులు పోరు బాట పట్టారు. అందులో భాగంగా ఢిల్లీ పరిసరాల్లో గతంలో, ఇప్పుడు రైతులు సమరశీలంగా ఉద్యమిస్తున్నారు. అన్నదాతలను పరాయి పాలకుల కంటే ఘోరంగా మోడీ పాలన అణచివేస్తున్నది.

ప్రజలపై భారాలు – సంపన్నులకు వరాలు

విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని బయటకు తెచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తానని పదేళ్ళ క్రితం మోడీ దేశ ప్రజలకు హామీ ఇచ్చారు. పన్నులు పెరగవని, మధ్యతరగతి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్రాల్లో వసూలు అవుతున్న పన్నుల్లో 50 శాతం రాష్ట్రాలకు ఇవ్వాలని 2013 అక్టోబర్ నెలలో గుజరాత్‌లో జరిగిన 14వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. జిఎస్‌టి విధానం వల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను అమలై పన్నుల భారం పెరగదన్నారు.

అదానీ ప్రత్యేక విమానంలో మోడీ ఢిల్లీకి వెళ్ళి ప్రధానమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే సంపదపై పన్నును రద్దు చేశారు. 2012-13 నాటికి 119 రకాల సరుకులపై పన్నుల విధానం వుండగా మోడీ పాలనా కాలంలో పన్నులు లేని సరుకులు చివరకు శ్మశానాల్లోని కట్టెలపై, చిన్న పిల్లలు వాడే పెన్సిళ్ల మీద కూడా పన్నుల భారం వేశారు. మరోవైపు సంపన్నుల కోసం 2014-15 కస్టమ్స్ డ్యూటీ పన్ను (విదేశాల నుండి దిగుమతి చేసుకునే సరుకులపై వేసే పన్ను) 15.1 శాతం నుండి 6 శాతానికి, కార్పొరేట్ పన్ను 34.5 శాతం నుండి 27.2 శాతానికి తగ్గించారు. మధ్యతరగతి ఉద్యోగులు, వ్యాపారులు చెల్లించే ఆదాయ పన్నును మాత్రం 20.8 శాతం నుండి 30.2 శాతానికి పెంచారు. రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటాలు ఇవ్వకుండా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోడీ పెత్తందారీ పాలన సాగిస్తున్నారు.

బడా సంపన్నులు బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లించకుండా ఎగవేసేదానికి ముద్దు పేరు 'నిరర్థక ఆస్తులు' (నాన్ పెర్ఫార్మింగ్ ఎసెట్స్). మోడీ పదేళ్ళ పాలనలో ఈ నిర్థరక ఆస్తుల విలువ రూ.54 లక్షల కోట్లకు పెరగడాన్ని బట్టి ఈ ప్రభుత్వానికి కార్పొరేట్ శక్తులతో ఎంత బలమైన సంబంధాలు ఉన్నాయో తెలుస్తుంది. దీనివల్ల జాతీయ ప్రభుత్వ బ్యాంకులను దివాళా తీయించి మూతవేయడం లేదా విలీనం లేదా ప్రైవేటీకరించడం జరిగింది. కార్పొరేట్ దిగ్గజాలకు 2014 నుండి 2023 వరకు అన్ని బ్యాంకులు కలిపి రూ. 15.23 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసాయి. ఉద్దేశ్యపూర్వకంగా 50 మంది సంపన్నులు రూ. 87 వేల కోట్ల సొమ్మును బ్యాంకులకు ఎగ్గొట్టారు.


ఈ మొత్తంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఆధారపడిన కోట్ల మందికి రెండు సంవత్సరాలు పనులు కల్పించవచ్చు. 2018లో (రెండవసారి మోడీ అధికారంలోకి వచ్చేందుకు కొద్ది ముందుగా) విజయ్ మాల్య, నీరవ్ మోడీ లాంటి పదిమంది రూ.40 వేల కోట్ల దేశ సంపదను లూటీ చేసి విదేశాల్లో దర్జాగా జల్సా చేస్తున్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్థులను అపర కుబేరులకు అతి చౌకగా మోడీ ప్రభుత్వం అప్పగించింది. ఉదా: 26,700 కి.మీటర్ల జాతీయ రహదారి (మొత్తం దేశంలోని జాతీయ రహదారుల్లో ఇది 22 శాతం)ని చౌకగా ప్రైవేటీకరిస్తున్నారు. ఈ నేషనల్ రోడ్డు వాస్తవ విలువ ఎనిమిది లక్షల కోట్లకు పైగా ఉండగా రూ.1.6 లక్షల కోట్ల అంచనాతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఇదే పద్ధతుల్లో రైల్వేలో 25 శాతం, రోడ్లలో 27 శాతాన్ని ప్రైవేటీకరించాలని నిర్ణయించింది. ఇప్పటికే బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి లను దివాళా తీయించారు. ఈ విధానాలను దేశభక్తి చాటున అమలు చేస్తూ దేశభద్రతకు తీరని ప్రమాదాన్ని తెస్తున్నారు.

తీవ్రమవుతున్న సామాజిక వివక్ష

మైనారిటీ మతస్థులపై ఆటవిక బుల్డోజర్ న్యాయాన్ని మోడీ, ఆయన శిష్య బృందం అమలు చేస్తున్నది. గో సంరక్షణ పేరుతో జరిగిన 66 హింసాత్మక సంఘటనల్లో 64 ముస్లింలను లక్ష్యంగా చేసుకుని జరిగాయి. ఇందులో 53 శాతం సంఘటనలు బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే జరిగాయి. దేవాలయాల పేరుతో మైనారిటీ మతస్థుల ప్రార్థనా మందిరాలపై దాడులు పెరిగాయి. అయోధ్యలో రామమందిర విగ్రహ ప్రతిష్ట, పార్లమెంట్ భవనం ప్రారంభం రాజుల కాలం నాటి ఆచారాలతో, మనుధర్మ భావజాలంతో జరిగాయి. 'బేటీ బచావో' అని చెప్పే ప్రధానమంత్రి ఏలుబడిలో లింగ వివక్ష తీవ్రంగా పాటిస్తున్న 156 దేశాల్లో మన దేశం 140వ స్థానం. అంటే మనకంటే కేవలం 16 దేశాలే కింద ఉన్నాయి. భరతమాత జపం చేస్తున్న బిజెపి పాలనలో ప్రపంచంలో మహిళలపై జరుగుతున్న హింసలో మన దేశానిదే అగ్రస్థానం కావడం సిగ్గుచేటు. దళితులపై కుల వివక్ష దాడులు, హింస పెరిగాయి. ఉత్తరప్రదేశ్‌లో 25.82, రాజస్థాన్‌లో 14.7, మధ్యప్రదేశ్‌లో 14.1 శాతం పెరిగాయి.

అన్ని రంగాల్లో విఫలమైన మోడీ ప్రభుత్వం మరోసారి రావడమంటే...దేశం మరింతగా వెనక్కు వెళ్లడమే. వ్యక్తిగతమైన మత విశ్వాసాలను, మత ఘర్షణలవైపు మళ్ళిస్తున్న మోడీని గద్దె దించకుండా ప్రజల మధ్య ఐక్యతను కాపాడుకోలేం. లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్ముతుంటే ఉపాధి, సామాజిక న్యాయం ఎలా అమలవుతుంది? వినాశకర బిజెపిని, అందుకు మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించడమే నిజమైన దేశభక్తుల నేటి కర్తవ్యం.

(వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)



మైనారిటీ మతస్థులపై ఆటవిక బుల్డోజర్ న్యాయాన్ని మోడీ, ఆయన శిష్య బృందం అమలు చేస్తున్నది. గో సంరక్షణ పేరుతో జరిగిన 66 హింసాత్మక సంఘటనల్లో 64 ముస్లింలను లక్ష్యంగా చేసుకుని జరిగాయి. ఇందులో 53 శాతం సంఘటనలు బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే జరిగాయి. దేవాలయాల పేరుతో మైనారిటీ మతస్థుల ప్రార్థనా మందిరాలపై దాడులు పెరిగాయి. అయోధ్యలో రామమందిర విగ్రహ ప్రతిష్ట, పార్లమెంట్ భవనం ప్రారంభం రాజుల కాలం నాటి ఆచారాలతో, మనుధర్మ భావజాలంతో జరిగాయి. 'బేటీ బచావో' అని చెప్పే ప్రధానమంత్రి ఏలుబడిలో లింగ వివక్ష తీవ్రంగా పాటిస్తున్న 156 దేశాల్లో మన దేశం 140వ స్థానం. అంటే మనకంటే కేవలం 16 దేశాలే కింద ఉన్నాయి.

కామన్ సెన్స్

స్థాయి హోదాతో రాదు



డా॥ దేవరాజు మహారాజు

మూర్ఖుడి దృష్టి ధర్మం మీద ఉంటుంది. తెలివిగలవాడి దృష్టి జ్ఞానం మీద ఉంటుంది.

మృత్యు వ్యాపారి, డైనమైట్ కింగ్ మరణించాడు అనే వార్త–దాని కింద తన ఫొటో చూసి ఒక వ్యక్తి కంగుతిన్నాడు. ఆ ఫోటో తనదే. కింద పేరు కూడా తనదే–ఆల్‌ఫ్రెడ్ నోబెల్.

ఆ రోజు ఆ పత్రిక ఆఫీసులో ఏదో పొరపాటు జరిగి ఉంటుంది. 'శ్రద్ధాంజలి'–శీర్షిక కింద ఎవరి గురించో రాయబోయి తన గురించి రాశారు. విషయం పూర్తిగా తెలుసుకోకుండా, తొందరపడి వేశారు. సరే, మరునాడు సవరణ ప్రచురిస్తారు. అది మామూలే. అయితే విషయం అది కాదు. జనం దృష్టిలో తను హంతకుడిగా, మారణహోమాలు జరిపించేవాడిగా ఉన్నానన్న మాట!

'తనను 'మృత్యు వ్యాపారి' అన్నారంటే, అందుకు కారణం తను డైనమైట్‌ను కనుక్కోవడమే కదా? ఇక నుంచి తను ప్రపంచ శాంతి కోసం తప్పక కృషి చేయాల్సిందే–అనుకుని ఒక దృఢ నిశ్చయానికి వచ్చాడు. ఆయనే శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్! తన ఆస్తినంతా ఒక ట్రస్ట్‌కు రాసిచ్చాడు. మానవత్వాన్ని నిలపడానికి, మహోన్నతమైన సేవలు అందించే ప్రపంచ పౌరులకు తన పేరుతో ప్రతియేటా 'నోబెల్ పురస్కారాలు' అందించాలని ఆ ట్రస్ట్‌ను ఆదేశించాడు. అప్పటి నుండి శాంతి స్థాపనకు సంబంధించి. వైద్య–విజ్ఞాన రంగాలలో నోబెల్ పురస్కారాలు ప్రకటించబడుతూ ఉన్నాయి. మానవాళి అభ్యున్నతి కోసం, సమాజ పురోగతి కోసం ఇలాంటి నిర్ణయాలు ఎంతమంది తీసుకోగలరూ? శాస్త్రవేత్తగా ఆయన అందుకున్న స్థాయి గొప్పది. కానీ, మానవీయ విలువల్ని నిలుపడానికి తీసుకున్న నిర్ణయంతో ఆయన స్థాయి అనూహ్యంగా ఎన్నో రెట్లు పెరిగిపోయింది కదా? అందుకే చెప్పేది–స్థాయి అనేది కేవలం హోదాతోనే రాదు. తీసుకున్న నిర్ణయాలతో కూడా వస్తుంది!

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ తన సాపేక్ష సిద్ధాంతం గురించి అనేక విశ్వవిద్యాలయాల్లో ఉపన్యసించేవాడు. అతనితో పాటు అతని కారు డ్రైవరు కూడా ఆడిటోరియంలోకి వెళ్ళి వెనక సీట్లో కూర్చునేవాడు. అయితే ఎప్పుడూ ఐన్‌స్టీన్ ఉపన్యాసం శ్రద్ధగా వినేవాడు. మంచి గ్రహణ శక్తి గల డ్రైవర్ హ్యారీ ఒక సారి ఐన్‌స్టీన్‌తో సరదాగా ఇలా అన్నాడు.

"ప్రొఫెసర్ సర్! నాకు మీ ఉపన్యాసం అంతా కంఠతా వచ్చేసింది అవకాశం ఇస్తే పొల్లు పోకుండా మీకు అంతా అప్పజెపుతా!"


"అవునా? అయితే వచ్చే వారం నువ్వే మాట్లాడుదువుగానీ–మనం వచ్చేవారం డార్ట్ మౌత్ అనే చోటికి వెళ్లాల్సి ఉంది. అక్కడి వాళ్లు నన్ను చూడలేదు కాబట్టి గుర్తుపట్టరు. అక్కడ నువ్వే నా బదులు మాట్లాడు. నేను వెళ్ళి వెనక సీట్లో కూర్చుని వింటాను" అని పెద్దగా నవ్వుతూ అన్నాడు ఐన్‌స్టీన్. ఊరికే అనడం కాదు, దాన్నే నిజం చేశాడు. డ్రైవర్ హ్యారీ వెళ్ళి ఐన్‌స్టీన్ ఉపన్యాసాన్ని తు.చ. తప్పకుండా సభికులకు అప్పజెప్పాడు. వెనక కూర్చుని విన్న ఐన్‌స్టీన్ డ్రైవర్ జ్ఞాపక శక్తికి అబ్బుర పడ్డాడు. ఇంతలో ఒక ప్రమాదం జరిగింది. సభికుల్లోంచి ఒక ప్రొఫెసర్ గారు లేచి, ఒక కఠినమైన ప్రశ్న అడిగాడు. డ్రైవర్ హ్యారీ దానికి సమాధానం చెప్పలేదు. అలాగని తను ఎవరన్నది చెప్పుకోనూ లేదు. అందుకే తన తెలివిని ప్రదర్శించాడు. ఐన్‌స్టీన్ స్థాయి ఎక్కడా తగ్గకుండా సమయస్ఫూర్తితో ఇలా అన్నాడు. "ఇంత చిన్న ప్రశ్నకు నేను సమాధానం చెప్పాలా? దీనికి నా డ్రైవర్ వచ్చి చెపుతాడు ఒక్క నిమిషం ఆగండి!" – అంటూ వెనక్కి చూడకుండా – వెనక వరుసలో కూర్చున్న ఐన్‌స్టీన్ దగ్గరికి వెళ్ళాడు. ఐన్‌స్టీన్ గబుక్కున వెళ్ళి ఆ ప్రశ్నకు సామాధానం చెప్పాడు.

ఈ సంఘటనలో అంత పెద్ద శాస్త్రవేత్త అయి ఉండి కూడా ఒక చిన్న ఉద్యోగి డ్రైవర్ ప్రతిభకు కూడా అవకాశం కల్పించాడు ఐన్‌స్టీన్. ఒక రకంగా ప్రోత్సహించాడు. వేరే వాళ్ళయితే "నీకేం తెలుసురా? నోరు మూసుకుని కూర్చో"–అని అనేవారు. ఇక్కడ డ్రైవర్ సమయస్ఫూర్తి అభినందించదగింది. దాన్ని సరదాగా మన్నించిన ఐన్‌స్టీన్ హుందాతనం – ఎంత గొప్పదీ?

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జీవితంలో కూడా హుందాగా వ్యవహరించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. తప్పు చేసిన వారిని మెత్తగా మందలించి, వారిని సరైన దారిలో పెట్టడం ఆయనకు చేతనయ్యేది. దేశ ప్రధానిగా ఒక స్థాయికి చేరడం ఒక ఎత్తయితే, మానవవాదిగా అందుకు ఎన్నో రెట్లు ఎదిగి ప్రవర్తించడం ఆయన జీవితంలో చూస్తాం. నైతికంగా దిగజారి ఉన్నత పదవులు అలంకరించిన వారి గురించి ఏం మాట్లాడతాం? సమకాలీనంలో అలాంటి వారిని ఈ దేశ ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. అందుకే గతానికీ, వర్తమానానికీ పోల్చి చూసుకుంటున్నారు.

"జవహర్‌లాల్ నెహ్రూ పట్ల పార్టీలో ఆరాధనా భావం పెరిగిపోతూ ఉంది. దీన్ని అరికట్టకపోతే ఆయన మరో సీజర్‌లా తయారయ్యే అవకాశం ఉంది. ఇది పార్టీ మనుగడకు ఎంత మాత్రం సరైనది కాదు" – చాణక్య.

కలకత్తా నుండి వెలువడే ఒక పత్రికలో కలం పేరుతో నెహ్రూ తన మీద తనే విమర్శనాస్త్రాలు సంధించుకునే వాడు. నెహ్రూ అంటే గిట్టని వారెవరో రాస్తున్నారని అందరూ అనుకునేవారు 'చాణక్య'–అనేది ఆయన కలం పేరని ఎవరికీ తెలిసేది కాదు. ఈ రోజుల్లో ఇలాంటి వారున్నారా? చదవడం, రాయడం వచ్చిన వారు అధికారంలో ఉండడమనేది గతంలో.



అది అక్టోబరు2, 1957. ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ఒక కార్యక్రమం జరుగుతుండగా షార్ట్ సర్క్యూట్ వల్ల షామియానా అంటుకుని మండిపోతోంది. హరీష్ చంద్ర అనే కుర్రాడు కార్యక్రమంలో ఉన్న పండిట్ నెహ్రూని చేయిపట్టుకుని బయటికి తీసుకెళ్ళాడు. తర్వాత 20 అడుగుల స్తంభం ఎక్కి జేబులోంచి కత్తి తీసి షామియానా గుడ్డను కత్తిరించాడు. ఆ విధంగా వందలాది జనాన్ని ప్రమాదంలోంచి కాపాడాడు. ఈ ప్రయత్నంలో బాలుడు హరీష్ చంద్ర చేతులు కాలిపొయ్యాయి. ఇదంతా చూసిన నెహ్రూ చలించిపోయారు. సాహస బాలల అవార్డు నెలకొల్పారు. తొలిసారి తొలి అవార్డు ఆయనే హరీష్‌చంద్రకు అందించారు. అప్పటి నుండి 16 సంవత్సరాల లోపు ఉన్న 25 మంది సాహస బాలలకు ప్రతి సంవత్సరం ఈ అవార్డు అందిస్తున్నారు. తొలి భారత ప్రధానిని రక్షించిన ఆ హరీష్‌చంద్ర 75 ఏళ్ల వయసులో అజ్ఞాత జీవితం గడిపాడని నవంబర్ 2023లో ఒక వార్త బయటికొచ్చింది. అది మళ్లీ వేరే విషయం.

"సమయానికి కొలమానం సంవత్సరాలు గడిచిపోవడం కాదు. ఆ కాలంలో మనం ఏం చేశాం? ఎలా ఉన్నాం? ఏం సాధించాం? అన్నది ముఖ్యం!" అని అన్నాడు జవహర్‌లాల్ నెహ్రూ.

ఒకసారి నెహ్రూజీ పాల్గొన్న డిన్నర్‌లో ఒక సంఘటన జరిగింది. విలాసవంతమైన ధనవంతులు పాల్గొన్న ఆ పార్టీలో అన్నీ వెండి పాత్రలు, వెండి స్పూన్‌లు వాడారు. వెండి స్పూన్‌లు చూసేసరికి నెహ్రూ బృందంలో ఒకడికి ఆశ పుట్టింది. ఒక స్పూన్ మెల్లగా కోటు జేబులో వేసుకున్నాడు. అది నెహ్రూజీ కంటపడింది. అయితే అందరి ముందూ చెప్పలేదు. 'ఏదో రకంగా ఆ విషయం బయటపడితే పోయేది వాడి పరువు కాదు తన పరువు'–అనుకుని ఆ ప్రమాదాన్ని తప్పించడం ఎలాగా అని ఆలోచించాడు. వెంటనే ఒక ప్రకటన చేశాడు.

"లేడీస్ అండ్ జంటిల్‌మెన్! నేనొక మేజిక్ చేస్తా చూడండి. నా కోటు జేబులో స్పూన్ వేసుకుని మా వాడి కోటు జేబులోంచి తీస్తాను"– అన్నాడు. అందరూ ఆశ్చర్యంగా ఆయన వైపు చూశారు. నెహ్రూ అంతటి వాడు మేజిక్ చేస్తానంటే ఎందుకు చూడరూ? ఒక స్పూన్ అందరికీ చూపించి, తన కోటు జేబులో వేసుకున్నాడు. రెండుసార్లు చప్పట్లు చరిచి ఓ నాలుగుసార్లు చిటికెలు వేశాడు. ఏదో మేజిక్ అయిపోయినట్లు – "యువర్ అటెన్షన్ ప్లీజ్! చూడండి – స్పూన్ మావాడు తన కోటు జేబులోంచి తీస్తాడు"–అన్నాడు. అవతల వాడికి మరో మార్గంలేదు, కోటు జేబులోంచి స్పూన్ తీసి, అందరికీ చూపుతూ టేబుల్ మీద పెట్టాడు. అంతే–అందరూ ఒహోహో–ఎలా సాధ్యం? అని ఆశ్చర్యపోతూ ఉంటే– "ఆగండాగండి! మేజిక్ ఇంకా అయిపోలేదు. అదే స్పూన్‌కు రెప్లికా సృష్టించాను. అది ఇప్పుడు మీ ముందు పెడతాను–" అని తన కోటు జేబులోని స్పూన్ కూడా తీసి అందరికీ చూపుతూ టేబుల్ మీద పెట్టాడు. గొప్ప రాజకీయ దురంధరుడిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జవహర్‌లాల్ నెహ్రూ గొప్ప మెజీషియన్ కూడానా? అని అందరూ ఆశ్చర్యపోయారు. హాలు చప్పట్లతో మారు మోగిపోయింది. ఇందులో తప్పుచేసిన వాణ్ణి తెలివిగా బయట పడేయడం జరిగింది. హుందాగా మందలించడం కూడా జరిగింది. విజ్ఞత, వివేకం ఉన్న వారికే అది సాధ్యం!

మన బాల నరేంద్ర జీవితంలో కూడా అద్భుతమైన సంఘటనలు జరిగాయి. ఒకసారి గ్రౌండ్‌లో ఆడుకుంటున్నపుడు బాల నరేంద్ర ఫ్రెండ్ ఒక ప్రశ్న అడిగాడు.

"గాంధీజీ కొడుకు పేరేమిట్రా? నీకు తెలుసా?" అని అడిగాడు. తెలియదని చెప్పడం బాల నరేంద్ర ఇంటావంటా లేదుకదా? దీర్ఘంగా ఆలోచించి– "దినేషన్" అని చెప్పాడు.

"కాదనుకుంటారా? ఆ పేరు ఎప్పుడూ విన్లేదు"–అన్నాడు ఫ్రెండు.

"నీ ముఖం! నీకేం తెలుసూ? ఫాదర్ ఆఫ్ దినేషన్– అని ఎప్పుడూ విన్లేదా? అని సీరియస్‌గా ముఖం పెట్టాడు బాల నరేంద్ర. ఆ ఫ్రెండుగాడు తల బాదుకుని 'ఒరేయ్! అది ఫాదర్ ఆఫ్ ద నేషన్ రా! దినేషన్ కాదు. అది ఆయన బిరుదు" అన్నాడు. ...పకపకా నవ్వుతూ– "అన్నింటికీ అలా తప్పులు వెతకకు మిత్రా! నేను పెరిగి పెద్దవాడినయ్యాక నీ అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తారా–" అని బతిమిలాడుకున్నాడు బాల నరేంద్ర!

(వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్– మెల్బోర్న్ నుంచి)

'తనను 'మృత్యు వ్యాపారి' అన్నారంటే, అందుకు కారణం తను డైనమైట్‌ను కనుక్కోవడమే కదా? ఇక నుంచి ప్రపంచ శాంతి కోసం తప్పక కృషి చేయాల్సిందే- అనుకుని ఒక దృఢ నిశ్చయానికి వచ్చాడు. ఆయనే శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్! తన ఆస్తినంతా ఒక ట్రస్ట్‌కు రాసిచ్చాడు. మానవత్వాన్ని నిలపడానికి, మహోన్నతమైన సేవలు అందించే ప్రపంచ పౌరులకు తన పేరుతో ప్రతియేటా 'నోబెల్ పురస్కారాలు' అందించాలని ఆ ట్రస్ట్‌ను ఆదేశించాడు. అప్పటి నుండి శాంతి స్థాపనకు సంబంధించి. వైద్య-విజ్ఞాన రంగాలలో నోబెల్ పురస్కారాలు ప్రకటించబడుతూ ఉన్నాయి. మానవాళి అభ్యున్నతి కోసం, సమాజ పురోగతి కోసం ఇలాంటి నిర్ణయాలు ఎంతమంది తీసుకోగలరూ? శాస్త్రవేత్తగా ఆయన అందుకున్న స్థాయి గొప్పది. కానీ, మానవీయ విలువల్ని నిలుపడానికి తీసుకున్న నిర్ణయంతో ఆయన స్థాయి అనూహ్యంగా ఎన్నో రెట్లు పెరిగిపోయింది కదా? అందుకే చెప్పేది-స్థాయి అనేది కేవలం హోదాతోనే రాదు. తీసుకున్న నిర్ణయాలతో కూడా వస్తుంది!

కవిత్వం

నాగలి నవ్వింది

ధర పలకని బియ్యపు గింజ
ఉడికిపోతూ నలిగిపోతుంటే
కొన్ని వెక్కిరింతలు
కడుపు మాడ్చుకుంటూ
కూర్చున్నాయి
నాగలి నవ్వుకుంది.
గిట్టుబాటు సర్దుబాటైనాక
పిప్పి గింజలన్నీ ఏకమై
కొన ఊపిరితో సంచుల్లో
దూరినాక
పంట రాశిపై మన్ను చల్లిన తీరు
నష్టపోయి నీళ్ళు నములుతుంటే
నాగలి ఎగిరి గంతేసింది.
కర్షకుని స్వేచ్ఛ
మట్టిలో కలిసిపోతూ కరిగిపోతూ
ప్రశ్నించే తత్వంపై వేటు
పడుతుంటే
అలిగి వెళ్ళిన పనిముట్లు సాక్షిగా
సంతలో చింత తిష్ట వేసి
కూర్చుంది
పోటు పొడిచే నాగలికి
వెన్నుపోటు పొడిస్తే
ఊరకుంటుందా
తిరగబడి తరమబట్టింది.
సామరస్యంతో మట్టి మనిషి
సవినయంగా వెళుతుంటే
చేతగానితనం లెక్కన కళ్ళెర్ర చేశాక
రైతుల ఐక్యత ఏకంగా
ఎర్రమట్టినే వెదజల్లింది
పంటలన్నీ దీక్షబూని
తిరగబడుతుంటే
యాళకింత కడుపుకెయ్యడానికి
బత్తెం మొరాయిస్తోంది
నాగలి పగలబడి నవ్వేసింది.
అన్నం పెట్టే రైతుపైనే వివక్ష
అన్నదాతకే శిక్ష
గింజలన్నీ మూలకు చేరి నక్కినాక
మూలుగుతున్న పెత్తనాన్ని చూసి
నాగలి గట్టిగా నవ్వేసింది.

– నరెద్దుల రాజారెడ్డి,
సెల్ : 9666016636

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నెం. 14/టి.ఓ/2023-24, తేది : 21.02.2024

ర.భ శాఖ, మైలవరం డివిజను పరిధిలో అత్యవసర రోడ్డు మరమత్తులు (2) పనులకు గాను టెండర్లు ఆహ్వానించడమైనది. అంచనా విలువ : రూ.26.85 లక్షలు. టెండర్లు స్వీకరించు తేదిలు : 24.02.2024 రాత్రి 10.00 గం.ల నుండి. తదుపరి వివరాలను **www.apeprocurement.gov.in** లో చూడగలరు.
ఫోన్ : 9440818058.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, మచిలీపట్నం
DIPRNo:13151/CL/ADVT/1/1/2021-22

A.P. CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Centre, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
NIT No.19 /MAU61-USI0HB(OTH)/121/2023-IFR2/2nd call Dt: 20.02.2024
E Procurement Short Tender Notice

Name of Work : "Supply of Chemicals to water treatment plant & Sewerage treatment plant at Interim Government Complex, Velagapudi" - **Estimate Amount: Rs.4.85 Lakhs.**
The bid can be downloaded on AP e-procurement portal from **23.02.2024 to 01.03.2024 up to 14.00 Hrs.** Due date for submission of Bid **01.03.2024 up to 15.00 Hrs,** Technical bid opening **01.03.2024 @16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
Sd/- COMMISSIONER, APCRDA, Vijayawada.

కొండ దిగని బియ్యం ధరలు

- **26 కేజీల సన్న బియ్యం బస్తా రూ.1700**
- **ధరల నియంత్రణకు చొరవ శూన్యం**



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

బియ్యం ధరలు ఆందోళన కలిగిస్తున్నాయి. బహిరంగ మార్కెట్లో ధరలు రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. గడిచిన నెల వ్యవధిలో పది శాతం పైగా బియ్యం ధరలు పెరిగాయి. మధ్య తరగతి, ఆపై వర్గాల వారు సన్న బియ్యంపై మొగ్గు చూపిస్తుండడంతో రకరకాల పేర్లతో వ్యాపారులు బియ్యం ధరలను పెంచేస్తున్నారు. సామాన్యులు, చిరు ద్యోగులు, వివిధ రకాల వృత్తులపై ఆధార పడిన వారు పెరుగుతున్న బియ్యం ధరలను భరించలేకపోతున్నారు. గతంలో సన్న రకం బియ్యం వెరైటీని బట్టి 26 కేజీల బస్తా రూ.1,150 నుంచి రూ.1,300 వరకు ఉండేది. ఇప్పుడు ఆ ధర రూ.1,400 నుంచి రూ.1,700 వరకు పెరిగింది. గత ఆరు నెలల్లో రూ.250 నుంచి రూ.400 వరకు ధరలు పెరిగాయి. ప్రభుత్వం నుంచి లైసెన్సు పొంది జిఎస్‌టి పరిధిలో ఉంటూ హోల్‌సేల్ డీలర్లు, ట్రేడర్లు బియ్యం ధరలను విచ్చలవిడిగా పెంచుతుంటే సివిల్ సప్లయిస్ అధికారులు నియంత్రించలేకపోతున్నారు. బియ్యం ధరలు కేజీ ఒక్కింటికి రూ.45 నుంచి రూ.60 వరకు ఉన్నాయి. సన్నరకం, హెచ్‌ఎంటి, స్టీమ్ రకరకాల పేర్లతో బియ్యం ధరలను పెంచేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయంటూ కొన్ని రకాల బియ్యం ధరలను మరింత పెంచుతున్నారు. బియ్యం సంచులపై వివిధ రకాల బ్రాండ్ల పేర్లు చూపించి సూపర్ ఫైన్ రకం అంటూ 26 కేజీల బస్తా రూ.1,500 నుంచి రూ.1,650కి వ్యాపారులు అమ్ముతున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని రైస్ మిల్లుల నుంచి బియ్యం ఇతర రాష్ట్రాలకు ఎగుమతవుతున్నాయి. దీంతో ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అడ్డూ అదుపూ లేకుండా పెరుగుతున్న బియ్యం ధరలను చూసి ప్రజలు ఆందోళన చెందుతుంటే సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లే వ్యవహరిస్తున్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని గతంలో మిల్లింగ్ చేయించి బియ్యాన్ని వినియోగించేకునే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అధిక శాతం రైతులు తమ ధాన్యాన్ని పూర్తిగా అమ్మేసి సన్న బియ్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో మార్కెట్లో బియ్యానికి డిమాండ్ పెరిగింది. వినియోగదారులు పెరగటంతో ధరలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత రేషన్ బియ్యం వినియోగదారుల నుంచి బహిరంగ మార్కెట్లోకి చేరుకుంటోంది. ఎక్కువ శాతం మంది ఉచిత బియ్యాన్ని కేజీ రూ.15 నుంచి రూ.18లకు వ్యాపారులకు అమ్మేస్తున్నారు. దీంతో సన్న బియ్యం, మధ్య రకం బియ్యానికి మార్కెట్లో డిమాండ్ ఏర్పడి ధరలు పెరుగుతున్నాయి.

మరణంలోనూ మానవత్వం

- **బ్రెయిన్‌డెడ్ మహిళ అవయవదానం**



ఉషారాణి (ఫైల్)

ప్రజాశక్తి - శ్రీకాకుళం

మృత్యువుతో పోరాడి ఓడినా అవయవ దానంతో పలువురి ప్రాణాలు నిలిపారు. అవయవ దానం ఓ గొప్ప సంకల్పం. తాను చనిపోతూ మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపే ఓ అద్భుత కార్యక్రమం. అటువంటి అవయవదానం కార్యక్రమానికి మరోమారు వేదికైంది జెమ్స్ హాస్పిటల్. బ్రెయిన్ డెడ్ అయిన పాతపట్నం మండలం పెదలోగిడికి చెందిన జైనవలస ఉషారాణి(40) అవయవాలు దానం చేసేందుకు ఆమె కుటుంబసభ్యులు ముందుకు వచ్చారు. పద్మావతి ఈనెల 19న తన మరిది పెళ్లి చూపులు శుభకార్యానికి వెళ్తూ హిరమండలం గొట్టాబ్యారేజీ వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఉషారాణి తీవ్రంగా గాయపడి జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. మూడు రోజులుగా వెంటిలేటర్‌పై ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తూ వచ్చారు. అయినా చికిత్సకు ఏమాత్రం స్పందించలేదు. ఈనెల 21న అర్ధరాత్రి దాటిన తరువాత బ్రెయిన్ డెడ్ అయినట్లు వైదులు చెప్పారు. ఆమె భర్త కృష్ణా రావు, పిల్లలు నిఖిత, పల్లవి, జోషిత్ ఉషారాణి అవయవ దానానికి ముందుకు రావడం తో వైద్యులు జీవన్‌దాన్‌కి దరఖాస్తు చేయడంతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేశారు. ఆమె లివర్‌ను విశాఖపట్నంలో పిన్నాకల్ హాస్పిటల్‌కు, ఒక కిడ్నీని విశాఖపట్నం కెజిహెచ్‌కు, మరో కిడ్నీని జెమ్స్ ఆస్పత్రికి, రెండు కళ్లను రెడ్‌క్రాస్‌కు అందించారు. అవయవదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఆమె మృతదేహం తరలిస్తున్న దారిపొడవునా విద్యార్థినులు పూలు చల్లి ఉషారాణి అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఎఒ ఎస్.రామ్మోహన్, డైరెక్టర్ సుధీర్, ప్రిన్సిపాల్ లక్ష్మీ లలిత, హాస్పిటల్ సూపరింటెండెంట్ అశోక్ రెడ్డి, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ శివఅన్వేష్, ఆర్ఎంఒలు బాలమురళీ, ప్రవీణ్, ఆపరేషన్ మేనేజర్ జోత్స్న పాల్గొన్నారు.

గుల్మార్గ్‌ను ముంచెత్తిన హిమపాతం

- **ఒకరు మృతి**

శ్రీనగర్ : ఉత్తర కాశ్మీర్‌లోని గుల్‌మార్గ్‌లో గురువారం భారీ హిమపాతం ముంచెత్తింది. ఈ ఘటనలో ఒక విదేశీ స్కీయర్ మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. మరో ముగ్గురిని భద్రతా సిబ్బంది కాపాడినట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ స్కీయింగ్ ప్రాంతమైన అఫర్వాత్ శిఖరం వాలుపై ఖిలాన్ మార్గంలో హిమపాతం సంభవించిందని పేర్కొన్నారు. ఈ హిమపాతంలో సుమారు ఐదుగురు స్కీయర్లు చిక్కుకున్నారని అన్నారు. ఆర్మీ, జమ్ముకాశ్మీర్ పెట్రోలింగ్ బృందం సహాయక చర్యలను చేపడుతోంది. ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ అథ్లెట్లందరూ సురక్షితంగా ఉన్నారని సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ నుజాత్ గుల్ పేర్కొన్నారు. అన్ని మ్యాచ్‌లు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని చెప్పారు.

కాగా, ఈ గేమ్స్‌లో పాల్గొంటున్న సుమారు 800 మంది అథ్లెట్లు ఇటీవల గుల్‌మార్గ్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే.

విస్తార్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
VISTAAR FINANCE
నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం.59 & 60-23, 22వ క్రాస్, 29వ మెయిన్ బిటిఎమ్ 2వ స్టేజ్, బెంగళూరు-560076. www.vistaarfinance.com

అనుబంధం-4 (రూల్ 8(1) చూడండి)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **విస్తార్ ఫైన్నాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **24-11-2023** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత(లు) **శ్రీ/శ్రీమతి త్రినాధ్ గార్లపాటి, శ్రీ/శ్రీమతి లీలానాగ రాధిక గార్లపాటి** వారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు వాస్తవ చెల్లింపులు చేయునాటికి తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా **17-11-2023** నాటికి **రుణ ఖాతా నెంబరు: 0176SBML00848**లోని **రూ.32,37,803.07/- (రూపాయలు ముప్పైరెండులక్షల ముప్పైఏడువేల ఎనిమిదివందల మూడు & ఏడుపైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **20 ఫిబ్రవరి, 2024**న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్నీ ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధంగానూ లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **విస్తార్ ఫైన్నాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** వారికి మొత్తం వాస్తవ చెల్లింపులు చేయునాటికి తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా **17-11-2023** నాటికి **రూ.32,37,803.07/-(రూపాయలు ముప్పైరెండు లక్షల ముప్పైఏడువేల ఎనిమిదివందల మూడు &ఏడుపైసలు మాత్రమే)**లను మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలను రుణగ్రహీతలు శ్రద్ధ వహించగలరు.

స్థిరాస్తి యొక్క వివరణ: ఆర్.ఎస్.నెం.228/1, &229/3, వార్డు నెం.29, అసిస్ట్ నెం.245356, డోర్ నెం. 74-32-1, మరియు 74-32-10, పప్పుల మిల్ రోడ్, దామెరనగర్, విజయవాడ పటమ సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా లోగల 950చ.అ.ల ప్లింత్ ఏరియా, 250చ.అ.ల ఉమ్మడి ఏరియా, 100చ.అ.ల పార్కింగ్ ఏరియాలోపు గోదావరి బ్లాక్‌లోని 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.ఎఫ్5తోసహా సైట్ యొక్క 3038చ.గ.లు లేదా 2540.162చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో 67చ.గ.లు లేదా 56.01చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని మరియు పేర్కొనబడని స్థిరాస్తి మొత్తం భాగం. **సైట్ సరిహద్దులు:** తూర్పు: గాజుల నారాయణరావు & ఇతరుల ఆస్తి, పడమర: 30అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్, ఉత్తరం: విష్ణు బిల్డర్స్, దక్షిణం: మెసర్స్ దామెర కన్సర్న్స్ దాల్ &ఆయిల్ మిల్.
గోదావరి బ్లాక్‌లోని నాల్గవ అంతస్తులోని ఎఫ్-5 సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై & లిఫ్ట్, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్& మెట్లు.

తేది: 20-02-2024, ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి, విస్తార్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

ICICI Home Finance
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (తూర్పు), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010
శాఖా కార్యాలయం : సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహా రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ద వారసులు. లోను ఖాతా నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు,	మొత్తం బకాయి	రిజర్వ్ ధర/ బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	రవి కుమార్ ఓరుగంటి (రుణగ్రహీత), శ్రీలక్ష్మి ఓరుగంటి (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: LHVJW00001291504	ఫ్లాట్ నం.95, రోడ్డు నం.2, ఫేజ్-2, డ్రీమ్ సిటీ, బిజెజెఆర్ విగ్రహం వద్ద, గుడివాడ-పామర్రు రోడ్డు వద్ద, కొమరవోలు గ్రామం పామర్రు మండలం ఆంధ్రప్రదేశ్-521322.	Rs. 29,08,904/- February 15, 2024	Rs. 7,30,000/- / Rs. 73,000/-	March 04, 2024 11:00 AM 03:00 PM	March 12, 2024 02:00 PM 03:00 PM
2.	ఉల్లంగుల వెంకట నాగేశ్వరరావు (రుణగ్రహీత) ఉల్లంగుల వెంకాయమ్మ (సహ రుణగ్రహీత) లోన్ ఎకౌంట్ నం.:LHGTR00001372178 &LHGTR00001367404	డో.నం.30-148/1,చిలకలూరిపేట గండయ్యగారి తోట, గుంటూరు ఎన్ఎ గుంటూరు-522601.	Rs. 31,68,161/- February 15, 2024	Rs. 16,80,000/- / Rs. 1,68,000/-	March 04, 2024 11:00 AM 03:00 PM	March 12, 2024 02:00 PM 03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ **(URL Link-https://BestAuctionDeal.com)** మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 11 మార్చి, 2024న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖాదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 11 మార్చి, 2024న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే ఆప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 11 మార్చి, 2024న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి పామర్రు మండలం, గుంటూరు వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 9920807300 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పాట్నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి..

తేది: 23 ఫిబ్రవరి, 2024
ప్రదేశం: పామర్రు మండలం, గుంటూరు
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది)
IDFC FIRST Bank
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
TEL: +91 44 4564 4000 I FAX: +91 44 4564 4022.

అనుబంధం-4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)** యొక్క అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడి మొత్తాలు చెల్లించు/ రియలైజేషన్ తేది నాటికి డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని రుణగ్రహీత/సహా-రుణగ్రహీతలు/ హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేశారు.
రుణగ్రహీత/ సహా-రుణగ్రహీతలు/ హామీదారులు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత/ సహా-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత/లు, సహా-రుణగ్రహీత/లు & హామీదారుల పేరు	తాకట్టుపెట్టిన ఆస్తుల యొక్క వివరణ	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు బాకీపడిన మొత్తం(రూ.)	స్వాధీనంలోకి తీసుకున్న తేది & రకం
40498085	1. షేక్ రంజాన్ 2. షేక్ లాల్‌బీ	మిట్టగూడెం, జగ్గయ్యపేట్ టౌన్ & మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175లోని ఆర్.ఎస్.నెం.275/1ఎ1, (పత్రంనెం. 3748/2020) విస్తీరం 46.06చ.గ.లు (సైట్), కార్పెట్ ఏరియా 253.95చ.అ.లలో డోర్ నెం.11-225/3 యొక్క మొత్తం భాగం, కొలతలు మరియు సరిహద్దులు: తూర్పు:12.6 అ.లు-షేక్ సబీరా ఇల్లు, పడమర: 12.3అ.లు-సి.సి.రోడ్, ఉత్తరం: 33.6అ.లు-జాయింట్ పాత్ వే, దక్షిణం:33.6అ.లు-షేక్ కరీముల్లా ఇల్లు.	04-2023	Rs. 2,84,189.02/-	17-02-2024 లాంఛనప్రాయ స్వాధీనం
58536895	1. వడేఘర్ శోభన 2. వడేఘర్ శోభన	**ఐటం 1**: ఆర్.ఎస్ నెం.500/1ఎ1, డోర్ నెం.1-15/4ఎ, జగ్గయ్యపేట్ టౌన్ & మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175 లోని 376చ.అ.ల నిర్మితమైన ఏరియాతో 41.92చ.గ.ల సైట్ విస్తీర్ణం మొత్తం భాగం మరియు సరిహద్దులు:తూర్పు:29.5 అ.ల-మోల రామారావు ఇల్లు, పడమర: 29అ.ల-మోల కృష్ణ ఇల్లు, ఉత్తరం:13అ.లు-2వ ఐటం సైట్ & ఖాళీ స్థలం, దక్షిణం: 12.8 అ.ల-మొల శ్రీనివాసరావు ఇల్లు. **ఐటం 2**: ఆర్.ఎస్ నెం.500/1ఎ1, డోర్ నెం.1-15/4ఎ, జగ్గయ్యపేట్ టౌన్ & మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175 లోని 8.07చ.గ.ల సైట్ విస్తీర్ణం మొత్తం భాగం మరియు సరిహద్దులు:తూర్పు: 15.8అ.ల-మోల రామారావు ఇల్లు, పడమర: 15.8అ.ల-మోల శ్రీనివాస రావుసైటు, ఉత్తరం:4.6అ.ల రోడ్డు, దక్షిణం: 4.65అ.ల-1వ ఐటం సైటు.	30-03-2023	Rs. 7,47,561.47/-	17-02-2024 లాంఛనప్రాయ స్వాధీనం

ప్రత్యేకించి రుణగ్రహీత/ సహా-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సమస్త ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)** వారికి చెల్లించు/ రియలైజేషన్ తేది నాటికి డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకులోబడి వుంటుంది.

తేది: 17-02-2024
ప్రదేశం: క్రిష్ణ
సం/- అధీకృత అధికారి, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము, విజయవాడ

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించుచుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు **ది. 29-02-2024, గురువారం సాయంత్రం 04.00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది. 29-02-2024 మధ్యాహ్నం 02.00 గం॥లలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ. 5,000/- లు** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయి రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చులు కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బయాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ. సం.	లోను ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
		గన్నవరం, శ్రీనగర్ కాలనీ బ్రాంచి	
1.	560951011706964	చల్లా రమాదేవి	12.00
2.	643406540006836	వేముల వెంకటేశ్వరరావు	24.40
		కేసరపల్లి బ్రాంచి	
3.	155816540001358	తుమ్మల నాగరాజు	5.00
		మాచవరం బ్రాంచి	
4.	037116530001491	అలబాన కన్నారావు	9.00
		నున్న బ్రాంచి	
5.	144416630000219	పుసునూరి వెంకటరామారావు	51.00
		పటమట బ్రాంచి	
6.	42416530001837	నామాల ఆనంద శ్రీనివాస్	19.00
7.	42416530001388	నామాల ఆనంద శ్రీనివాస్	13.00
8.	42416530001387	నామాల ఆనంద శ్రీనివాస్	15.00
		రింగ్‌రోడ్డు బ్రాంచి	
9.	013416540000074	ఆరిఫ్ తిరువూరి	12.00
		వెలగలేరు బ్రాంచి	
10.	330106540053176	శానం సాయి కుమార్	9.50

తేది. 22-02-2024, ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, విజయవాడ

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
అయోధ్యనగర్ బ్రాంచి : డోర్ నెం. 18-1-34, ప్రభాస్ కాలేజి బిల్డింగ్, సి.కె. రెడ్డి రోడ్డు, కేదారేశ్వరపేట, విజయవాడ - 520003

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST
డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) శ్రీమతి ద్వారక పాలడుగు (ఋణగ్రహీత), భర్త : ఏలియా, డి.నెం. 42-39-19, మసీదు వీధి, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ. **2) శ్రీ పాలడుగు ఇలియ (సహ ఋణగ్రహీత),** తండ్రి : డేనియల్, డి.నెం. 42-39-19, మసీదు వీధి, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ. **3) శ్రీ కోట మణిరాజు (హామీదారు)** తండ్రి : కె. ప్రకాశరాజు, డి.నెం. 42-2/1-176, దేవినగర్, 2వ లైన్, విజయవాడ-520003. **4) శ్రీమతి పి. సుగుణమ్మ (హామీదారు)** భర్త : రామచంద్రరావు, డి.నెం. 42-49-8, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ. **5) శ్రీమతి ముప్పాళ్ళ శ్రీలత,** భర్త : యం. చైతన్య కుమార్, డి.నెం. 42-39-19, మసీదు వీధి, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ. **6) ముప్పాళ్ళ స్వర్ణలత,** డి.నెం. 4-106/1, ఎస్.సి. కాలనీ, కొత్తపేట, కృష్ణ - 521180. **7) కనపాల హేమలత,** భర్త : సురేష్ కుమార్, డి.నెం. 9-27/2, పెదవడ్లపూడి, గుంటూరు - 522302.

నేచర్ ఆఫ్ లిమిట్	అమౌంట్ (లక్షల్లో)	బకాయి మొత్తము (రూ.) ది. 29-05-2023
Home Loan 640706650000019	రూ. 9,00,000/-	Rs. 10,19,657.80/-

ప్రాథమిక హామీ : శ్రీమతి ద్వారకా పాలడుగు గారి పేరిట విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, మసీదు వీధి, ఆర్.ఎస్.నెం. 17 వద్ద అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 25 చ॥గ॥లతో కలిపి మొత్తం 266.66 చ॥గ॥లు అందలి నిర్మించిన శ్రీ వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ నందు నివాస ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-1.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు హోమ్ లోన్ **క్రింద మా అయోధ్యనగర్ బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 29-05-2023 న నిరర్ధక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుప బడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది 30-05-2023 నుండి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 15-02-2024 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ICICI Home Finance
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010.

ప్రైవేటు సంధి ద్వారా స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క ఆర్/డబ్ల్యూ రూల్ 9(1) రూల్ 8(8) కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి) క్రింద పేర్కొన్న తనఖా ఆస్తి అమ్మకం కొరకు అనేక వేలాలు నిర్వహించారు, అయితే, ఆ వేలములు అన్నీ విఫలమైనాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సిని సంప్రదించి రూ.15,16,320/- మొత్తానికి పేర్కొన్న ఆస్తిని కొనుగోలు చేసే ఆఫర్‌తో ఉన్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన ప్రైవేటు సంధి ద్వారా విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహా రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ద వారసులు. లోను ఖాతా నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు,	మొత్తం బకాయి	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	వెంకటేశ్వరరావు సగ్గుర్తి (రుణగ్రహీత), పద్మ సగ్గుర్తి (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: LHVJW00001289238	విజయ సాయి టవర్స్‌లోని ఒకటవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-2, పెనమలూరు గ్రామం ఆర్.ఎస్.నం.227/3, ఎల్.పి.నం.9/2006, మండలం కృష్ణాజిల్లా, పిన్‌కోడ్-521139.	Rs. 39,59,284/- February 15, 2024	Rs. 15,16,320/- / Rs. 1,51,640/-	March 04, 2024 11:00 AM 03:00 PM	March 12, 2024 02:00 PM 03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ **(URL Link-https://BestAuctionDeal.com)** మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 11 మార్చి, 2024న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే ఆప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 11 మార్చి, 2024న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి కృష్ణ వద్ద చెల్లించాలి.
పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువగా తమ బిడ్‌లను సమర్పించవలసిందిగా సాధారణ ప్రజలను అభ్యర్థించారు. ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి ద్వారా పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు అందకపోతే, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(8) ఆర్/డబ్ల్యూ రూల్ 9(1) ప్రకారం తనఖా పెట్టబడిన ఆస్తిని పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 022-69974300 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పాట్నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి..

తేది: 23 ఫిబ్రవరి, 2024
ప్రదేశం: కృష్ణ
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 1924

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **ది.08.07.2022 తేదీన నిర్మాణాత్మక స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే **''ఎక్కడ ఉన్నది అక్కడే'' ''ఉన్నది ఉన్నట్లే''** మరియు **''యదాతథం''** ప్రాతిపదికపై **తేది.21.03.2024** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు: (1) మెస్సర్స్ మారం కాటన్ సిండికేట్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని: శ్రీ అంజిరెడ్డి మారం,** చిరునామా నెం.27, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003. **(2) శ్రీ అంజిరెడ్డి మారం, తండ్రి: శ్రీ హనుమా రెడ్డి, (3) శ్రీ బాల అంజిరెడ్డి మారం, తండ్రి: శ్రీ పెద్ద హనుమరెడ్డి** మరియు **(4) శ్రీమతి మారం సుజాత, భర్త: అంజిరెడ్డి మారం, నెం.(2), (3) మరియు (4) అందరి నివాసం:** నెం.20-18-17, మేనకా గాంధీ నగర్, 3వ లైను, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003 నుంచి రుణదాత **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి, ఫోన్: 0863-2222444 (G), 9985202444 (BM), 9676444469 (ABM)** కు i) **PSOD A/C NO. 2557000600475001** క్రింద **రూ.2,87,18,386.89 (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఏడు లక్షల పద్దెనిమిది వేల మూడు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)** + 01-03-2023 తేదీనుండి వడ్డీ + వ్యయాలు. ii) **PSTL A/C NO. 2557001801150301** క్రింద **రూ.43,43,080.27 (అక్షరాల నలభై మూడు లక్షల నలభైమూడు వేల ఎనభై రూపాయలు మరియు ఇరవైఏడు పైసలు మాత్రమే)** + 01-03-2023 తేదీనుండి వడ్డీ + వ్యయాలు వెరశి మొత్తంబకాయి: **రూ.3,30,61,467.16 (అక్షరాల మూడు కోట్ల ముప్పై లక్షల అరవై ఒక్క వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయలు మరియు పదహారు పైసలు మాత్రమే)** మొ॥ వాటితో సహా గల మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరములు

గుంటూరు, బైపాస్ రోడ్డు, వాల్కాట్ డాబా నగర్, వాల్కాట్ డాబాసాహెబ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, పట్టా నెం.1053, సర్వే నెం.43/5, 43/6, 43/7 &44/7 నందు **శ్రీ అంజిరెడ్డి మారం కి చెందిన** 1733.33 చ॥గ॥ విస్తీర్ణముగల ఇండస్ట్రియల్ ప్లాట్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** బి.నవీన్‌కుమార్ మరియు ఇతరుల యొక్క ఆస్తి; **దక్షిణం:** 30' అ॥ వెడల్పు గల రోడ్డు; **పడమర:** 40' అ॥ వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం:** వేముల పద్మావతి యొక్క స్థలము. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.274485 & 80.429858.**

రిజర్వుధర: రూ.1,80,00,000/- (అక్షరాల ఒక కోటి ఎనభై లక్షల రూపాయలు) (1% టిడియస్ కలుపుకొని)
చెల్లించవలసిన బయానా: రూ.18,00,000/- (అక్షరాల పద్దెనిమిది లక్షల రూపాయలు)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము 21.03.2024 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **M/s.ARCA Emart Pvt. Ltd.** యొక్క వెబ్‌సైట్ **www.auctionbazaar.com** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 20.03.2024న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.ARCA Emart Pvt. Ltd.,** 7-1-28/1/A/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, సంప్రదించవలసిన నెం: **9603716999** (శ్రావణ్ జి), **9581498999** (హర్షిణి.ఎ), **8370969696** (బి.శివరామకృష్ణ), **Email-ID:- contact@auctionbazaar.com, support@auctionbazaar.com** నుండి పొందవచ్చును.

తేది: 21.02.2024, ప్రదేశం: హైదరాబాద్
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

ICICI Home Finance
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (తూర్పు), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహా రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ద వారసులు. లోను ఖాతా నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు,	మొత్తం బకాయి	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	విజయ్‌కుమార్ కె.ఆర్.వి.ఎల్.గజవల్లి (రుణగ్రహీత), గజవల్లి ఎస్.వి.ఎస్.ఆర్.అజయ్ కుమార్ (సహ రుణగ్రహీత) మహాలక్ష్మి గజవల్లి (సహ రుణగ్రహీత 2) లోను ఖాతా నం.: NHVJW0000738981	డో.నం.27-19-8, వార్డు నం.9, బ్లాక్ నం.10, పాత మూల్యాంకనం నం.20408, ఇప్పటికే ఉన్న మూల్యాంకనం నం.181371, గవర్నర్‌పేట, దుర్గయ్యవీధి, మున్సిపల్ వార్డు నం.23, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల ఉపజిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని విజయవాడ సిటీ, కృష్ణాజిల్లా.	Rs. 8,23,29,789/- February 21, 2024	Rs. 6,46,78,500/- / Rs. 64,67,850/-	March 18, 2024 11:00 AM 03:00 PM	March 28, 2024 02:00 PM 03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ **(URL Link-https://BestAuctionDeal.com)** మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 27 మార్చి, 2024న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖాదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 27 మార్చి, 2024న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే ఆప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 27 మార్చి, 2024న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి కృష్ణ వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 9920807300 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పాట్నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి..

తేది: 23 ఫిబ్రవరి, 2024
ప్రదేశం: కృష్ణ
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

14 నుంచి పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి - గోపాలపురం (తూర్పుగోదావరి జిల్లా)

మార్చి 14 నుంచి ఎన్‌ఎల్‌ఎస్ వర్జీనియా పొగాకు కొనుగోలు అన్ని వేలం కేంద్రాల్లో ప్రారంభించనున్నట్లు రాజమహేంద్రవరం రీజియన్ మేనేజర్ ఆదిశేషయ్య గురువారం తెలిపారు. గుంటూరులో పొగాకు బోర్డ్ రైతు భవన్‌లో చైర్మన్ సిహెచ్.యశ్వంత్‌కుమార్, ఇడి డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో పొగాకు రైతులతో బుధవారం సమావేశం జరిగినట్లు ఆయన తెలిపారు. ఎన్‌ఎల్‌ఎస్ పరిధిలోని ఐదు వేలం కేంద్రాల రైతు సంఘాల అధ్యక్షులు, ముఖ్య రైతులు హాజరైనట్లు తెలిపారు.

నేటినుంచి నాల్గో టెస్ట్

- జట్టును ప్రకటించిన ఇంగ్లండ్ • రాబిన్సన్, బషీర్‌లకు చోటు

ఉదయం 9.30గం॥ల నుంచి



రాంచీ: భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య నాల్గో టెస్ట్ రాంచీ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇప్పటివరకు జరిగిన తొలి మూడు టెస్టులు ఫలితం వచ్చాయి. హైదరాబాద్ టెస్ట్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా.. విశాఖ, రాజ్‌కోట్ వేదికగా జరిగిన రెండు, మూడు టెస్టుల్లో టీమిండియా ఘన విజయం సాధించింది. దీంతో ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-1 ఆధిక్యతలో ఉండగా.. నాల్గో టెస్ట్ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ టెస్ట్‌లోనూ గెలిచి మరో టెస్ట్ మిగిలి ఉండగానే సిరీస్ ను చేజిక్కించుకోవాలని టీమిండియా భావిస్తుండగా.. సిరీస్ చేజార్చుకో కుండా ఉండాలంటే ఇంగ్లండ్‌కు గెలుపు తప్పనిసరి. నాల్గో టెస్ట్ ప్రారంభానికి ముందే ఇంగ్లండ్ జట్టు తుదిజట్టును ప్రకటించింది. రెహాన్ అహ్మద్, మార్క్ వుడ్ స్థానంలో ఓలీ రాబిన్సన్, షోయబ్ బషీర్ చోటు దక్కించుకున్నారు. గత ఏడాది యాషెస్ సిరీస్ తర్వాత రాబిన్సన్ టెస్టుల్లో చోటు దక్కించుకోవడం ఇదే ప్రథమం. పేసర్ జేమ్స్ ఆండర్సన్ బెంచ్‌కే పరిమితయ్యే సూచనలు కనబడుతున్నాయి. అతడు రాజ్‌కోట్ టెస్ట్‌లో కేవలం ఒక్క వికెట్ మాత్రమే తీసి నిరాశపరిచాడు. టీమిండియా విషయానికొస్తే.. యువ క్రికెటర్లతో భారత్ దుర్భేద్యఫామ్‌లో ఉంది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ రెండు ద్వి శతకాలతో అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. శుభ్‌మన్ గిల్ రాజ్‌కోట్ టెస్ట్‌లో రాణించాడు. కెప్టెన్ రోహిత్ శర్మ నిరాశపరుస్తున్నా.. టెస్టుల్లో అరంగేట్రం చేసిన సర్ఫరాజ్ ఖాన్ మూడో టెస్ట్‌లో రెండు అర్ధసెంచరీలతో మెరిసాడు.

జట్లు(అంచనా)...

భారత్: రోహిత్(కెప్టెన్), జైస్వాల్, శుభ్‌మన్, పటీధర్, సర్ఫరాజ్, జడేజా, జురెల్(వికెట్ కీపర్), అశ్విన్, కుల్దీప్, ముఖేష్, సిరాజ్/ఆకాశ్‌దీప్

ఇంగ్లండ్: క్రాలే, బెన్ స్టోక్స్(కెప్టెన్), ఫోక్స్(వికెట్ కీపర్), డకెట్, పోప్, బెయిర్‌స్టో, రూట్, రాబిన్సన్, బషీర్, హార్ట్‌లీ, ఆండర్సన్.

టిటిడి ఉద్యోగుల సంక్షేమ నిధిని పునరుద్ధరించాలి

- ఉద్యోగ సంఘం నేత కాటా గుణశేఖర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

టిటిడి ఉద్యోగుల సంక్షేమం కొరకు 45 ఏళ్ల కిందట ఏర్పాటైన ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఫండ్ (ఈడబ్ల్యూఎఫ్)ను టిటిడి యాజమాన్యం ఏ చర్చా లేకుండా రద్దు చేసిందని తక్షణం దాన్ని పునరుద్ధరించాలని టిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ ప్రధానకార్యదర్శి కాటా గుణశేఖర్ డిమాండ్ చేశారు. తక్షణమే మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పునరుద్ధరించాలని యాజమాన్యంకు విజ్ఞప్తి చేశారు. 1980 సంవత్సరంలో టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఫండ్ ట్రస్ట్‌ను ప్రారభించారు. ఈ కార్యక్రమానికి టిటిడి ఈవో, జేఈవో, ఎఫ్ఎ అండ్ సీఎఓలతో పాటు డిప్యూటీ ఇఓ, వెల్ఫేర్ అధికారి ఉంటారని, ఈ ట్రస్ట్‌లో యాజమాన్యం నిర్దేశించిన వారితోపాటు ఉద్యోగి ప్రతినిధులతో ఏర్పాటు చేయాలని ఉంద న్నారు. అయితే ఉద్యోగప్రతినిధులకు సంబంధం లేకుండా యాజమాన్యమే ఈ ట్రస్ట్‌ను నిర్వహిస్తూ రావటం సమంజసం కాదని అన్నారు. టీటీడీ మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వలేదని అన్నారు. యాజమాన్యం ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా ఎప్పటికప్పుడు సమీక్షించక 2021 నుండి రిటైరైన వారికి ఇవ్వాల్సిన ఈడబ్ల్యూఎఫ్ చెల్లించలేదన్నారు. 2022 నుండి ఉద్యోగుల నుండి రికవరీ కూడా నిలిపివేశారు. తక్షణం ఉద్యోగుల సంక్షేమనిధిని పునఃప్రారంభించాలని కాటా గుణశేఖర్ ఆప్రకటనలో డిమాండ్ చేశారు.

సాంకేతిక విద్య మరింత విస్తరణ

తిరుపతి ఐఐటిలో 4, 5 స్నాతకోత్సవం

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి


దేశవ్యాప్తంగా శాస్త్రసాంకేతిక విద్యను మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఏర్పేడులోని స్థానిక తిరుపతి ఐఐటీలో గురువారం 4,5 బ్యాచ్‌ల స్నాతకోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఏర్పేడు ఐఐటిల చదువుతున్న విద్యార్థులందరూ అదష్టవంతులనీ, అటు వెంకన్న- ఇటు శివయ్య సన్నిధానంలో విద్యను తిరుపతి ఐఐటి 2015-16లో ప్రారంభించబడినదనీ, పాలక్కాడ్, జమ్మూ, భిలాయ్, గోవా, ధార్వాడ్‌లలో మరో ఐదు కొత్త ఐఐటీలు ఉన్నాయని తెలిపారు.

మధ్యప్రదేశ్‌తో ఆంధ్ర ఢీ

రంజీట్రోఫీ క్వార్టర్స్

ఇండోర్: రంజీట్రోఫీ నాకౌట్ పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఎలైట్ గ్రూప్-బిలో 2వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ జట్టు గ్రూప్-డిలో టాప్‌లో ఉన్న మధ్యప్రదేశ్‌తో క్వార్టర్‌ఫైనల్లో తలపడనుంది. దాదాపు రెండు నెలలపాటు సాగిన లీగ్ పోటీలు ముగిసిన అనంతరం ప్రతి గ్రూప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. విదర్భ-కర్ణాటక, తమిళనాడు-సౌరాష్ట్ర, ముంబయి-బరోడా జట్ల మధ్య ఇతర క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

బ్రెజిల్ ఫుట్‌బాల్ ఆటగాడు అల్వెస్‌కు జైలుశిక్ష



బార్సిలోనా(స్పెయిన్): బ్రెజిల్ మాజీ ఫుట్‌బాల్ ఆటగాడు డానీ అల్వెస్‌కు ఊహించని షాక్ తగిలింది. లైంగిక వేధింపుల కేసులో దోషిగా తేలిన అతడికి గురువారం స్పెయిన్ కోర్టు నాలుగున్నర ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.13.48 కోట్ల జరిమానా విధించింది. బార్సిలోనాలోని కటలోనియా అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది.

మార్చి 14న ఢిల్లీలో మహా పంచాయత్

- నేటి నుండి మూడు రోజుల పాటు నిరసనలు
- యువరైతు మృతిపై సిటింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి
- ఎస్‌కెఎం జనరల్‌బాడీ సమావేశం పిలుపు



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

న్యాయసమ్మతమైన డిమాండ్ల కోసం ఉద్యమిస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా, మార్చి 14న ఢిల్లీలో భారీ కిసాన్ మజ్దూర్ మహా పంచాయత్ నిర్వహణకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) గురువారం పిలుపునిచ్చింది. అలాగే ఈ నెల 23 (శుక్రవారం) నుంచి వరుసగా మూడు రోజుల పాటు పలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని చండీగఢ్ లోని కిసాన్ భవన్‌లో జరిగిన ఎస్‌కెఎం జనరల్ బాడీ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశానికి పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేరళ, హర్యానా, జార్ఖండ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, పంజాబ్ నుండి 100 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. హర్యానా పోలీసుల కాల్పుల్లో అమరుడైన శుభ్ కరణ్ సింగ్‌కు సమావేశం నివాళులర్పించింది. ఆ కుటుంబానికి కోటి రూపాయలు పరిహార చెల్లించాలని డిమాండ్ చేసింది.

రైతుల మధ్య చీలిక తెచ్చేందుకు కేంద్రం పన్నిన కుట్రలో భాగమే బుధవారం నాటి కాల్పుల ఘటన అని ఎస్‌కెఎం విమర్శించింది. ఈ కాల్పులకు నైతిక బాధ్యత వహించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, హర్యానా సిఎం, ఎంఎల్ ఖట్టర్ తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. రైతులపై దమనకాండకు పాల్పడిన పోలీసులపై సెక్షన్ 302 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఈ ఘటనపై సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తిచేత విచారణ జరిపించాలని ఎస్‌కెఎం డిమాండ్ చేసింది.

పోలీసులు ధ్వంసం చేసిన 100 టక్టార్లకు మరమ్మత్తుల ఖర్చులు ఇవ్వాలని కూడా కోరింది. మాజీ ఎస్‌కెఎం సభ్యులతో సంప్రదింపులు జరపడానికి జనరల్ బాడీ సమావేశం ఆరుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో హన్నన్ మొల్లా, జోగిందర్ సింగ్ ఉగ్రహన్, బల్బీర్ సింగ్ రాజేవాల్, యుధవీర్ సింగ్, దర్శన్ పాల్, రమీందర్ పాటియాలా కమిటీ సభ్యులుగా ఉన్నారు.

ఈ నెల 23న అంటే శుక్రవారం బ్లాక్ డే పాటించాలని పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా దిష్టిబొమ్మలదగ్ధం, కాగడాల ప్రదర్శన చేపట్టనున్నారు. కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర/ సెక్టోరల్ ఫెడరేషన్ల సంయుక్త వేదిక ఇప్పటికే బ్లాక్ డేకి పిలుపునిచ్చిందని, జిల్లా, స్థానిక, గ్రామ స్థాయిలో నిరసనను విజయవంతం చేసేందుకు రైతులు, కార్మికులు సమన్వయం చేసుకుంటామని తెలిపింది. అబుదాబీలో డబ్ల్యుటిఓ కాన్ఫరెన్స్ ప్రారంభం కానున్న సందర్భంగా ఆ రోజున అంటే ఫిబ్రవరి 26న క్విట్ డబ్ల్యుటిఓ డేగా పాటించాలని, జాతీయ, రాష్ట్ర రహదారులపై ట్రాక్టర్లతో కవాతు నిర్వహించాలని ఎస్‌కెఎం పిలుపునిచ్చింది.

మార్చి14న జరిగే మహా పంచాయత్‌కు సంఘీభావంగా విద్యార్థులు, యువత, మహిళలు, సాంస్కృతిక కార్యకర్తలు, చిరు వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎస్‌కెఎం పిలుపునిచ్చింది



బిజెపిది ఆర్థిక ఉగ్రవాదం

- కాంగ్రెస్‌ను ఆర్థికంగా కూల్చేందుకు కుట్ర
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ఉగ్రవాదానికి పాల్పడుతున్నట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. గురువారం నాడిక్కడ ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు కెసి వేణుగోపాల్, అజయ్ మాకెన్, జైరాం రమేష్ మాట్లాడారు. తమపై ట్యాక్స్ టెర్రరిజం దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా కూల్చేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. తమ పార్టీకి చెందిన అకౌంట్ల నుంచి ఆ సర్కారు రూ.65 కోట్లు లూటీ చేసినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు తమ పార్టీని ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, నియంతృత్వ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని ఆరోపించారు. భారత్ జోడో యాత్ర, రైతు ఉద్యమం, ద్రవ్యోల్బణం వల్ల బిజెపి ఒత్తిడికి లోనైనట్లు ఆయన పేర్కొన్నారు.

హర్యానా ప్రభుత్వంపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం

చండీగఢ్ : హర్యానాలో మనోహర్ లాల్ ఖట్టర్ నేతృత్వంలోని బిజెపి-జననాయక్ జనతా పార్టీ (జెజెపి) ప్రభుత్వంపై ప్రతిపక్ష కాంగ్రెస్ గురువారం నాడు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. పంజాబ్ - హర్యానా సరిహద్దుల్లో రైతుల ఆందోళన, వారిపై పోలీసుల దమనకాండ సహా పలు ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని కాంగ్రెస్ సభ్యులు నిలదీశారు. కనీస మద్దతు ధర కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న యువ రైతును బిజెపి ప్రభుత్వం కాల్చి చంపిందని కాంగ్రెస్ సభ్యులు షంషేర్ సింగ్ గోగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ సరిహద్దులో పరిస్థితి చాలా దారణంగా ఉందని ప్రతిపక్ష నేత భూపిందర్ సింగ్ హుడా ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు నాలుగు గంటల పాటు చర్చ సాగింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన సమాధానంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ చర్చ అనంతరం ప్రతిపక్ష సభ్యులు సభను బహిష్కరించి వెళ్లిపోయారు. అనంతరం మూజువాణీ ఓటుతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు స్పీకర్ జియాన్ చంద్ గుప్తా ప్రకటించారు. 90 అసెంబ్లీ స్థానాలు కలిగిన హర్యానాలో బిజెపికి 41 మంది ఎమ్మెల్యేలు ఉండగా, జెజెపికి 10 మంది ఉన్నారు. ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులలో ఆరుగురు, లోఖిత్ పార్టీ ఎమ్మెల్యే గోపాల్ కందా కూడా బిజెపికి మద్దతిస్తున్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు 30 మంది, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డి)కి ఒకరు ఉన్నారు. మూడేళ్ల క్రితం కూడా బిజెపి -జెజెపిపై అవిశ్వాస తీర్మానాన్ని తీసుకువచ్చింది. అయితే అది వీగిపోయింది.

రైతాంగ ఆందోళన ఖాతాలను సస్పెండ్ చేయాలి



- ఎక్స్‌ను ఆదేశించిన కేంద్రం
- ఇది భావ ప్రకటనా స్వేచ్ఛ అన్న ఎక్స్

న్యూఢిల్లీ : రైతుల సమ్మెకు సంబంధించిన పలు సోషల్ మీడియా ఖాతాలను సస్పెండ్ చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎక్స్ (ఇంతకుముందు ట్విట్టర్) ను కోరింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొన్ని ఖాతాలను నిషేధించామని ఎక్స్ తెలియచేసింది. అయితే ప్రభుత్వ చర్యను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. ఇది భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడేనని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల గురించి తమ గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ అకౌంట్ ద్వారా ఎక్స్ తెలియచేసింది. కొన్ని ఖాతాలు, పోస్టులపై చర్య తీసుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేసింది. ఈ మేరకు తాము చర్యలు తీసుకోకపోతే జైలు శిక్ష విధించడంతో సహా జరిమానా కూడా వుంటుందని కేంద్రం తమని బెదిరించిందని ఎక్స్ తెలిపింది. ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా తాము రిట్ పిటిషన్ వేశామని, కానీ ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. చట్టపరమైన కారణాల కోసం బహిరంగంగా వెల్లడించడానికి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పరిమితం చేయబడిందని ఎక్స్ ఆ పిటిషన్‌లో తెలిపింది. కానీ ప్రజలు ఈ విషయాలన్నీ తెలుసుకోవాలనే తాము ఈ సమాచారాన్ని పంచుకుంటున్నామని స్పష్టం చేసింది. ఎవరైతే ప్రభుత్వ చర్యలను ఎదుర్కొంటున్నారో వారికి కూడా ఈ సమాచారాన్ని పంపినట్లు తెలిపింది. రైతుల చలో ఢిల్లీ మార్చ్ పట్ల కేంద్రం దారుణమైన వైఖరి ప్రదర్శిస్తోంది. రైతులపై పోలీసులు జరిపిన దాడుల్లో ఒక యువ రైతు చనిపోయాడు. ఎంతకైనా తెగించి ఆందోళనలు, నిరసనలను అణచివేయాలన్న కేంద్ర వైఖరికి ఎక్స్ ఖాతాల తొలగింపు నిర్ణయం ఒక ఉదాహరణ అని ఎక్స్ పేర్కొంది.

2 రోజులు సరిహద్దుల్లోనే రైతులు

- యువ రైతు మరణంపై విచారణ జరపాలి
- ఢిల్లీ అసెంబ్లీ నివాళి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేపడుతున్న రైతు సంఘాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. రెండు రోజులపాటు పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోనే ఉండనున్నారు. ఈ విషయాన్ని రైతు నేతలు ప్రకటించారు. పరిస్థితిని సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణపై శుక్రవారం సాయంత్రం నిర్ణయం వెలువరిస్తామని ఈ సందర్భంగా రైతులు వెల్లడించారు. తమ పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చేలా చట్టబద్ధత చేయడంతోపాటు.. రుణమాఫీ, పలు డిమాండ్లతో రైతులు 'ఢిల్లీ చలో' మార్చ్‌ను బుధవారం ఉదయం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పంజాబ్-హర్యానా సరిహద్దులో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నది. రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించారు. ఈ దాడిలో ఒక యువ రైతు మరణించాడు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రెండు రోజులపాటు ఖనౌరీ, శంభు సరిహద్దుల్లోనే ఉండి ఆందోళన చేయనున్నట్లు పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నాయకుడు సర్వన్ సింగ్ పందేర్ ప్రకటించారు. పరిస్థితిని సమీక్షించి తదుపరి కార్యాచరణపై ఫిబ్రవరి 23 శుక్రవారం సాయంత్రం తమ నిర్ణయాన్ని వెలువరిస్తామని తెలిపారు. సరిహద్దుల్లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై హర్యానా పోలీసులు దౌర్జన్యానికి పాల్పడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. యువ రైతు మరణంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ఢిల్లీ అసెంబ్లీ నివాళి అర్పించింది.

సత్యపాల్ మాలిక్ నివాసంలో సిబిఐ సోదాలు



శ్రీనగర్ : కిరు జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఇంటిపై సీబీఐ దాడులు జరిపింది. దాదాపు 100 మంది అధికారులు మాలిక్ ఇల్లు, అనేక నగరాల్లోని 29 ఇతర ప్రదేశాల్లో సోదాలు చేపట్టారు. రూ. 2,200 కోట్ల విలువైన ప్రాజెక్టు సివిల్ వర్క్స్ కేటాయింపులో అవినీతి జరిగిందని సీబీఐ పేర్కొన్నది. మాలిక్ 2018, ఆగస్టు 23 నుంచి 2019, అక్టోబర్ 30 మధ్య జమ్మూ కాశ్మీర్ గవర్నర్‌గా పనిచేశారు. మాలిక్, గవర్నర్‌గా ఉన్నప్పుడే, ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఒకటి సహా రెండు ఫైళ్లను క్లియర్ చేయటానికి రూ. 300 కోట్లు లంచం ఇచ్చారని సీబీఐ ఆరోపిస్తున్నది. ఈ కేసుకు సంబంధించి చినాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ (పి) లిమిటెడ్ మాజీ చైర్మెన్ నవీన్ కుమార్ చౌదరి, ఇతర మాజీ అధికారులు ఎం.ఎస్.బాబు, ఎం.కె.మిట్టల్, అరుణ్ కుమార్ మిశ్రా, పటేల్ ఇంజినీరింగ్ లిమిటెడ్‌లపై దర్యాప్తు సంస్థ ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి జనవరిలో ఐదుగురి ఇండ్లలో కూడా ఏజెన్సీ సోదాలు నిర్వహించింది.

కేంద్రంలోని మోడీ సర్కారుపై మాలిక్ తరచూ విమర్శలు చేస్తూ ఉంటారు. ఇందులో భాగంగానే కేంద్రం ఉద్దేశపూర్వకంగా సీబీఐతో దాడులు జరిపిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

అనారోగ్యంతో ఉన్నా వేధింపులు

తాను అనారోగ్యంతో బాధపడుతున్నా కూడా కేంద్రం వేధింపులకు గురి చేస్తోందని సత్యపాల్ సామాజిక మాధ్యమాల్లో ఆందోళన వ్యక్తం చేస్తూ గురువారం పోస్టు చేశారు. తాను కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు, అయినప్పటికీ తనపై 'నిరంకుశ శక్తులు' తన నివాసంపై దాడి చేస్తున్నాయని విమర్శించారు. సోదాల పేరుతో తన డ్రైవర్‌ను, సహాయకుడిని దర్యాప్తు సంస్థ అధికారులు వేధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వాటికి తాను భయపడే ప్రసక్తేలేదని, రైతులకు కూడా అండగా నిలుస్తానని ప్రకటించారు. కాగా గతంలో ఓ బీమా పథకం ఒప్పందానికి చెందిన అవినీతి కేసులోనూ సిబిఐ ..సత్యపాల్‌ను సాక్షిగా 5 గంటల పాటు విచారణ చేసిన సంగతి విదితమే.



కేజ్రీవాల్‌ను వదలని ఇడి

న్యూఢిల్లీ : లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) వదలడం లేదు. లిక్కర్ కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌కు తాజాగా ఈడీ ఏడోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు రావాలని తాజా సమన్లలో పేర్కొంది. వివరాల ప్రకారం.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి ఈడీ.. మరోసారి కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఈ నెల 26వ తేదీన విచారణకు హాజరు కావాలని సూచించింది. కాగా, ఈ కేసులో ఈడీ నుంచి కేజ్రీవాల్‌కు సమన్లు జారీకావటం ఇది ఏడోసారి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు ఇప్పటికే ఆరు సార్లు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఆయన ఒక్కసారి కూడా ఈడీ విచారణకు హాజరు కాలేదు. దీంతో, తాజాగా మరోసారి ఈడీ సమన్లు పంపింది. ఫిబ్రవరి 26వ తేదీన ఏజెన్సీ కార్యాలయంలో విచారణకు ప్రత్యక్షంగా హాజరుకావాలని సమన్లలో ఈడీ పేర్కొంది.

ప్రతి పేదవానికి భూమి

- ఇదే ప్రభుత్వ లక్ష్యమన్న కేరళ మంత్రి రాజీవ్
- కోచి జిల్లాలో 830 పట్టాల పంపిణీ

కోచి : భూమిలేని పేదలంటూ కేరళలో ఎవరూ వుండకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని కేరళ పరిశ్రమలు, న్యాయ శాఖ మంత్రి పి.రాజీవ్ చెప్పారు. ఎలార్ మున్సిపల్ టౌన్ హాల్‌లో జరిగిన జిల్లా పట్టాల పంపిణీ మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండున్నరేళ్లలో లక్షన్నర పట్టాలను పంపిణీ చేయగలిగామని, ఇది గర్వించదగ్గ విషయమని అన్నారు. కేరళ ఈ విషయంలో కొత్త చరిత్ర సృష్టించిందన్నారు. ఈ బృహత్తర లక్ష్య సాధన వెనుక గల అధికారులందరికీ అభినందనలు తెలియచేశారు. తమకంటూ ఎంతో కొంత భూమి వుండాలనేది ప్రతి ఒక్కరి కలగా వుంటుందని, ఈనాడు 830 కుటుంబాలకు ఆ కల సాకారమైందన్నారు. జిల్లాలో 830 పట్టాలను పంపిణీ చేశారు. వీటిల్లో 600 ఎల్‌టి పట్టాలు, 75 దేవస్థానం భూముల పట్టాలు వున్నాయి. 1964 భూపతివ్ యాక్ట్ కింద పంచాయితీ ఏరియాలో 63 కుటుంబాలకు పట్టాలు ఇచ్చారు. 1995 చట్టం కింద మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో 21 కుటుంబాలకు పట్టాలు ఇచ్చారు. అటవీ హక్కుల చట్టం కింద 67 కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి, ఎంఎల్‌ఎలు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

అమెరికా చర్యపై అంతర్జాతీయ సమాజం ఆగ్రహం



లండన్‌లోని పార్లమెంటు కూడలి వద్ద 'గాజాను కాపాండండి' అంటూ ఆందోళన చేస్తున్న ప్రజలు

వాషింగ్టన్ : తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అల్జీరియా ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానాన్ని మండలిలోని మెజార్టీ దేశాలు బలపరచగా, అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకోవడంపై అంతర్జాతీయ సమాజం తీవ్ర నిరాశ, అసంతృప్తిని వ్యక్తం చేసింది. గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధం ప్రకటించినప్పటి నుంచి కాల్పుల విరమణ తీర్మానాన్ని అమెరికా ఇలా అడ్డుకోవడం ఇది మూడవసారి. అగ్ర రాజ్యం తీసుకున్న ఈ వైఖరి వల్ల గాజాలో పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ అన్నారు.

క్యూబా అధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కానెల్ మాట్లాడుతూ, ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతలో అమెరికా కూడా భాగం ఉందన్నారు. అమెరికా చర్యను ఫ్రాన్స్, నార్వే, రష్యా, కతార్, సౌదీ అరేబియా, ఈజిప్టు, సిరియా, జోర్డాన్, తదితర దేశాలు కూడా తీవ్రంగా విమర్శించాయి. బందీల విడుదల ఒప్పందంపై, ఆరు వారాల పాటు కాల్పుల విరమణ జరిపేందుకు చర్చలు జరుగుతున్న దశలో ఈ తీర్మానం ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని అమెరికా రాయబారి లిండా వ్యాఖ్యానించారు. అమెరికా అండ చూసుకునే రఫాలో అమెరికా తాజాగా పెద్దయెత్తున మారణహోమానికి పాల్పడిందని, అరబ్ లీగ్ సెక్రటరీ జనరల అహ్మద్ అబౌల్ గెయిత్ పేర్కొన్నారు. అమెరికా వైఖరి అంతర్జాతీయ వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బ తీస్తుందని అన్నారు. కూడా అమెరికా చర్యను ఖండించాయి.

ఇజ్రాయిల్ బాంబు దాడులతో గాజా ఒక మృత్యు కూపంగా మారిపోయింది. అక్కడి ప్రజలకు మానవతా సాయం పూర్తిగా నిలిచిపోవడంతో లక్షలాది మంది ఆకలి రక్కసి కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నారు. పశు దాణా దొరక్క మూగ జీవాలు మృత్యుబారిన పడుతున్నాయి.

ఇజ్రాయిల్ నుంచి రాయబారిని వెనక్కి రప్పించిన బ్రెజిల్


బ్రెజిల్ ఇజ్రాయిల్‌లోని తన రాయబారిని వెనక్కి తీసుకుంది. బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా ఇటీవల చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని, అంతవరకు ఆయనను తమ దేశంలోకి ఆహ్వానించదగని వ్యక్తిగా పరిగణిస్తామని ఇజ్రాయిల్ విదేశాంగ శాఖ మంత్రి పేర్కొన్న నేపథ్యంలో బ్రెజిల్ ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. గత ఆదివారం ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాలో జరిగిన ఆఫ్రికన్ యూనియన్ సదస్సులో లూలా మాట్లాడుతూ, ప్రపంచ చరిత్రలో అత్యంత దారుణమైన మారణ హోమం హిట్లర్ ఆనాడు సాగించగా, ఈనాడు హమాస్‌పై దాడి పేరుతో ఇజ్రాయిల్ అదే మాదిరి దారుణానికి పాల్పడడం సిగ్గు చేటు, ఇది ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదు అని అన్నారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో ఇద్దరికి బహిరంగంగా మరణశిక్ష

ఘజ్నీ, ఆఫ్ఘనిస్తాన్ : ఇద్దరు హంతకులకు తాలిబన్ గురువారం బహిరంగంగా మరణశిక్షను అమలు చేసింది. ఆగ్నేయ ఆఫ్ఘనిస్తాన్‌లోని ఒక స్టేడియంలో వేలాదిమంది చూస్తుండగా, బాధితుల బంధువులు వారిద్దరు చనిపోయేవరకు కాల్పులు జరిపారు.

వేర్వేరు దాడుల్లో ఇద్దరు బాధితులను పొడిచి చంపేయడానికి వీరిద్దరు బాధ్యులంటూ తాలిబన్ సుప్రీం కోర్టు రూలింగ్ ఇచ్చింది. ఉద్దేశ్యపూర్వకంగా చేసే నేరాలకు ప్రతీకారంగా మరణ శిక్ష అమలు చేయాలని తాలిబన్ సుప్రీం నేత హిబతుల్లా అఖుండ్జా ఆదేశించారు.2021లో తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన మరణశిక్షల్లో ఇది మూడవది, నాలుగవది.

అసాంజె అప్పగింతపై తీర్పు వాయిదా



లండన్ : గూఢచర్యం ఆరోపణలపై వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజెను అమెరికాకు అప్పగించడంపై బ్రిటన్ హైకోర్టులో రెండు రోజుల పాటు జరిగిన వాదనలు బుధవారంతో పూర్తయ్యాయి. అయితే, దీనిపై తాము తర్వాత నిర్ణయం వెలువరిస్తామని న్యాయమూర్తులు తెలిపారు. అమెరికా రక్షణ సమాచారాన్ని బహిర్గతం చేశాడనే ఆరోపణలపై అసాంజెను విచారిస్తున్నారు. 2019 నుండి లండన్‌లోని బెల్మార్ష్ జైల్లో అసాంజె శిక్షను అనుభవిస్తున్నాడు. అయితే అసాంజె స్వంత దేశమైన ఆస్ట్రేలియాకు బదిలీ చేయడానికి అనుమతించాలని, ఆయనకు విధించే జైలు శిక్షను అక్కడ అనుభవిస్తారని అమెరికా తరపు న్యాయవాదులు చెప్పారు. అమెరికా అప్రజాస్వామిక వైఖరిని అసాంజె తరపు న్యాయవాది ఎడ్వర్డ్ ఫిట్జ్ గెరాల్డ్ సమర్థవంతంగా ఎండగట్టారు.వికీలీక్స్ వ్యవస్థాపకుడు అసాంజె ఒక బాధ్యతాయుత జర్నలిస్టుగా వ్యవహరించి అమెరికా యుద్ధ నేరాలు, మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన పత్రాలను బయటపెట్టారని, దీనిని గూఢచర్యంగా చిత్రించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. అసాంజెను వెంటాడి వేధించాలన్న రాజకీయ దురుద్దేశంతోనే అమెరికా దీనిపై అనవసర రాద్ధాంతం చేస్తోందన్నారు. ఈ వాద ప్రతివాదనలు విన్న న్యాయమూర్తి తన తీర్పును రిజర్వులో ఉంచుతున్నానని చెప్పారు. తీర్పు ఎప్పుడు వెల్లడించేది నిర్దిష్టంగా ఎలాంటి తేదీని వెల్లడించలేదు. అసాంజెను అమెరికాకు అప్పగించేందుకు 2022లో బ్రిటన్ ప్రభుత్వం ఒప్పుకుంది. దీనిని అసాంజె బ్రిటన్ కోర్టులో సవాల్ చేశారు.

ఐక్యరాజ్య సమితిలో సంస్కరణలు తేవాలి

- జి-20 సమావేశంలో బ్రెజిల్ పిలుపు



రియో డీ జెనీరో : ఐక్యరాజ్య సమితిలో, ఇతర బహుళ జాతుల సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాలని బ్రెజిల్ పిలుపునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా తలెత్తుతున్న ఘర్షణలను నివారించడంలో ఈ సంస్థల అశక్తతను విమర్శించింది. రియో డీ జెనీరోలో జరిగిన జి-20 సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ బ్రెజిల్ విదేశాంగ మంత్రి మారో వియరా, ఉక్రెయిన్, గాజా వంటి చోట్ల తలెత్తిన ఘర్షణలను ఐక్య రాజ్య సమితి నివారించలేకపోయిందని అన్నారు. ప్రస్తుత సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కోడానికి తగిన రీతిలో బహుళ జాతుల సంస్థలు సన్నద్ధం కావడం లేదన్నారు. దారిద్ర్యం, వాతావరణ మార్పులు, పెరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తతలపై చర్చించేందుకు, నవంబరు 18, 19 తేదీల్లో రియోలో జరగనున్న సదస్సుకు ముందుగానే ప్రణాళికను రూపొందించడానికి 20దేశాల విదేశాంగ మంత్రులు ఈ వారంలో ఇక్కడ సమావేశమయ్యారు. ఐక్యరాజ్య సమితి, ప్రపంచ వాణిజ్య సంస్థ, బహుళ జాతుల బ్యాంకులు వంటి ప్రపంచ పాలనా సంస్థలను సంస్కరించాలని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా కోరారు. ఈ లక్ష్య సాధనలో వర్ధమాన దేశాలకు బలమైన ప్రాతినిధ్యం వుండాలని ఆయన కోరుతున్నారు. భద్రతా మండలిని విస్తరించాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. ఆఫ్రికా, లాటిన్ అమెరికా నుండి మరిన్ని దేశాలకు అవకాశం కల్పించాలని, అలాగే భారత్, జర్మనీ లేదా జపాన్‌లను కూడా సభ్యులుగా తీసుకోవాలని కోరుతున్నారు.

నెరుడా మృతిపై మళ్లీ దర్యాప్తు అప్పీల్స్ కోర్టు ఆదేశం

శాంటియాగో : చిలీలో 1973లో సైనిక కుట్ర చోటు చేసుకున్న కొద్ది రోజుల తర్వాత సంభవించిన నోబెల్ బహుమతి గ్రహీత పాబ్లో నెరుడా మృతిపై మళ్లీ దర్యాప్తు జరపాలని అప్పీల్స్ కోర్టు రూలింగ్ ఇచ్చింది. ఈ కమ్యూనిస్టు యోధుడు, సుప్రసిద్ధ సాహితీవేత్త మృతికి దారి తీసిన పరిస్థితులు స్పష్టం కావడానికి తాజా ఆదేశం దోహదడుతుందని న్యాయస్థానం పేర్కొంది. నెరుడా మరణ ధ్రువీకరణ పత్రంలో నమోదు చేసిన కేన్సర్ కాకుండా ఇతర కారణాలను కూడా పరిశీలించేందుకు కేసును తిరిగి తెరవాల్సిందిగా నెరుడా మేనల్లుడు రొడాల్ఫ్ రీయాస్ గత డిసెంబరులో కోర్టును ఆశ్రయించారు. అయితే న్యాయమూర్తి దాన్ని తిరస్కరించారు. ఆయనపై విష ప్రయోగం జరిగిందనడానికి సాక్ష్యాధారాలున్నాయని కెనడా, డెన్మార్క్, చిలీలకు చెందిన నిపుణులు కనుగొన్నారని రీయాస్ తెలిపారు. నెరుడా శరీరంలో పెద్ద మొత్తంలో విష పదార్థం వుందని డానిష్, కెనడా ప్రయోగశాలల్లో జరిగిన పరీక్షల్లో తెలిసింది. ఈ విషం వల్ల ఆయన నాడీ వ్యవస్థ మొత్తం కుప్పకూలిందని రీయాస్ పేర్కొన్నారు. ఆయనపై విష ప్రయోగం జరిగిందంటూ ఆయన డ్రైవర్ దశాబ్దాల తరబడి ఘోషిస్తూనే వున్నారు. దీనిపై ఇరువైపులా వాదనలు విన్న అప్పీల్స్ కోర్టు కింది కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసి, ఈ కేసుపై తిరిగి దర్యాప్తు చేయాలని ఆదేశించింది.

ఇదేందయ్యా సుందరేశా...!?

- 'ప్రోమో సాంగ్'తో నవ్వులపాలైన కేరళ బీజేపీ
- కేంద్ర ప్రభుత్వం అవినీతిమయమంటూ విమర్శలు
- ఓడించాలని ప్రజలకు పిలుపు
- 2014 పాటను వైరల్ చేసి నాలిక కరుచుకున్న కమలదళం

తిరువనంతపురం : ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల ప్రచారంలో తన గొప్పతనాన్ని, తాను సాధించిన విజయాలను గురించి గోరంతలు కొండంతలు చేసి చెప్పుకుంటుంది. అదే సమయంలో ప్రత్యర్థి పార్టీల వైఫల్యాలను ఎండగడుతుంది. కానీ కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరించింది. ఆ పార్టీ విడుదల చేసిన ప్రోమో పాటలో 'కేంద్రంలోని ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. దానిని ఓడించండి' అని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్నది తమ పార్టీ ప్రభుత్వమే అని మరచిపోయారో ఏమో తెలియదు కానీ ఈ పాటతో కమలదళం నవ్వులపాలైంది. అప్రదిష్ట మూటకట్టుకుంది.

సామాజిక మాధ్యమాలలో ఈ పాట వైరల్ కావడంతో బీజేపీ నాయకత్వం నాలిక కరుచుకుంది. అసలు ఈ వ్యవహారానికి బాధ్యులెవరంటూ ఆరా తీసింది. వారి నుండి వివరణ కోరింది. దీంతో జరిగిన పొరబాటు ఏమిటో బయటికి వచ్చింది... అదేమిటంటే ఆ పాట ఇప్పటిది కాదట. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రూపొందించిందట. అప్పుడు బీజేపీ ప్రతిపక్షంలో ఉంది. 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆ పాటను రూపొందించారు. ఇప్పుడు పొరబాటున అదే పాటను మరోసారి విడుదల చేశారు. జరగాల్సిన నష్టం జరిగిపోయాక నాలిక కరుచుకొని ఏం లాభం ?

వెంటాడిన మరో వివాదం

అసలే అవమాన భారంతో కుంగిపోతుంటే బీజేపీని మరో వివాదం వెంటాడింది. దీనికి కారణం ఓ పోస్టర్. కేరళ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సుందరేశన్ ఫిబ్రవరి 20న ఎస్సీ, ఎస్టీ నేతలతో కలిసి భోజనం చేస్తారన్నది ఆ పోస్టర్ సారాంశం. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ పోస్టర్‌తో బీజేపీ అగ్రకుల ధోరణి మరోసారి బయటపడిందంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీనిని అనవసరంగా వివాదం చేస్తున్నారని సుందరేశన్ మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలు బీజేపీకి చేరువ కావడాన్ని కొందరు తట్టుకోలేకపోతున్నారని ఆక్రోశం వెళ్లగక్కారు.

కేరళలో ఎలాగైనా పట్టు సాధించాలని కలలు కంటున్న బీజేపీకి ప్రతి ఎన్నికల్లోనూ నిరాశే ఎదురవుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా రంగంలోకి దిగి ఇటీవల కేరళలోని దేవాలయాలను సందర్శించారు. రాష్ట్ర జనాభాలో సుమారు 20%గా ఉన్న క్రైస్తవుల ఓట్ల కోసం బీజేపీ కొన్ని కార్యక్రమాలు కూడా రూపొందించుకుంది. ఈ సారైనా కేరళలో పరువు నిలుపుకోవాలని విశ్వప్రయత్నం చేస్తోంది.



మీ కోసం

గులాబ్‌జామ్ పాకం మిగిలితే ఆ పాకంలో కరకరలాడే పూరీలను నానబెట్టి తింటే రుచిగా ఉంటాయి.

జీవన సౌరభం

గెలవడంలో ఓడిపోవచ్చు గానీ, ప్రయత్నించడంలో ఓడిపోవద్దు.

చిన్న సాయం


చిన్న యనెడి బాలుడుండె
సాయమెంతొ చేయుచుండె
దారి లోన వృద్ధుడొకడు
కుప్ప కూలి అరచుచుండె

జనులెల్లరు అరపు వినిరి
చప్పుడు చేయక యుండిరి
చిన్న వెంటనే వెళ్లియు
ఆ కారణమడిగెను మరి

తాతా! నీకేమాయెను
ఎందుకు ఆ అరపులనెను
'బిడ్డా! దాహం బయ్యెను
మంచి నీళ్లు కావలయును'

చిన్న వెంటనే వెళ్లెను
పాత్రలో నీటిని తెచ్చెను
ముఖము పైన నీరు చల్లి
అతని నోట త్రాగించెను

చిన్న అతని పైకి లేపె
ఆ తాత ప్రాణము నిలిపె
ఆహారము అడిగి పెట్టి
ఇంటి వరకు సాగనంపె



తాత చాల ధనవంతుడు
అతనికి మరి లేదు తోడు
పేదయైన చిన్న చూచి
ఉండమనుచు కోరినాడు

చిన్నయు ఇంటికి వెడలెను
తల్లిదండ్రులకు తెలిపెను
తాతకు తోడుండ మనుచు
వారిని తోడ్కొని వచ్చెను

తాతయును ఆహ్వానించె
వారి స్థితిని గమనించె
చిన్న చదువు బాధ్యతంత
తనదేనంటు వివరించె


చిన్నకు విద్య చెప్పించె
అతని కుపాధి కల్పించె
బాగుపడిన కొడుకును గని
చిన్న తండ్రి సంతసించె

పిల్లలార, విలువైనది
సాయమెంతొ ఘనమైనది
దాన్ని మనము చేసినంత
మన జీవనమే గొప్పది!

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
99085 54535.

తేడాలు కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో ఐదు తేడాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి చూద్దాం.



నేను గీసిన బొమ్మ



- ఎస్‌కె మహావీన్,
8వ తరగతి, అరవింద హైస్కూలు,
కుంచనపల్లి, గుంటూరు జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'ఐక్యత'తో విలువల పాఠం

ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు మానవీయ విలువలు నేర్పిస్తే వారు మంచి పౌరులుగా రూపొందుతారు. విద్యాలయాల్లో అలాంటి ప్రయత్నం చేయటం ద్వారా విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత, విలువలపై అవగాహన పెరుగుతాయి అంటున్నారు ఐక్యతా నేషనల్ ఫౌండేషన్ బాధ్యులు. పశ్చిమ గోదావరి జిల్లా కోపల్లె హైస్కూలులో పిల్లల్లో పరివర్తన తీసుకురావటానికి కృషి చేస్తున్నారు.



పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం కోపల్లె గ్రామంలోని మంతెన దుర్గరాజు రాజయమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు యలమర్తి శ్రీనివాసాచారి మదిలో వచ్చిన ఆలోచనే ఐక్యతా విభాగం. ఆయన తన ఆలోచనను మరికొందరితో పంచుకోగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసి అవార్డులు, పురస్కారాలు పొందిన కొందరు పెద్దలు తోడయ్యారు. ఐక్యతా పౌండేషన్‌ను ఏర్పాటు చేశారు.

విద్యార్థి స్థాయి నుంచి పిల్లలకు మానవీయ విలువలు నేర్పించాలన్న తలంపుతో మహాత్మాగాంధీ, అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఐక్యత నేషనల్ ఫౌండేషన్ ఏర్పడింది. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అవార్డులు సాధించిన ఉపాధ్యాయులు 18 సభ్యులతో 2022లో దీనిని ఏర్పాటు చేశారు. మొట్టమొదట ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వి.రమణ దీనిని ప్రారంభించారు. 6 నుంచి 9 తరగతులు చదువుతున్న 33 మంది విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించారు. అధికారుల అనుమతితో 2022 బాలల దినోత్సవం నుంచి ఈ కార్యక్రమాన్ని ఆచరణలోకి తెచ్చారు. ఈ బృందంలోని విద్యార్థుల కార్యకలాపాలు స్ఫూర్తిదాయకంగా ఉండటంతో ఇతర పాఠశాలల్లోనూ అమలుకు పూనుకున్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం

కోపల్లె మంతెన దుర్గరాజు– రాజయమ్మ హైస్కూల్లో ఇటీవల పద్మభూషణ్ సుధామూర్తి పేరున గ్రూపు ప్రారంభించారు. వారు సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రలేఖనం, మట్టి బొమ్మల తయారీ, గ్రీటింగ్స్ తయారీ తదితర అంశాలపై పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేస్తున్నారు. తెలుగు భాషా దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, గురుపూజోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు, ప్రకృతి సేవ, సంరక్షణ కార్యక్రమాలు, మానవీయ విలువల అవగాహన కార్యక్రమాలు సాగుతాయి. ప్రతి ఆదివారం గ్రూపు సభ్యులైన విద్యార్థులు తమ గ్రామాల్లో సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులు, పెద్దలకు పండ్లు పంపిణీ చేస్తున్నారు. పర్యావరణం, ప్లాస్టిక్ నిషేధం, నేత్రదానం తదితర అంశాలపై ప్రచారం చేస్తున్నారు. పెద అమిరం, వాండ్రం, కోపల్లె, జక్కరం గ్రామాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.



ఆటపాటల్లోనూ ప్రావీణ్యత

ఈ గ్రూపుల్లోని విద్యార్థులు చదువుతో పాటుగా ఆటపాటలు, కథలు చెప్పటం, నాటికలు, ఏకపాత్రాభినయం తదితర సాంస్కృతిక అంశాలు ప్రదర్శిస్తారు. పరిశుభ్రత, మొక్కల పెంపకంలో భాగస్వాములవుతారు. సెలవు రోజుల్లో యోగా, ధ్యానం, సంగీతం, నృత్యం వంటి అంశాల్లో నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. బృంద నాయకత్వ బాధ్యతలను ప్రతి నెలా ఓ విద్యార్థికి అప్పగిస్తారు. వారు అందించే సేవల ఆధారంగా ఉత్తమ నాయకత్వ, సేవా క్రమశిక్షణ, అభ్యసన, నిజాయితీ విభాగాల్లో తల్లిదండ్రులు, ప్రముఖుల సమక్షంలో బహుమతులు అందిస్తున్నారు. తద్వారా విద్యార్థుల్లో మరింత ఆసక్తి కలుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు.

- గొట్టేటి శ్రీనివాసులు
ప్రజాశక్తి విలేకరి, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా

విలువలు నేర్పేందుకే ...
ముదునూరి శివరామరాజు, ఐక్య నేషనల్ ఫౌండేషన్ చైర్మన్




ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందాను. మానవతా విలువలు నేటి సమాజంలో తక్కువగా ఉండటాన్ని గమనించాం. మా వంతుగా విలువలను పెంపొందించే కృషిని చేస్తున్నాం. ఆరో తరగతి నుంచే పిల్లలకు విలువల గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

'ఐక్యత' మంచి ఆలోచన
దాయన చంద్రాజీ, కార్యదర్శి, ఐక్య నేషనల్ ఫౌండేషన్



ప్రేమ, కృతజ్ఞతా జ్ఞానం, నిజాయితీ, సేవ, గౌరవం ... ఇవన్నీ కూడా విద్యార్థులకు పాఠశాల స్థాయిలో నేర్పించాలి. ఐక్యతా ఫౌండేషన్‌లో ఉండే వారికి ప్రకృతి సేవ, దేశభక్తి, వృద్ధులకు సహాయం చేయటం, కళల్లో ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.

పిల్లల్లో పరివర్తన గుర్తించాం
యలమర్తి శ్రీనివాసాచారి, ఐక్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు



మన సంస్కృతి, సాంప్రదాయాలు, సమాజ స్థితిగతులపై భావితరానికి అవగాహన కల్పించేందుకు ఐక్యత కమిటీ కృషి చేస్తోంది. సమాజం కోసం ఏం చేయాలో విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం. అనుకూల సానుకూల ధోరణితో సాగే ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మార్పు వస్తోంది.

క్రమశిక్షణకు ప్రాధాన్యం
కె. నిర్మలాదేవి, ప్రధానోపాధ్యాయురాలు



ఐక్యత పేరులోనే ఎంతో శక్తి ఉంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందిస్తున్నాం. సామాజిక బాధ్యత పెంపొందిస్తున్నాం.

బాధ్యతలు తెలిశాయి



ఐక్యతా పౌండేషన్ ద్వారా మాకు మంచితనం, నైతిక విలువల గురించి తెలియజేస్తున్నారు. సమాజం పట్ల ఎలా బాధ్యతగా వ్యవహరించాలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రకృతి, పర్యావరణ సంరక్షణ మొదలైనవి నేర్పుతున్నారు.

- ఎస్.లిఖిత దుర్గ, బి.బాబా,విద్యార్థులు

నేడు 11 తెలుగు సినిమాల విడుదల



ఈనెల 23వ తేదీ శుక్రవారం ఏకంగా 20 సినిమాలు విడుదల కానున్నాయి. వాటిలో తెలుగు చిత్రాలు 11, హిందీ, ఇంగ్లీష్ కలిపి మరో 9 ఉన్నాయి. మూడు చిత్రాలు పెద్దవి కాగా, మిగతావన్నీ చిన్న సినిమాలు. మరో రెండు డబ్బింగ్‌వి కూడా ఉన్నాయి. సుందరం మాస్టర్, సిద్ధార్థరాయ్, వ్యూహం, మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా నాలుగూ తెలుగులో నేరుగా తీసినవి. మల యాళంలో మంచి విజయం సాధించిన మమ్ముట్టి నటించిన చిత్రం భ్రమయుగం, తమిళ హీరో జయం రవి, కీర్తి సురేష్, అనుపమ పరమేశ్వర్ నటించి సైరన్ సినిమాలు డబ్బింగ్‌లో వస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విద్యుత్ జమ్వాల్ నటించిన హిందీలో క్రాక్, యామీ గౌతమ్, ప్రియమణి ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిక ఆర్టికల్ 370 రెండు పెద్ద చిత్రాలు విడుదల కానున్నాయి. తెలుగమ్మాయి అవంతిక వందనపు నటించిన మీన్ గర్ల్స్2 చిత్రంతో పాటు మరో మూడు ఇంగ్లీషు చిత్రాలు విడుదల కానున్నాయి.

అనుచిత వ్యాఖ్యలపై త్రిష దావా

తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎఐఎడిఎంకె మాజీ నాయకుడు ఎవి రాజుపై త్రిష న్యాయపోరాటానికి దిగారు. ఈ మేరకు పరువునష్టం దావా వేశారు. ట్విట్టర్ వేదికగా ఆ వివరాలను ఆమె పంచుకున్నారు. ఇటీవల మీడియా సమావేశంలో ఏవీ రాజు ... త్రిషను ఉద్దేశించి కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ త్రిష అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా త్రిష స్పందిస్తూ అటెన్షన్ కోసం ఏ స్థాయికైనా దిగజారిపోయే వారిని పదే పదే చూస్తుండటం అసహ్యంగా ఉందంటూ అసహనం వ్యక్తంచేశారు. సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామనీ, ఇకపై తాను ఇచ్చే సమాధానం లీగల్ డిపార్ట్‌మెంట్ నుంచే వస్తుందని హెచ్చరించారు. అన్నట్లుగానే భారీమొత్తం నష్టపరిహారంగా చెల్లించాలంటూ లీగల్ నోటీసులు పంపారు.



రకుల్ జంటకు అభినందనలు


ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ వివాహం బుధవారం ఘనంగా జరిగింది. రకుల్ తాను ప్రేమించిన జాకీ భగ్నానీతో ఏడడుగులు వేసింది. వీరి వివాహ వేడుక ఐటిసి గ్రాండ్ సౌత్ గోవా హొటల్‌లో ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగింది. పెళ్లి ఫొటోలను భగ్నానీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ నూతన జంటకు నటి సమంతతోపాటు పలువురు సెలబ్రిటీలు శుభాకాంక్షలు తెలిపారు. రకుల్ బాలీవుడ్‌లో ఒకే ఏడాది ఐదు చిత్రాల్లో నటించి మెప్పించారు. 'ఎటాక్', 'రన్‌వే 34', 'కట్‌పుట్లీ,' 'డాక్టర్ జీ', 'థాంక్ గాడ్' చిత్రాలు విడుదలయ్యాయి. తెలుగులో 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్'తో విజయాన్ని అందుకుంది.

'జయ జానకీ నాయక' రికార్డు



ఓటీటీలో తెలుగు సినిమా 'జయ జానకీ నాయక' సరికొత్త రికార్డు సాధించింది. ఏ భాషలో విడుదలైన సినిమా అయినా అది హిట్ అయితే ఇతర భాషల సినీ ప్రేమికులు ఆ మూవీని తమ వాచ్‌లిస్ట్‌లో పెట్టేస్తున్నారు. ఈక్రమంలో ప్రేక్షకులకు మరింత చేరువయ్యేందుకు నిర్మాణ సంస్థలు తమ మూవీలను ఇతర భాషల్లోకి డబ్ చేసి, ఓటీటీలో విడుదల చేస్తున్నాయి. అలా యూట్యూబ్‌లో విడుదలైన తెలుగు మూవీ 'జయ జానకీ నాయక' సరికొత్త రికార్డు సృష్టించింది. ఇప్పటివరకూ ఏ భారతీయ చిత్రమూ సాధించని విధంగా ఏకంగా 80 కోట్ల వ్యూస్‌తో ఇండియాలోనే అత్యధిక మంది యూట్యూబ్‌లో వీక్షించిన చిత్రంగా నిలిచింది. బెల్లకొండ సాయి శ్రీనివాస్, రకుల్ ప్రీత్ సింగ్ జంటగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఈ సినిమా ఆగస్టు 2017లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ యాక్షన్ ప్రియులను బాగా అలరించింది. ఈ క్రమంలో 'పెన్ మూవీ' సంస్థ 'జయ జానకీ నాయక కోహినూర్' పేరుతో ఫిబ్రవరి 8, 2019న ఈ మూవీని హిందీలోకి డబ్ చేసి యూట్యూబ్‌లో విడుదల చేసింది. యూట్యూబ్‌లో అత్యధిక వ్యూస్ కలిగిన పది సినిమాల్లో ఏడు తెలుగువే కావడం గమనార్హం. మొదటి స్థానంలో 'జయ జానకీ నాయక కోహినూర్ (800 మిలియన్ వ్యూస్) ఉండగా, రెండో స్థానంలో ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో యశ్ నటించిన కేజీయఫ్ (772 మిలియన్ వ్యూస్) ఉంది. మూడో స్థానంలో సీతారామ్ (తెలుగులో దర్శకుడు తేజ తీసిన సీత – 643 మిలియన్ వ్యూస్) ఉంది.


సైతాన్ ట్రైలర్ విడుదల



బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గన్, మాధవన్, జ్యోతిక ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం సైతాన్. హారర్ థ్రిల్లర్‌గా రూపొందించిన ఈ చిత్రానికి వికాస్ భల్ దర్శకత్వం వహించారు. మార్చి 8న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. హాయిగా సాగిపోతున్న కబీర్ (అజయ్) కుటుంబంలోకి ఓ అనుకోని అతిథి ప్రవేశిస్తాడు. తరువాత ఎలాంటి చిక్కులు ఎదురయ్యాయో, వాటి నుంచి హీరో తన కుటుంబాన్ని ఎలా కాపాడుకున్నాడు అనేది కథ. మాధవన్ విలన్‌గా ఈ చిత్రంలో కనిపిస్తాడు. జియో స్టూడియోస్ సమర్పణలో అజయ్ దేవగన్, జ్యోతి దేశ్‌పాండే, అభిషేక్ పాఠక్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం గుజరాతికి చెందిన 'వష్' సినిమాకు రీమేక్.

ఐపిఎల్ షెడ్యూల్ వచ్చేసింది

- తొలి విడత మార్చి 22నుంచి ఏప్రిల్ 7వరకు
- విశాఖలో రెండు, 17రోజుల్లో 21 మ్యాచ్‌లు: బిసిసిఐ



ముంబయి: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్–17 షెడ్యూల్ వచ్చేసింది. భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) ఈ సీజన్ తొలి 17రోజుల షెడ్యూల్‌ను గురువారం విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా 17రోజుల్లో మొత్తం 21మ్యాచ్‌లు జరగనున్నాయి. మార్చి 22న చెన్నైలోని చెపాక్ స్టేడియంలో చెన్నై–బెంగళూరు జట్ల మధ్య జరిగే మ్యాచ్‌తో సీజన్–17 ఐపిఎల్ ప్రారంభం కానుంది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ అనంతరం ఐపిఎల్–17 సీజన్ పూర్తి షెడ్యూల్ రానుంది. మార్చి 22నుంచి ఏప్రిల్ 7వ వరకు జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ఐపిఎల్ నిర్వాహకులు విడుదల చేశారు.

ఐపిఎల్‌కు షమీ దూరం

ఐపిఎల్ 17వ సీజన్ ప్రారంభానికి ముందు గుజరాత్ టైటాన్స్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ పేసర్ మహమ్మద్ షమీ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఎడమ కాలి మడిమ గాయంతో బాధపడుతున్న షమీ.. ఇంకా కోలుకోలేదు. కాలిమడమకు చికిత్సకు జనవరిలో షమీ లండన్‌కు వెళ్లాడు. మూడు వారాల్లో కోలుకుంటాడని ఆశించినా.. దురదష్టవశాత్తూ ఇంకా కోలుకోలేదు. దాంతో, తప్పనిసరిగా సర్జరీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. త్వరలోనే సర్జరీ కోసం షమీ మళ్లీ లండన్ వెళ్లనున్నాడు. అందువల్ల అతడు ఐపిఎల్‌కు దూరం కానున్నాడు అని బిసిసిఐ ప్రతినిధి ఒకరు తెలిపారు.

తొలిసారి విశాఖకు అవకాశం

ఢిల్లీ క్యాపిటల్స్ ఆడే రెండు మ్యాచ్‌లు విశాఖలో జరగనున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ యాజమాన్యం అరుణ్ జైట్లీ స్టేడియంతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం స్టేడియాన్ని హోంగ్రౌండ్‌గా ఎంచుకుంది. ఇందులో భాగంగా మార్చి 31న ఢిల్లీ–చెన్నై జట్ల మధ్య, 3న ఢిల్లీ–కోల్‌కతా జట్ల మ్యాచ్‌లు విశాఖలో జరగనున్నాయి. దీనికి కారణకారణం మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) రెండో అంచె పోటీలు ఐపిఎల్ జరిగే తేదీల్లో అక్కడ జరుగుతుండడమే. డబ్ల్యుపిఎల్‌లో తొలి అంచె పోటీలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 4 దాకా బెంగళూరులో జరిగితే ఆ తర్వాత టోర్నీ మొత్తం ఢిల్లీకి షిఫ్ట్ అవనుంది. లీగ్ దశతో పాటు ప్లే–ఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌లూ (మొత్తం 12) అరుణ్ జైట్లీ స్టేడియంలోనే జరుగుతాయి. వరుసగా మ్యాచ్‌ల నిర్వహణ కారణంగా ఇక్కడ తక్కువ వ్యవధిలోనే మళ్లీ ఐపిఎల్ మ్యాచ్‌లను నిర్వహించడం వీలుకాదని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డిడిసిఎ) బిసిసిఐకి తెలిపింది. వరుస మ్యాచ్‌ల వల్ల పిచ్ దెబ్బతినే ప్రమాదం ఉండటంతో డిడిసిఎ, బిసిసిఐలు ఐపిఎల్‌లో ఢిల్లీ ఆడబోయే మ్యాచ్‌లను వైజాగ్‌కు తరలించినట్టు సమాచారం.

ఐపిఎల్ తొలి అంచె షెడ్యూల్...

మార్చి 22(శుక్ర)	చెన్నై × బెంగళూరు	రా.8.00గం॥కు	చెన్నై
23(శని)	పంజాబ్ × ఢిల్లీ	మ.3.30గం॥కు	మొహాలీ
	కోల్‌కతా × సన్‌రైజర్స్	రా.8.00గం॥కు	కోల్‌కతా
24(ఆది)	రాజస్థాన్ × లక్నో	రా.8.00గం॥కు	జైపూర్
	గుజరాత్ × ముంబయి	రా.8.00గం॥కు	అహ్మదాబాద్
25(సోమ)	బెంగళూరు × పంజాబ్	రా.8.00గం॥కు	బెంగళూరు
26(మంగళ)	చెన్నై × గుజరాత్	రా.8.00గం॥కు	చెన్నై
27(బుధ)	సన్‌రైజర్స్ × ముంబయి	రా.8.00గం॥కు	హైదరాబాద్
28(గురు)	రాజస్థాన్ × ఢిల్లీ	రా.8.00గం॥కు	జైపూర్
29(శుక్ర)	బెంగళూరు × కోల్‌కతా	రా.8.00గం॥కు	బెంగళూరు
30(శని)	లక్నో × పంజాబ్	రా.8.00గం॥కు	లక్నో
31(ఆది)	గుజరాత్ × సన్‌రైజర్స్	మ.330గం॥కు	అహ్మదాబాద్
	ఢిల్లీ × చెన్నై	రా.8.00గం॥కు	విశాఖ
01(సోమ)	ముంబయి × రాజస్తాన్	రా.8.00గం॥కు	ముంబయి
02(మంగళ)	బెంగళూరు × లక్నో	రా.8.00గం॥కు	బెంగళూరు
03(బుధ)	ఢిల్లీ × కోల్‌కతా	రా.8.00గం॥కు	విశాఖ
04(గురు)	గుజరాత్ × పంజాబ్	రా.8.00గం॥కు	అహ్మదాబాద్
05(శుక్ర)	సన్‌రైజర్స్ × చెన్నై	రా.8.00గం॥కు	హైదరాబాద్
06(శని)	రాజస్తాన్ × బెంగళూరు	రా.8.00గం॥కు	జైపూర్
07(ఆది)	ముంబయి × ఢిల్లీ	మ.3.30గం॥కు	ముంబయి
	గుజరాత్ × లక్నో	రా.8.00గం॥కు	లక్నో



అమ్మాయిల పోరు నేటినుంచే..

ముంబయి × ఢిల్లీ మ్యాచ్‌తో ప్రారంభం

బెంగళూరు: ఉమెన్స్ ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) బెంగళూరు వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. మొత్తం అయిదు జట్లు తలపడే ఈ టోర్నమెంట్ శుక్రవారం ముంబయి–ఢిల్లీ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. టాప్–3జట్లు నాకౌట్‌కు చేరనుండగా.. టాప్‌లో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు, 2, 3 స్థానాల్లో నిలిచిన జట్లు ఏకైక సెమీఫైనల్లో తలపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ముంబయి ఇండియన్స్ బరిలోకి దిగుతోంది. గత ఏడాది బిసిసిఐ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన డబ్ల్యుపిఎల్‌కు ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆదరణ లభించింది. ఇప్పుడు వాళ్లాడుతుంటే వేలమంది స్టేడియాలకు వెళ్తున్నారు. టీవీల ముందు కోట్లమంది కూర్చుంటున్నారు. అంతర్జాతీయ క్రికెట్లోనే కాదు.. టి20 లీగ్‌ల్లో కూడా అమ్మాయిల ఆట ఆకర్షణీయంగా మారింది. తొలి సీజన్ సూపర్ హిట్ కావడంతో ఇప్పుడు రెండో సీజన్‌కు రంగం సిద్ధమైంది.

డబ్ల్యుపిఎల్ షెడ్యూల్...

తేదీ	మ్యాచ్‌లు	వేదిక	సమయం
23(శుక్ర)	ముంబయి ఇండియన్స్ × ఢిల్లీ క్యాపిటల్స్	బెంగళూరు	రా.7.30గం॥
24(శని)	రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు × యుపి వారియర్స్	బెంగళూరు	రా.7.30గం॥
25(ఆది)	గుజరాత్ జెయింట్స్ × ముంబయి ఇండియన్స్	బెంగళూరు	రా.7.30గం॥
26(సోమ)	యుపి వారియర్స్ × ఢిల్లీ క్యాపిటల్స్	బెంగళూరు	రా.7.30గం॥
27(మంగళ)	రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు × గుజరాత్ జెయింట్స్	బెంగళూరు	రా.7.30గం॥
28(బుధ)	ముంబయి ఇండియన్స్ × యుపి వారియర్స్	బెంగళూరు	రా.7.30గం॥
29(గురు)	రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు × ఢిల్లీ క్యాపిటల్స్	బెంగళూరు	రా.7.30గం॥
01(శుక్ర)	యుపి వారియర్స్ × గుజరాత్ జెయింట్స్	బెంగళూరు	రా.7.30గం॥
02(శని)	రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు × ముంబయి ఇండియన్స్	బెంగళూరు	రా.7.30గం॥
03(ఆది)	గుజరాత్ జెయింట్స్ × ఢిల్లీ క్యాపిటల్స్	బెంగళూరు	రా.7.30గం॥
04(సోమ)	యుపి వారియర్స్ × రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు	బెంగళూరు	రా.7.30గం॥
05(మంగళ)	ఢిల్లీ క్యాపిటల్స్ × ముంబయి ఇండియన్స్	ఢిల్లీ	రా.7.30గం॥
06(బుధ)	గుజరాత్ జెయింట్స్ × రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు	ఢిల్లీ	రా.7.30గం॥
07(గురు)	యుపి వారియర్స్ × ముంబయి ఇండియన్స్	ఢిల్లీ	రా.7.30గం॥
08(శుక్ర)	ఢిల్లీ క్యాపిటల్స్ × యుపి వారియర్స్	ఢిల్లీ	రా.7.30గం॥
09(శని)	ముంబయి ఇండియన్స్ × గుజరాత్ జెయింట్స్	ఢిల్లీ	రా.7.30గం॥
10(ఆది)	ఢిల్లీ క్యాపిటల్స్ × రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు	ఢిల్లీ	రా.7.30గం॥
11(సోమ)	గుజరాత్ జెయింట్స్ × యుపి వారియర్స్	ఢిల్లీ	రా.7.30గం॥
12(మంగళ)	ముంబయి ఇండియన్స్ × రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు	ఢిల్లీ	రా.7.30గం॥
13(బుధ)	ఢిల్లీ క్యాపిటల్స్ × గుజరాత్ జెయింట్స్	ఢిల్లీ	రా.7.30గం॥
15(శుక్ర)	ఎలిమినేటర్–1	ఢిల్లీ	రా.7.30గం॥
17(ఆది)	ఫైనల్	ఢిల్లీ	రా.7.30గం॥

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68